Q1.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గ్రామస్థాయి నుంచి ప్రతిభ గల క్రీడాకారులను గుర్తించేందుకు december 15 నుంచి ' ఆడుదాం ఆంధ్ర ' పేరుతో పోటీలు నిర్వహించనుంది. అయితే క్రింది వాటిలో 'ఆడుదాం ఆంధ్రా'పోటీ లో లేని ఆట ను గుర్తించండి?

(a) కబడ్డీ

(b) క్రికెట్

(c) ఫుట్ బాల్.

(d) వాలీబాల్

Q2. ఆంధ్రప్రదేశ్ లో సూక్ష్మ, చిన్న, మధ్యతరహా (MSME) పరిశ్రమలకు ఋణము ఇచ్చేలా ఇటీవల APIIC ఏ బ్యాంకు తో ఒప్పందం కుదుర్చుకుంది ?

(a) SIDBI

(b) RBI

(c) BoI

(d) ADB

Q3. ఈ క్రింది వానిలో కాప్-28 సదస్సు 2023 లో ఎక్కడ నిర్వహించారు?

(a)ఢిల్లీ

(b)సింగపూర్

(c) దుబాయ్

(d) స్విట్జర్లాండ్

Q4. దేశంలో మూడో సారి సురక్షిత నగరంగా పశ్చిమ బెంగాల్ రాజధాని కలకత్తా వరుసగా మొదటి స్థానంలో నిలిచింది. అయితే తర్వాతి వరుసగా రెండు స్థానాలలో నిలిచిన నగరాలు ఏవి?

(a) పూణే, హైదరాబాద్

(b) హైదరాబాద్, పూణే

(c) బెంగుళూరు, పూణే

(d) పూణే, బెంగుళూరు

Q5.ఈ క్రింది వానిలో సట్లేజ్ నదిలో అరుదైన ఖనిజం టాంటలమును ఏ IIT సైంటిస్టులు కనుగొన్నారు?

(a) IT రూర్కె

(b) IIT గౌహతి

(c) IIT ఢిల్లీ

(d) IIT రోపార్

Q6. `గజ్రాజ్ సిస్టమ్ ' అనే ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కు సంబంధించిన సిస్టమ్ ను ఎవరు ప్రారంభించారు?

(a) జాతీయ వన్యమృగ సంరక్షణ బోర్డు

(b) రైల్వే శాఖ

(c) ఆటవీ పరిరక్షణ బోర్డు

(d) రోడ్డు నిర్మాణ శాఖ

Q7. ఏడాదికి ఆరు సార్లు పంటనిచ్చే ప్రత్యేక గోధుమ వంగడాన్ని ఏ దేశ పరిశోధకులు అభివృద్ధి చేసినట్లు మ్యూనిచ్ వర్సిటీ పరిశోధకులు వెల్లడించారు?

(a) జపాన్

(b) జర్మనీ

(c) ఇటలీ

(d) అమెరికా

Q8. జమ్మూకాశ్మీర్ కు ప్రత్యేక ప్రతిపత్తి కల్పించిన ఆర్టికల్ 370 ను రద్దు చేస్తూ కేంద్రప్రభుత్వం తీసుకున్న నిర్ణయం రాజ్యాంగ బద్దమేనని సుప్రీం కోర్టు 2023, Dec 11 న స్పష్టం చేసింది. అయితే ఆర్టికల్ 370 ద్వారా జమ్మూ కాశ్మీర్ పౌరులకు లభించిన ప్రత్యేక హోదాలలో లేని అంశం ఏమిటి?

(a) ప్రత్యేకం రాజ్యాంగం, ప్రత్యేక రాష్ట్ర పతాకం ఉంటాయి.

(b)కాశ్మీర్ పై భారత సార్వభౌమాధికారం , రక్షణ, విదేశీ వ్యవహారాలు,కమ్యూనికేషన్ల వరకే పరిమితం

(c) అక్కడ ఆర్థిక ఎమర్జెన్సీ ప్రకటించే అధికారం కేంద్రానికి ఉంటుంది జాతీయ అత్యవసర పరిస్థితి ప్రకటించే అధికారం లేదు.

(d) ప్రజల పౌరసత్వం, ఆస్తి, యజమాన్యం, ప్రాథమిక హక్కుల చట్టం మిగతా ప్రాంతాల వారి కంటే భిన్నంగా ఉంటుంది.

Q9. క్రింది వాటిని జతపరచండి

| రాష్ట్రం | ముఖ్యమంత్రి |
|---|---|
| i) ఛత్తీస్ ఘుడ్ | (a) మోహన్ యాదవ్ |
| ii) మధ్యప్రదేశ్ | (b) విష్ణుదేవ్ సాయ్ |
| iii) రాజస్థాన్ | (c) భజన్ లాల్ శర్మ |

(a) i-b,ii-a,iii-c

(b) i-b,ii-c,iii-a

(c) i-a,ii-b,iii-c

(d) i-a,ii-c,iii-b

Q10. మార్నింగ్ కన్సల్ట్ సంస్థ నిర్వహించిన తాజా సర్వేలో ప్రపంచం లో కెల్లా అత్యధిక ప్రజామోదం గల నేతగా మొదటి, రెండు స్థానాలలో ఎవరు నిలిచారు ?

(a) నరేంద్ర మోదీ, బైడెన్

(b) నరేంద్ర మోదీ, జింపింగ్

(c) నరేంద్ర మోదీ, ఆండ్రెస్ మాన్యుయెల్ లోపెజ్

(d) నరేంద్ర మోదీ, ఇమాన్యుయెల్ మాక్రోన్

Q11. ఇటీవల నర్మదాపురం జిల్లాలో ఉన్న ' సాత్పురా' పులుల అభయారణ్యం లో 10 వేల ఏళ్ళ క్రిందటి రాక్ పెయింటింగ్ 2023, December 7న ఆటవీశాఖ అధికారులు గుర్తించారు. అయితే ' సాత్పురా' పులులు అభయారణ్యం ఏ రాష్ట్రంలో ఉంది ?

(a) మధ్యప్రదేశ్

(b) మహారాష్ట్ర

(c) ఉత్తర ప్రదేశ్

(d) పంజాబ్

Q12. శాంతి, నిరాయుధీకరణ, అభివృద్ధి కోసం కృషి చేసే వారికి ప్రతి ఏడాది ప్రధానం చేసే ఇందిరాగాంధీ శాంతి బహుమతిని ఇటీవల ఎవరు ఎంపికయ్యారు ?

(a) జైతీర్థ జోషి, సమీర్ షా

(b) రాజీవ్ శుక్లా, అశిష్ ఇలర్

(c) డోనాల్డ్ టస్క్,మొరావిస్కీ,

(d) డేనియల్ బర్న్ బోయ్మ్, అలీ అబు అవ్వాద్

Q13. ఈ క్రింది వానిలో VINBAX - 2023, మిలటరీ విన్యాసాలు ఏఏ దేశాల మధ్య జరిగాయి ?

(a) భారత్- వియత్నాం

(b) బంగ్లాదేశ్ – వియత్నాం

(c) భారత్ – వెనిజులా

(d)బంగ్లాదేశ్- వెనిజులా

Q14. దేశంలో గ్రామీణ హస్త కళాకారులకు సాధికారత కల్పించడంతో పాటు హస్త కళలు మరియు చేనేతలను ప్రోత్సహించే లక్ష్యంతో. దీన్ దయాల్ అంత్యోదయ యోజన - జాతీయ జీవనోపాధి మిషన్ ఏ మొబైల్ యాప్ ను ఆవిష్కరించింది?

(a) సమర్థ్

(b) ఇ-సరస్

(c) భారత్ కె వీర్

(d) టాలెంట్ హంట్

Q15. ఈ క్రింది వ్యాఖ్యల లో సరైనవి గుర్తించండి?

1) ఆసియా నోబెల్ గా ప్రసిద్ధి చెందిన రామన్ మెగసెసె పురస్కారం 2023 సం॥ గాను 4 గురికి లభించింది

2) భారతీయ వైద్యుడు రవి కన్నన్ తో పాటు ప్రొఫెసర్ మిరియం కోరానెల్ -ఫెర్రర్ మరియు యూజెనియోరెమోస్ పురస్కారం కు ఎంపికైనవారు.

3) సర్జికల్ ఆంకాలజిస్ట్ అయిన డాక్టర్ రవి కన్నన్ చెన్నైలోని అడమార్ -క్యాన్సర్ ఇన్ స్టిట్యూట్లో పని చేశారు.

4) రామన్ మెగసెసె అవార్డు 1959లో రామన్ మెగసెసె మరియు రాక్ఫెల్లర్ సంయుక్తంగా నెలకొల్పారు.

(a) 1, 2 ,4 మాత్రమే

(b) 1,2,3,4 మాత్రమే

(c) 1, 2, 3 మాత్రమే

(d) 1, 2 మాత్రమే

Q16. వారసులు లేదా హక్కుదార్లు క్లెయిమ్ చేసుకోకుండా Bankల్లో మిగిలిపోయిన డిపాజిట్లు వివరాలను తెలుసుకునేందుకు వీలుగా కేంద్రీకత వెబ్ పోర్టల్ ను R.B.I గవర్నర్ ప్రారంభించారు అయిన ఆ వెబ్ పోర్టల్ పేరు ఏమిటి?

(a) CHAMPIONS

(b) C-SPICE

(c) Soubhagya Web Portal

(d) UDGAM

Q17.ఇటీవల ఆసియాలో అతి పెద్ద గార్డెన్ గా మరియు వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లో చోటు దక్కించుకున్న ఇందిరా గాంధీ స్మారక తులిప్ గార్డెన్ ఏ నగరంలో ఉన్నది?

(a) శ్రీనగర్

(b) ఢిల్లీ

(c) హైదరాబాద్

(d) ఇండోర్

Q18. ఈ క్రింది వాటిని పరిగణించి సరైనది గుర్తించండి?

1) 21వ బయో ఆసియా సదస్సు హైదరాబాద్ లో నిర్వహించినారు.

2) దీని థీమ్ " డేటా అండ్ ఏవి – రిడిఫైనింగ్ పాజిబిలిటిస్"

3) హెల్త్ కేర్, ఫార్మాస్యూటికల్స్, బయోటెక్నాలజీ రంగాల్లో కృత్రిమ మేధస్సు పోషించే పాత్రపై చర్చిస్తున్నారు.

(a) 1, 2 మాత్రమే,

(b) 2,3 మాత్రమే

(c) 1, 2, 3 మాత్రమే

(d) పై ఏవీ కావు.

Q19. ఈ క్రింది వాక్యాలను పరిశీలించి సరియైనవి గుర్తించండి.?

(a) U-S ఓపెన్ - 2023 మెన్స్ విజేత నోవాక్ జకోవిచ్ (సెర్బియా)

(b) మహిళల విభాగం లో అమెరికా క్రీడాకారిణి కోకో గాఫ్

(c) పురుషుల సింగిల్స్ లో అత్యధిక గ్రాండ్ స్లామ్ టైటిల్స్ సాధించిన వ్యక్తి నోవాక్ జకోవిచ్

(d) పైన ఉన్నవన్నీ

Q20. అమెరికా కేంద్రంగా కార్యకలాపాలు నిర్వహిస్తున్న గ్లోబల్ ఫైనాన్స్ మ్యాగజైన్ ఇచ్చిన ర్యాంకుల్లో ప్రపంచ వ్యాప్తంగా టాప్ సెంట్రల్ బ్యాంకర్ గా ఎవరికి A రేటింగ్ లభించినది?

(a) కారాక్ బసు

(b) శక్తి కాంత దాస్

(c) అభిజిత బెనర్జీ

(d) రఘురామ్ రాజన్

Q21. కేంద్రం కొత్త న్యాయ బిల్లులను ప్రతిపాదించినది. వీటిని పార్లమెంటరీ స్థాయీ సంఘం పరిశీలనకు పంపించడం జరిగినది. ఈ స్థాయి సంఘం నేతృత్వం వహించు వ్యక్తి?

(a) నరేంద్ర మోడీ

(b) రాజ్ నాథ్ సింగ్

(c) స్మృతి ఇరానీ

(d) బ్రిజ లాల్

Q22. ఎవరి జయంతి సందర్భంగా జార్ఖండ్ లో ప్రధాన మంత్రి జంజాతి ఆదివాసీ న్యాయ మహా అభియాన్ కార్యక్రమాన్ని ప్రారంభించారు.

(a) సుభాష్ చంద్ర బోస్

(b) సర్దార్ వల్లాభాయ్ పటేల్

(c) బిర్సా ముండా

(d) A.P.J అబ్దుల్ కలాం

Q23. ఈ క్రింది వానిలో 4వ పారా ఆసియా క్రీడలకు సంబంధించి సరికాని జతను గుర్తించండి

1) మస్కట్ : Fei Fei

2) అత్యధిక పతకాలు గెలిచిన దేశం జపాన్

3) భారత్ సాధించిన మొత్తం పదకాలు 110

4) నినాదం : Hearts meet Dreams shine

(a) 1,2 మాత్రమే

(b) 2, 3 మాత్రమే

(c) 2, 3 4 మాత్రమే

(d) పై వన్ని సరి అయినవి

Q24. ఈ క్రింది వానిలో ఆది పేరుక్కు పండుగ జరుపుకునే రాష్ట్రం ఏది?

(a) కేరళ

(b) అస్సాం

(c) తమిళనాడు

(d) కర్నాటక

Q25. ఇటీవల ప్రకటించిన ఎమ్మెల్యేల ఆస్తుల వివరాలలో అత్యధిక ఆస్తులు ఉన్న ఎమ్మెల్యేల రాష్ట్రం గా ఏ రాష్ట్రం నిలిచింది ?

(a) కర్ణాటక

(b) తమిళనాడు

(c) ఆంధ్రప్రదేశ్

(d) తెలంగాణ

Q26.లోక్ పాల్ సభ్యుల శోధన కమిటీ' ఛైర్ పర్సన్ గా ఇటీవల ఎవరు నియమితులయ్యారు?

(a) రాకేష్ శర్మ

(b) రంజన్ దేశాయ్

(c) రాహుల్ కుమార్

(d) రంగన్ గోగోయ్

Q27. ఈ క్రింది వానిలో రైల్వే శాఖ పరిధిలోని ' ఇరిసెట్ 'ఏ IIT తో ఒప్పందం తీసుకుంది ?

(a) IIT మద్రాస్

(b) IIT కాన్పూర్

(c) IIT ఢిల్లీ

(d) IIT ముంబయి.

Q28. ఇటీవల ఏ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుగుల కదలికల జాడ ను తెలుసుకునే 'మొబైల్ యాప్ ' ను ప్రారంభించారు?

(a) జార్ఖండ్

(b) బీహార్

(c) ఛత్తీస్గఢ్

(d) ఒరిస్సా

Q29. ఈ క్రింది వానిలో G20 కి సంబంధించిన సరైన వాక్యం ఏది ?

(i) G20 దేశాధినేతల 18 వ వార్షిక శిఖరాగ సదస్సు 2023, September 9-10 తేదీల్లో భారత రాజధాని న్యూఢిల్లీ లో జరిగింది.

(ii) 18వ G20 శిఖరాగ్ర సదస్సు ను నిర్వహించిన కన్వెన్షన్ సెంటర్ కు 'భారత్ మండపం' అని నామకరణం చేసారు.

(a) (i) మాత్రమే సరైనది

(b) (ii) మాత్రమే సరైనది

(c) (i), (ii) సరైనవి

(d) (i),(ii) రెండూ సరైనవి కావు.

Q30. ఈ క్రింది వానిలో నారీ శక్తి వందన్ అధినియమ్ ' బిల్లు - 2023 కి సంబంధించి సరైనవి?

i)128 వ రాజ్యాంగ సవరణ - నారీ శక్తి అధినాయన బిల్లు

ii) ఈ బిల్లు ద్వారా రాజ్యాంగంలోని ఆర్టికల్ 324 కు మాత్రమే సవరణ జరిగింది

(a) (i) మాత్రమే సరైనది

(b) (ii) మాత్రమే సరైనది

(c) (i), (ii) సరైనవి

(d) (i), ii) రెండూ సరైనవి కావు

Q31. ఈ క్రింది వానిలో యూరోపియన్ల భారతదేశ రాకకు సంబంధించి క్రింది వానిలో సరైన వాఖ్యాలను గుర్తించండి.

1) పోర్చుగల్ యాత్రికుడు వాస్కోడిగామా కాలికట్ చేరినప్పుడు రాజా మనువిక్రమ వర్మ అనే రాజు స్వాగతం పలికాడు

2) 1504లో రెండవసారి భారతదేశానికి వచ్చాడు

3) వాస్కోడిగామా 1524లో మలేరియాతో కొచ్చిన్ లో చనిపోయాడు

(a)1,2

(b) 2,3

(c) 1,3

(d) 1,2,3

Q32. కర్ణాటిక్ యుద్ధాలకు సంబంధించి క్రింది వానిలో సరైన వాఖ్యాలను గుర్తించండి.

1) మొదటి కర్ణాటిక్ యుద్ధం 1746-48 మధ్య జరిగింది. ఆ సమయంలో ఫ్రెంచ్ గవర్నర్ గా డూప్లే ఉన్నాడు

2) రెండవ కర్ణాటిక్ యుద్ధ సమయంలో ఫ్రెంచ్ వారి మద్దతుతో ముజఫర్ జంగ్ నిజాం సంస్థానానికి రాజు అయ్యాడు

3) మూడవ కర్ణాటిక్ యుద్ధ సమయంలో ఫ్రెంచ్ గవర్నర్ - సర్ ఐవరూట్

(a) 2,3

(b) 1,3

(c) 1,2

(d) 1,2,3

Q33. బ్రిటీష్ వారి పరిపాలనా సంస్కరణలకు సంబంధించి క్రిందివానిలో సరైన వాఖ్యాలను గుర్తించండి?

1) 1863 సం||లో సివిల్ సర్వెంట్ గ ఎన్నికైన తొలి భారతీయ వ్యక్తి - సురేంద్రనాథ్ బెనర్జీ

2) 1878లో సివిల్ సర్వీసెస్ పరీక్షల అభ్యర్థుల వయోపరిమితిని 21 సం॥ల నుండి 19 సం॥లకు తగ్గించిన వైశ్రాయ్ లార్డ్ లిట్టన్

3) భారతదేశంలో సివిల్ సర్వీసెస్ పరీక్షలు 1922వ సం|| నుండి నిర్వహించబడ్డాయి

(a)1,2

(b)2,3

(c)1,3

(d)1,2,3

Q34. క్రింది వాఖ్యాలలో సరైనవి గుర్తించండి.

1) 1857 తిరుగుబాటు ఫలితంగా 1858లో బ్రిటీష్వారు భారత ప్రభుత్వ చట్టం చేసారు.

2) 1858 చట్టం ప్రకారం గవర్నర్ జనరల్ పదవిని భారత రాజ్యకార్యదర్శిగా మార్చారు

3) మొదటి భారత రాజ్య కార్యదర్శి - చార్లెస్ ఉడ్స్

(a) కేవలం 1

(b)1,2

(c)2,3

(d) 1,2,3

Q35. క్రింది వ్యాఖ్యాలలో సరైనవి గుర్తించండి?

1) వడ్డీ వ్యాపారస్థుల గురించి తొలిసారి శతపత బ్రాహ్మణములో ప్రస్తావించారు.

2) సుళువ సూత్రలో రేఖాగణితం (Geometry) కి సంబంధించిన విషయాలను పేర్కొన్నారు.

3) ఋగ్వేదకాలం నాటి ఆర్యులకు దేవదాసి వ్యవస్థ గురించి తెలియదు.

4) దశరాజుల యుద్ధం గురించి యజుర్వేదంలో ప్రస్తావించ బడింది.

(a) 2,3,4

(b) 1,3,4

(c) 1,2,3

(d) 1,2,4,3

Q36. కళ్యాణి చాళుక్యులకు సంబంధించి సరైన వాఖ్యాలను గుర్తించండి?

1) కళ్యాణి చాళుక్యరాజు సోమేశ్వర - 3 ఆమె రచించిన కావ్యం - అభిలషితార్థ చింతామణి

2) సోమేశ్వర - 1 రాజధానిని మాన్యఖేటము నుండి కళ్యాణికి మార్చాడు.

(a) 1 మాత్రమే

(b) 2 మాత్రమే

(c) 1,2

(d) పై పేవీ కావు

Q37. ఈ క్రింది మరాఠ భక్తి ఉద్యమకారుల సరైన వరుసక్రమం గుర్తించండి?

1) తుకారాం

2) జ్ఞానదేవ

3) ఏక్నాథ్

4) నామదేవ

(a)1,2,3,4

(b)2,4,3,1

(c)1,3,4,2

(d)3,2,1,4

Q38. ఈ క్రింది వానిలో విజయనగర రాజులు నిర్మించిన విరూపాక్ష  ఆలయం  ఏ నది ఒడ్డున కలదు?

(a) కృష్ణానది

(b) పెన్నా నది

(c) నాగవల్లి నది

(d) తుంగభద్ర నది

Q39. క్రింది వానిలో సరైన వాఖ్యలను గుర్తించండి?

1) చైనా యాత్రికుడు హ్యూయాన్ త్సాంగ్ కాలంలో నలందా విశ్వవిద్యాలయం అధిపతిగా స్థూల భద్రుడు ఉండేవాడు.

2) స్థూలభద్రుడు కంటే ముందు కంచికి చెందిన ధర్మపాలుడు నలంద విశ్వవిద్యాలయ అధిపతిగా పనిచేశాడు.

(a) 1 మాత్రమే

(b) 2 మాత్రమే

(c) 1,2

(d) పైవేవీకావు

Q40. క్రింది వాఖ్యాలలో సరైన వాఖ్యాలను గుర్తించండి.

1) 1907లో పూనాలో సర్వెంట్స్ ఆఫ్ ఇండియా సొసైటీని గోపాలకృష్ణ గోఖలే స్థాపించాడు

2) గోపాలకృష్ణ గోఖలే 1911లో నిర్బంధ ప్రాథమిక విద్యను (6-14సం||లు) కల్పించాలని కేంద్ర శాసనసభలో తీర్మానం ప్రవేశపెట్టగా అది వీగిపోయింది

3) గోపాలకృష్ణ గోఖలే "సుధారక్" అనే పత్రికకు సంపాదకుడిగా పనిచేశాడు

(a) 2,3

(b) 1,2

(c)1,3

(d) 1,2,3

Q41. వందేమాతరం ఉద్యమం సందర్భంగా చేపట్టిన చర్యలకు సంబంధించి సరైన వాఖ్యాలను గుర్తించండి.

1) 1907లో మద్రాస్ రాష్ట్రంలోని ట్యూటికోరిన్లో చిదంబరం పిళ్ళై స్వదేశీ స్టీమ్ నావిగేషన్ కంపెనీని ప్రారంభించాడు

2) 1906లో బెంగాల్లో అరబిందో బెంగాల్ జాతీయ కళాశాలను స్థాపించాడు

3) 1906లో ప్రఫుల్ల చంద్ర రే మద్రాస్ లో కెమికల్ కంపెనీని స్థాపించాడు

(a) 1,2

(b) 2,3

(c)1,3

(d)1,2,3

Q42. ప్రాచీన భారతదేశ చరిత్రకు సంబంధించి క్రింది వానిలో సరైన వ్యాఖ్యాలను గుర్తించండి?

1) దక్షిణ భారతదేశంలోని నవీన శిలాయుగ ప్రాంతాలైన పిక్లిహాల్, బ్రహ్మగిరి, సంగనకల్లు మహారాష్ట్రకు చెందినవి.

2) మరొక ముఖ్యమైన నవీన శిలాయుగపు ప్రాంతం 'పియాంపల్లి' తమిళనాడు రాష్ట్రంలోనిది.

(a) 1 మాత్రమే

(b) 2 మాత్రమే

(c) 1,2

(d) పై పేవీ కావు

Q43. ప్రాచీన భారతదేశ చరిత్రకు సంబంధించి క్రింది వానిలో సరికాని వ్యాఖ్యాన్ని గుర్తించండి?

(a) దక్షిణ భారతదేశంలో బూడిదకుప్పలు (Ashmounds) నవీన శిలాయుగానికి చెందిన ప్రాంతాలలో లభ్యమయ్యాయి.

(b) తామ్ర శిలాయుగానికి చెందిన రాగితో చేసిన ఏనుగు, ఖడ్గమృగము, రథము మరియు బర్రె బొమ్మలు దైమాబాద్లో లభించాయి.

(c) అత్తిరాంపకమ్ లో లభ్యమైన రాతి పనిముట్లు మధ్య శిలాయుగానికి చెందినవి

(d) మధ్య శిలాయుగం నుండి కుండపాత్రలపైన రంగులు వెయ్యడం ప్రారంభమైంది.

Q44. శివాజీ అష్ట ప్రధానులకు సంబంధించి సరికాని జతను గుర్తించండి.

(a) సుమంత్ / దబీర్ - విదేశాంగ మంత్రి

(b) న్యాయాధీశ్ - న్యాయ శాఖాధికారి

(c) సచివ / సుర్నిస్ - ఉత్తర ప్రత్యుత్తరాలు జరిపే అధికారి

(d) పండితరావు – ప్రధానమంత్రి

Q45. ఈ క్రింది వానిలో మరాఠా రాజ్యానికి ప్రధాన ఆదాయవనరు ఏది?

(a) భూమిశిస్తు

(b) వజ్రల వ్యాపారం

(c) ఖనిజాలు

(d) యుద్ధాలలో సమకూరిన ధనం

Q46. క్రింది వానిలో సరైన వాఖ్యాలను గుర్తించండి?

1) భూమిశిస్తును మదింపు వేసేందుకు 'అయిన్-ఎదహసాలా' విధానాన్ని అక్బర్ ప్రవేశపెట్టాడు.

2) గులాబీల నుండి అత్తరు తయారుచేసే సాంకేతికతను ముంతాజ్ బేగం కనుగొన్నారు.

3) వెండి రూపాయను మొదటగా షేరాషా జారీ చేశాడు.

(a) 1,2

(b) 2,3

(c)1,3

(d)1,2,3

Q47. షేర్ షా రెవెన్యూ సంస్కరణలకు సంబంధించి క్రింది వానిలో సరైన వాఖ్యలను గుర్తించండి?

1) షేర్ షా రైతులను భూమి యజమానులుగా గుర్తింపునిస్తూ పట్టాలు మంజూరీ చేశాడు.

2) రైతులు ఏడాదికి ఎంత శిస్తు చెల్లించాలో నిర్దేశించే కబూలియత్ అనే పత్రాలను జారీచేశాడు.

(a) 1 మాత్రమే

(b) 1,2

(c) 2 మాత్రమే

(d) పైవేవీకావు

Q48. 'మౌర్యుల చరిత్రకు సంబంధించి క్రింది వానిలో సరైన వాఖ్యలను గుర్తించండి?

1) మౌర్యుల కాలంలో నాణేల నాణ్యతను పర్యవేక్షించే అధికారులను 'రూపదర్శకులు' అనేవారు

2) కనగనహళ్లి శిలాఫలకం మీదున్న శాసనంలో రాణ్యో అశోక' (రాజైన అశోకుడు) అని అశోకుడి శిలా చిత్రరూపంతో పాటు ప్రస్తావించారు.

3) శాసనాలు అశోకుని కుమారుడు 'తివార' అని ప్రస్తావించాయి.

4) మౌర్యుల కాలంలో మహాపటలిక అనే అధికారి నౌకాదళం బాధ్యతలు నిర్వర్తించేవాడు.

(a)1,2,3,4

(b)2,3,4

(c) 1,3,4

(d) 1,2,3

Q49. మౌర్యుల కాలం నాటి పరిపాలనా-ఆర్థిక వ్యవస్థకు సంబంధించి క్రింది వానిలో సరైన వాఖ్యాలను గుర్తించండి?

1) మౌర్యుల కాలంలో మావళ, భృత్యులు, అటవీవాల అనే పేర్లు సైన్యానికి సంబంధించినవి

2) మౌర్యుల పాలనలో అధికార వికేంద్రీకరణ ప్రధానమైన అంశం

3) మౌర్యుల ఆర్థిక సంవత్సరం ఆషాడమాసంలో ప్రారంభమయ్యేది

4) చంద్రగుప్త మౌర్యుని పాలనా కాలంలో కతియావాడ్ రాష్ట్ర పాలకుడైనటువంటి పుష్యగుప్తుడు సుదర్శన తటాకాన్ని త్రవ్వించాడు.

(a) 1,3,4

(b) 2,3,4

(c)1,4

(d) 1,2,3

Q50.పుష్యభూతి రాజ్యం యొక్క రాజధానిని స్థానేశ్వర్ నుండి కనౌజు మార్చినది ఎవరు?

(a) ప్రభాకర వర్ధనుడు

(b) రాజ్యవర్ధనుడు

(c) హర్షవర్ధనుడు

(d) మహరాజ పుష్యభూతి

Q51. క్రింది వాఖ్యాలలో సరైనవి గుర్తించండి?

1) క్రీ.శ. 8వ శతాబ్దపు ప్రారంభంలో కనౌజ్ను యశోవర్మ అనే రాజు పాలించేవాడు

2) ఇతను సంస్కృతంలో రామాభ్యుదయము అనే నాటకాన్ని రచించాడు

(a) 1 మాత్రమే

(b) 2 మాత్రమే

(c) 1,2

(d) ఏదీకాదు

Q52. క్రింది పల్లవ చక్రవర్తుల బిరుదులను సరిగ్గా సరిపోల్చండి.

| చక్రవర్తి | బిరుదు |
|---|---|
| A) సింహ విష్ణు | 1) ఆగమప్రియ |
| B) మహేంద్రవర్మ-1 | 2) వాతాపి కొండ |
| C) నరసింహవర్మ-1 | 3) మట్టవిలాస |
| D) నరసింహవర్మ-2 | 4) అవనిసింహ |

(a) A-1, B-2, C-3, D-4

(b) A-3, B-2, C-4, D-1

(c) A-4, B-3, C-2, D- 1

(d) A-4, B-2, C-1, D-3

Q53. ఈ క్రింది వాటిలో సరియైన వాఖ్యాలను గుర్తించండి.

1) మినాండర్ క్రీ.పూ. 165-145 మధ్యలో భారత్ను పాలించాడు

2) ఇతని రాజధాని పావపురి

3) ఇతని ఆస్థానంలో ఉన్న బౌద్ధభిక్షువు నాగసేనుడు

(a) 1,3

(b) 1,2

(c) 2,3

(d) 1,2,3

Q54. ఈ క్రింది వాటిలో సరికానిది గుర్తించండి?

1) మినాండర్ తన నాణెములపై సంస్కృత భాష మరియు ఖరోస్తి లిపిని ఉపయోగించాడు.

2) భారతదేశంలో ఇండోగ్రీకులు రెండువైపులా ముద్రించిన నాణేలను ప్రవేశపెట్టారు

3) మినాండర్ ప్రవేశపెట్టిన నాణెములపై ఒకవైపు అతని ప్రతిమ, మరొక వైపు అతని బిరుదులు కలవు

(a) 1 మాత్రమే

(b) 2 మాత్రమే

(c) 3 మాత్రమే

(d) 1,3

Q55. భారతదేశంలో శకులు స్థాపించిన ఐదు రాజ్యాలను వాటి ప్రస్తుత ప్రదేశాలను సరిగా జతపరుచుము.

| జాబితా -1 | జాబితా -2 |
| --- | --- |
| A) కపిల రాజ్యం | 1) పాకిస్తాన్ |
| B) తక్షశిల రాజ్యం | 2) ఆఫ్ఘనిస్తాన్ |
| C) మధుర రాజ్యం | 3) మధ్యప్రదేశ్ |
| D) ఉజ్జయిని రాజ్యం | 4) ఉత్తరప్రదేశ్ |

(a) A-2,B-1,C-3,D-4

(b) A-4,B-1,C-3,D-2

(c) A-2,B-1,C-4,D- 3

(d) A-4, B-2, C-1, D-3

Q56. మౌర్యుల పూర్వయుగం నాటి ఆర్థికవ్యవస్థకు సంబంధించి క్రింది వానిలో సరైన వ్యాఖ్యాలను గుర్తించండి?

1) గ్రామ భోజకులు అను అధికారులు గ్రామాలలో పన్నులు వసూలుచేసి రాజుకు పంపించేవారు.

2) నాటి గ్రామ సభలు భూముల అమ్మకం, తాకట్టు నిర్వహించేవి.

3) జాతక సాహిత్యం ప్రకారం నాడు 18 శ్రేణులు వున్నాయి. శ్రేణి పెద్దని ప్రముఖ లేదా జ్యేష్టిక అని పిలిచేవారు.

4) కథియావాలోని బరుకచ్చం, మహారాష్ట్రలోని సుప్రక పశ్చిమతీరంలోని రేవు పట్టణాలు విదేశీ వాణిజ్యంలో ప్రముఖ పాత్ర వహించేవి.

(a) 1,2,3,4

(b) 2,3,4

(c) 1,3,4

(d) 1,2,3

Q57. మౌర్య పూర్వయుగ కాలం నాటి సమాజానికి సంబంధించి క్రింది వానిలో సరైన వ్యాఖ్యాలను గుర్తించండి?

1) కాశీ, తక్షశిల నగరాలు ప్రముఖ విద్యా కేంద్రాలుగా ప్రసిద్ధి చెందాయి.

2) జీవకుడు అనే వైద్యుడు, వ్యాకరణవేత్తలైన పాణిని, కాత్యాయనుడు, కౌటిల్యుడు తక్షశిల విశ్వవిద్యాలయంలో విద్యను ఆర్జించారు.

3) భారత తత్వ దార్శనీకుడైన బాదరాయణుడు ఉత్తర మీమాంస గురించి పేర్కొన్నాడు.

(a) 2,3

(b) 1,3

(c) 1,2

(d) 1,2,3

Q58. క్రింది వాఖ్యలలో సరైనవి గుర్తించండి?

1) రాజా రామ్మోహన్ పాశ్చాత్య విద్యను ప్రోత్సహిస్తూ 1825లో వేదాంత కళాశాలను స్థాపించారు

2) 1817లో డేవిడ్ హేర్ స్థాపించిన హిందూ కాలేజ్ కు రాజా రామ్మోహన్ తన సహకారాన్ని అందించాడు

(a) 1 మాత్రమే

(b) 2 మాత్రమే

(c) 1 మరియు 2

(d) పైవేవీకాదు

Q59. క్రింది వాటిలో సరైన వాఖ్యాలను గుర్తించండి?

1) మిరాత్-ఉల్-అక్బర్ భారతదేశంలోని తొలి పర్షియన్ పత్రిక

2) సంవాదకౌముది భారతదేశంలోని తొలి పత్రిక

(a) 1 మాత్రమే

(b) 2 మాత్రమే

(c) 1 మరియు 2

(d) ఏవీకావు

Q60. ఈ క్రింది వానిలో బ్రహ్మ సమాజ్లో మొదటిసారిగా ఎప్పుడు చీలిక ఏర్పడింది?

(a) 1865

(b) 1864

(c) 1866

(d) 1867

Q61. ఈ క్రింది ప్రకటనలను పరిగణించండి

i) సూర్యుని వాతావరణంలోని రెండవ బయటి పొరను క్రోమోస్పియర్ అంటారు.

ii) ఇది సూర్యుని వాతావరణం యొక్క మధ్య పొర.

iii) క్రోమోస్పియర్ ఎర్రటి మరియు మెరుస్తున్న వాయువు పొర

క్రింద వాటిలో సరైన ఎంపికను ఎంచుకోండి

(a) i మరియు ii ప్రకటనలు సరైనవి

(b) i మరియు iii ప్రకటనలుసరైనవి

(c) ii మరియు iii ప్రకటనలు సరైనవి

(d) అన్ని ప్రకటనలు సరైనవి

Q62.క్రింద ప్రకటనలను పరిగణించండి

i) భూకంప గ్రాఫ్‌ల వివరణాత్మక పరిశీలన ద్వారా భూమి నిర్మాణాన్ని అధ్యయనం చేయవచ్చు

ii) S-తరంగాలు భూ కేంద్రకం వద్ద ప్రయాణించలేవు

iii) భూ కేంద్రకం ఘన మరియు దృడమైన లోహంతో కూడి ఉంటుంది

క్రింది వాటిలో సరైన ఎంపికను ఎంచుకోండి

(a) i మరియు ii ప్రకటనలు సరైనవి

(b) i మరియు iii ప్రకటనలుసరైనవి

(c) ii మరియు iii ప్రకటనలు సరైనవి

(d) అన్ని ప్రకటనలు సరైనవి

Q63.క్రింద ప్రకటనలను పరిగణించండి

i) వాతావరణంలోని దిగువ పొరలో గాలి చాలా దట్టంగా ఉంటుంది

ii) వాతావరణంలోని దిగువ పొరలో ఒత్తిడి తక్కువగా ఉంటుంది

iii) ట్రోపోస్పియర్ మొత్తం వాతావరణంలో మూడు వంతుల ద్రవ్యరాశిని కలిగి ఉంటుంది.

క్రిందవాటిలో సరైన ఎంపికను ఎంచుకోండి

(a) i మరియు ii ప్రకటనలు సరైనవి

(b) i మరియు iii ప్రకటనలుసరైనవి

(c) ii మరియు iii ప్రకటనలు సరైనవి

(d) అన్ని ప్రకటనలు సరైనవి

Q64.క్రింద ప్రకటనలను పరిగణించండి

i) సముద్రంలో అలలు ప్రయాణించడానికి గాలి కారణమవుతుంది.

ii) ఒక అల సముద్రతీరాన్ని సమీపిస్తున్నప్పుడు, అది నెమ్మదిస్తుంది. గాలి వేగం తగ్గడం వల్ల ఇది జరుగుతుంది

iii) అతి పెద్ద అలలు బహిరంగ మహాసముద్రాలలో వస్తాయి

క్రింది వాటిలో సరైన ఎంపికను ఎంచుకోండి

(a) i మరియు ii ప్రకటనలు సరైనవి

(b) i మరియు iii ప్రకటనలుసరైనవి

(c) ii మరియు iii ప్రకటనలు సరైనవి

(d) అన్ని ప్రకటనలు సరైనవి

Q65.క్రింద ప్రకటనలను పరిగణించండి

i) ఉష్ణ ప్రవాహాలు వెచ్చని నీటిని చల్లని నీటి ప్రాంతాలలోకి తీసుకువస్తాయి

ii) ప్రబలంగా ఉన్న గాలులు మరియు కోరియోలిస్ శక్తి వల్ల కలిగే ఒత్తిళ్ల ద్వారా, సముద్ర ప్రవాహాలు బాగా ప్రభావితమవుతాయి

iii) కోరియోలిస్ శక్తి కారణంగా, తక్కువ అక్షాంశాల నుండి వచ్చే ఉష్ణ ప్రవాహాలు ఉత్తర అర్ధగోళంలో ఎడమ వైపుకు మరియు దక్షిణ అర్ధగోళంలో వాటి కుడి వైపుకు కదులుతాయి.

క్రింది వాటిలో సరైన ఎంపికను ఎంచుకోండి

(a) i మరియు ii ప్రకటనలు సరైనవి

(b) i మరియు iii ప్రకటనలుసరైనవి

(c) ii మరియు iii ప్రకటనలు సరైనవి

(d) అన్ని ప్రకటనలు సరైనవి

Q66.క్రింది ప్రకటనలను పరిగణించండి

i) బ్రహ్మపుత్ర నది ప్రపంచంలోని అతిపెద్ద నదులలో ఒకటి మరియు మానసరోవర్ సరస్సు సమీపంలోని చెమయుంగ్‌డంగ్ హిమానీనదం (కైలాష్ శ్రేణి) లో దాని మూలాన్ని కలిగి ఉంది.

ii) టిబెట్‌లోని త్సాంగ్పో బ్రహ్మపుత్ర నదికి ప్రధాన ఉపనదులలో ఒకటి

iii) బ్రహ్మపుత్ర నది అరుణాచల్ ప్రదేశ్ రాష్ట్రంలో భారతదేశంలోకి ప్రవేశిస్తుంది

క్రిందవాటిలో సరైన ఎంపికను ఎంచుకోండి

(a) i మరియు ii ప్రకటనలు సరైనవి

(b) i మరియు iii ప్రకటనలుసరైనవి

(c) ii మరియు iii ప్రకటనలు సరైనవి

(d) అన్ని ప్రకటనలు సరైనవి

Q67.క్రింద ప్రకటనలను పరిగణించండి

i) ఛత్తీస్‌గఢ్‌లోని రాయ్‌పూర్ జిల్లాలో మహానది ప్రవహిస్తుంది ఈ నది ఒడిశా రాష్ట్రం ద్వారా బంగాళాఖాతంలో కలుస్తుంది

ii) మహానది ప్రవాహం ఎక్కువ భాగం ఒడిశా రాష్ట్రంలో ఉంది

iii) మహానది యొక్క ప్రధాన ఉపనదులు సియోనాథ్, హస్డియో, జోంకింగ్ మరియు టెల్ నదులు.

క్రింద వాటిలో సరైన ఎంపికను ఎంచుకోండి

(a) i మరియు ii ప్రకటనలు సరైనవి

(b) i మరియు iii ప్రకటనలుసరైనవి

(c) ii మరియు iii ప్రకటనలు సరైనవి

(d) అన్ని ప్రకటనలు సరైనవి

Q68.క్రింద ప్రకటనలను పరిగణించండి

i) భారత జాతీయ అట్లాస్ సంస్థ 1957లో భారతదేశం కోసం ఒక వివరణాత్మక మృత్తిక పటాన్ని తీసుకువచ్చింది

ii) ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చర్ రీసెర్చ్ యొక్క భూసార సర్వే మరియు భూ వినియోగ ప్రణాళిక విభాగం భారతదేశంలోని మృత్తులను నాలుగు గ్రూపులుగా వర్గీకరించింది.

iii) ప్రాచీన భారతదేశంలో, సారవంతమైన మృత్తికలు ఉర్వరా అని పిలుస్తారు

క్రిందవాటిలో సరైన ఎంపికను ఎంచుకోండి

(a) i మరియు ii ప్రకటనలు సరైనవి

(b) i మరియు iii ప్రకటనలుసరైనవి

(c) ii మరియు iii ప్రకటనలు సరైనవి

(d) అన్ని ప్రకటనలు సరైనవి

Q69.క్రింద ప్రకటనలను పరిగణించండి

i) లేటరైట్ నేలల్లో పొటాష్ మరియు ఐరన్ ఆక్సైడ్ పుష్కలంగా ఉంటాయి

ii) ఇటుక తయారీలో లేటరైట్ నేలలను ఉపయోగిస్తారు

iii) లాటరైట్ నేలల్లో గోధుమ పంట విస్తృతంగా సాగు చేయబడుతుంది

క్రింద వాటిలో సరైన ఎంపికను ఎంచుకోండి

(a) i మరియు ii ప్రకటనలు సరైనవి

(b) i మరియు iii ప్రకటనలుసరైనవి

(c) ii మరియు iii ప్రకటనలు సరైనవి

(d) అన్ని ప్రకటనలు సరైనవి

Q70.క్రింద ప్రకటనలను పరిగణించండి

i) భారతదేశంలోని చాలా లోహ ఖనిజాలు ద్వీపకల్ప పీఠభూమి ప్రాంతంలోని పాత స్ఫటికాకార శిలల్లో కనిపిస్తాయి.

ii) కొత్త ముడి చమురు నిల్వలు కృష్ణా, గోదావరి మరియు కావేరీ బేసిన్లలో కనుగొనబడింది.

iii) భారతదేశపు బొగ్గు నిల్వలలో 97 శాతానికి పైగా దామోదర్ లోయలలో ఉన్నాయి

క్రిందవాటిలో సరైన ఎంపికను ఎంచుకోండి

(a) i మరియు ii ప్రకటనలు సరైనవి

(b) i మరియు iii ప్రకటనలుసరైనవి

(c) ii మరియు iii ప్రకటనలు సరైనవి

(d) అన్ని ప్రకటనలు సరైనవి

Q71.క్రింద ప్రకటనలను పరిగణించండి

i) 1951 మరియు 2021 మధ్య ఆహార ధాన్యాల ఉత్పత్తి ఆరు రెట్లు పెరిగింది

ii) సెంట్రల్ రైస్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ వంటి అనేక ప్రధాన సంస్థలు మెరుగైన పంట రకాలను అభివృద్ధి చేయడంలో చాలా చురుకుగా పనిచేశాయి.

iii) భారతదేశం 1967లో మిశ్రమ మొక్కజొన్నను అభివృద్ధి చేసిన మొదటి దేశంగా అవతరించింది

క్రిందవాటిలో సరైన ఎంపికను ఎంచుకోండి

(a) i మరియు ii ప్రకటనలు సరైనవి

(b) i మరియు iii ప్రకటనలుసరైనవి

(c) ii మరియు iii ప్రకటనలు సరైనవి

(d) అన్ని ప్రకటనలు సరైనవి

Q72.క్రింద ప్రకటనలను పరిగణించండి

i) భారతీయ రైతుల్లో ఎక్కువ మంది సాంద్ర వ్యవసాయ పద్ధతుల ద్వారా వ్యవసాయం చేస్తారు

ii) సాంద్ర వ్యవసాయ ఒక యూనిట్ భూమికి అధిక ఉత్పత్తిని నమోదు చేస్తుంది

iii) సాంద్ర వ్యవసాయ దట్టమైన జనావాస ప్రాంతాలలో కూడా మార్కెట్ డిమాండ్ను పూర్తిగా సంతృప్తిపరుస్తుంది

క్రిందవాటిలో సరైన ఎంపికను ఎంచుకోండి

(a) i మరియు ii ప్రకటనలు సరైనవి

(b) i మరియు iii ప్రకటనలుసరైనవి

(c) ii మరియు iii ప్రకటనలు సరైనవి

(d) అన్ని ప్రకటనలు సరైనవి

Q73.క్రింది ప్రకటనలను పరిగణించండి

i) ముంబై-పూణే పారిశ్రామిక ప్రాంతం ప్రధానంగా తేమతో కూడిన వాతావరణం, సహజ ఓడరేవు సౌకర్యాల ద్వారా ప్రభావితమైంది

ii) ముంబయి-పుణే పారిశ్రామిక ప్రాంత వృద్ధికి పత్తి వస్త్ర పరిశ్రమలో భారతదేశం యొక్క పురోగతి చరిత్రకు దగ్గరి సంబంధం ఉంది

iii) పెద్ద ముంబై ప్రాంతంలో మాత్రమే 8000 కంటే ఎక్కువ రిజిస్టర్డ్ ఫ్యాక్టరీలు ఉన్నాయి, వాటిలో 350 కాటన్ టెక్స్టైల్ ఫ్యాక్టరీలు

క్రింద వాటిలో సరైన ఎంపికను ఎంచుకోండి

(a) i మరియు ii ప్రకటనలు సరైనవి

(b) i మరియు iii ప్రకటనలుసరైనవి

(c) ii మరియు iii ప్రకటనలు సరైనవి

(d) అన్ని ప్రకటనలు సరైనవి

Q74.క్రింద ప్రకటనలను పరిగణించండి

i) కలకత్తా -హుగ్లీ పారిశ్రామిక ప్రాంత విస్తరణకు బొగ్గు గనులు మరియు జనపనార సాగు ప్రాంతాలు సామీప్యత కారణంగా చెప్పవచ్చు.

ii) కలకత్తా -హుగ్లీ పారిశ్రామిక ప్రాంతం భారతదేశంలో మూడవ అతిపెద్ద పారిశ్రామిక ప్రాంతం

iii) అహ్మదాబాద్ -వడోదర పారిశ్రామిక ప్రాంతం భారతదేశంలో రెండవ అతిపెద్ద పత్తి వస్త్ర పరిశ్రమల కేంద్రం

క్రింద వాటిలో సరైన ఎంపికను ఎంచుకోండి

(a) i మరియు ii ప్రకటనలు సరైనవి

(b) i మరియు iii ప్రకటనలుసరైనవి

(c) ii మరియు iii ప్రకటనలు సరైనవి

(d) అన్ని ప్రకటనలు సరైనవి

Q75.క్రింది  ప్రకటనలను పరిగణించండి

i) భారతదేశ ఐ.టీ మరియు వ్యాపార సేవల మార్కెట్ 2025 నాటికి US$ 19.93 బిలియన్లకు చేరుకుంటుందని అంచనా.

ii) IT & BPM రంగం భారత ఆర్థిక వ్యవస్థకు అత్యంత ముఖ్యమైన వృద్ధి ఉత్ప్రేరకాలుగా మారింది

iii) భారతదేశంలోని కంప్యూటర్ సాఫ్ట్‌వేర్ మరియు హార్డ్‌వేర్ రంగం ఏప్రిల్ 2000-జూన్ 2023 మధ్య US$ 95.88 బిలియన్ల విలువైన విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల (FDI) ప్రవాహాలను ఆకర్షించింది.

క్రింద వాటిలో సరైన ఎంపికను ఎంచుకోండి

(a) i మరియు ii ప్రకటనలు సరైనవి

(b) i మరియు iii ప్రకటనలుసరైనవి

(c) ii మరియు iii ప్రకటనలు సరైనవి

(d) అన్ని ప్రకటనలు సరైనవి

Q76.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ముఖ్యమైన నూలు మిల్లులను వాటిని ఎక్కడ ఏర్పాటు చేశారో జతపరచండి?

| | నూలు మిల్లు పేరు | ప్రాంతం |
|---|---|---|
| A. | అభిరామ్ కాటన్ మిల్లు | 1) సుళ్లూరు పేట |
| B. | అనంతపూర్ కాటన్ మిల్స్ | 2) ఎర్రన గుంటపల్లి |
| C. | జ్యోతిప్రకాశ్ స్పిన్నింగ్ మిల్స్ | 3) తడ |
| D. | కడప స్పిన్నింగ్ మిల్స్ | 4) పాంసుపల్లి |

ఈ క్రింది వాటి నుండి సరి అయిన దానిని గుర్తించండి?

(a) A-1,B-2,C-3,D-4

(b) A-4,B-3,C-2,D-1

(c) A-3,B-1,C-4,D-2

(d) A-2,B-4,C-1,D-3

Q77.ఈ క్రింది వానిని జతపరుచుము?

| | ఉత్పత్తులు | | ప్రాంతం పేరు |
|---|---|---|---|
| A. | వెంకటగిరి చీరలు | 1) | తిరుపతి |
| B. | మంగళగిరి చీరలు మరియు ఫ్యాబ్రిక్స్ | 2) | గుంటూరు |
| C. | చేనేతపట్టువస్త్రాలు, పావడాలకు | 3) | ధర్మవరం |
| D. | చెక్కతో తయారయే వంటగది పరికరాలు | 4) | ఉదయగిరి |

ఈ క్రింది వాటి నుండి సరి అయిన దానిని గుర్తించండి?

(a) A-1,B-2,C-3,D-4

(b) A-4,B-3,C-2,D-1

(c) A-3,B-1,C-4,D-2

(d) A-2,B-4,C-1,D-3

Q78.2011 జనాభా లెక్కల ప్రకారంగా వయో వర్గాల వారి జనాభాను జతపరచండి?

| వయస్సు | ప్రజలు |
|---|---|
| A.0-1 | 1) 35.9 Lakhs |
| B.5-14 | 2) 88 Lakhs |
| C.15-59 | 3) 316 Lakhs |
| D.60+ | 4) 50 Lakhs |

క్రింద వాటిలో సరైనది గుర్తించండి.

(a) A-1,B-2,C-3,D-4

(b) A-4,B-3,C-2,D-1

(c) A-3,B-4,C-1,D-2

(d) A-2,B-1,C-4,D-3

Q79. ఈ క్రింది వానిలో ఆంధ్రప్రదేశ్లో శ్రామిక సంఖ్య తక్కువగా గల జిల్లా ?

(a) కృష్ణ

(b) తూర్పుగోదావరి

(c) అనంతపూర్

(d) విశాఖ

Q80.ఈ క్రింది ప్రకటనలను చదవండి

ప్రకటన 1 -18వ రైల్వే జోన్ ప్రకటించిన దక్షిణ తూర్పు రైల్వే మండలం కేంద్ర కార్యాలయం విశాఖపట్నం దీనిని 2019 ఫిబ్రవరి 27 న ఏర్పాటు చేయడం జరిగింది.

ప్రకటన 2 -రాష్ట్రంలో ఎక్కువ భాగం రైలు మార్గాలు దక్షిణ మధ్య రైల్వే జోన్ పరిధిలో ఉన్నాయి

ఈ క్రింది వాటి నుండి సరి అయిన దానిని గుర్తించండి.

(a) రెండు ప్రకటనలు సరిఅయినవి

(b) ప్రకటన 1 సరి అయినది, ప్రకటన 2 సరి అయినదికాదు

(c) ప్రకటన 1 సరి అయినది కాదు ,ప్రకటన 2 సరి అయినది

(d) రెండు ప్రకటనలు సరిఅయినవి కావు

Q81. ఈ క్రింది వానిలో ఆంధ్రప్రదేశ్ లో చెంచులు ఎక్కువగా గల జిల్లా?

(a) నెల్లూరు

(b) కర్నూలు

(c) తూర్పుగోదావరి

(d) విశాఖ

Q82. ఈ క్రింది వానిని జతపరచుము?

| | పాడి పరిశ్రమ | ర్యాంక్ |
|---|---|---|
| A. | కోళ్ళు మరియు గొర్రెలు | 1) 2 |
| B. | గేదలు | 2) 6 |
| C. | మేకలు | 3) 11 |
| D. | ఆవులు | 4) 14 |

ఈ క్రింది వాటి నుండి సరి అయిన దానిని గుర్తించండి?

(a) A-1,B-2,C-3,D-4

(b) A-4,B-3,C-2,D-1

(c) A-3,B-1,C-4,D-2

(d) A-2,B-4,C-1,D-3

Q83. ఈ క్రింది ప్రకటనలను చదవండి?

ప్రకటన1- రాష్ట్రంలో పాల ఉత్పత్తిలో ప్రధమ స్థానంలో ఉన్న జిల్లా చిత్తూర్

ప్రకటన2- రాష్ట్రంలో మాంసం ఉత్పత్తిలో ప్రధమ స్థానంలో ఉన్న జిల్లా కృష్ణ

ఈ క్రింది వాని నుండి సరిఅయిన దానిని గుర్తించండి

(a) రెండు ప్రకటనలు సరిఅయినవి

(b) ప్రకటన1 సరిఅయినది, ప్రకటన 2 సరిఅయినది కాదు

(c) ప్రకటన1 సరిఅయినది కాదు , ప్రకటన 2 సరి అయినది

(d) రెండు ప్రకటనలు సరిఅయినవి కావు .

Q84.ఈ క్రింది ప్రకటనలను చదవండి

ప్రకటన1- రాష్ట్రంలో పిస్తాగ్రీన్ గ్రానైట్ నిల్వలు కడప జిల్లాలో లభ్యమవుతున్నాయి.

ప్రకటన2- రాష్ట్రంలో చాకోలేట్ గ్రానైట్ నిల్వలు కర్నూలు జిల్లాలో లభ్యమవుతున్నాయి.

ఈ క్రింది వాటి నుండి సరి అయిన దానిని గుర్తించండి.

(a) రెండు ప్రకటనలు సరిఅయినవి

(b) ప్రకటన 1 సరి అయినది, ప్రకటన 2 సరి అయినదికాదు

(c) ప్రకటన 1 సరి అయినది కాదు ,ప్రకటన 2 సరి అయినది

(d) రెండు ప్రకటనలు సరిఅయినవి కావు

Q85. ఈ క్రింది వాటిలో ఏ ప్రకటన సరికానిదో గుర్తించండి?

(a) కియా, బెర్గర్ పెయింట్స్, టెక్స్‌పోర్ట్ పరిశ్రమలు శ్రీ సత్యసాయి జిల్లాలో ప్రధాన పరిశ్రమలు.

(b) నంద్యాల జిల్లాలో బెలుం గుహలు భౌగోళికంగా మరియు చారిత్రాత్మకంగా ముఖ్యమైనవి. శతాబ్దాల క్రితమే జైన, బౌద్ధ సన్యాసులు ఈ గుహలను ఆక్రమించుకున్నట్లు తెలుస్తున్నాయి

(c) a మరియు b రెండు

(d) పై ఏవీ కాదు

Q86. ఈ క్రింది ప్రకటనలను చదవండి?

1) వర్షపాతం చాలా ఎక్కువగా ఉంటుంది, వార్షిక వర్షపాతం సుమారు 854 మిల్లీమీటర్లు (34 అంగుళాలు)

2) అక్టోబర్ నెలలో గరిష్టంగా 197 మిల్లీమీటర్లు (8 అంగుళాలు) వర్షపాతం నమోదవుతుంది.

3) తూర్పు తీరంలో సంభవించే తుఫానుల వల్ల ఇది ఎక్కువగా ప్రభావితమవుతుంది.

ఈ క్రింది వానిలో సరైన కోడ్‌ని గుర్తించండి

(a) 1,2

(b) 1,2,3

(c) 2,3

(d) పై పేవి కావు

Q87. ఈ క్రింది వాటిలో ఏ జిల్లాలలో కృష్ణా నది తూర్పు వైపు ప్రవహిస్తుంది అలాగే ఏ జిల్లాకు సరిహద్దుగా పనిచేస్తుంది?

(a) పల్నాడు జిల్లా మరియు గుంటూరు జిల్లా

(b) తూర్పు గోదావరి మరియు పశ్చిమ గోదావరి

(c) కృష్ణా, గుంటూరు మరియు పల్నాడు జిల్లాలు

(d) పై వేవీ కాదు

Q88.ఈ క్రింది ప్రకటనలను చదవండి?

ప్రకటన 1:– తుఫానుల వలన వచ్చే వర్షపాతమును సంవహన వర్షపాతం అని అంటారు

ప్రకటన2 :-కోస్తా తీరంలో పగటి పూట కొంత చల్లగా రాత్రి పూట కొంచం వేడిగా ఉంటుంది.

ఈ క్రింది వానిలో సరి అయిన ప్రకటనను గుర్తించండి?

(a) రెండు ప్రకటనలు సరి అయినవి

(b) ప్రకటన 1 సరి అయినది,ప్రకటన 2 సరి కాదు

(c) ప్రకటన 1 సరికాదు,ప్రకటన 2 సరిఅయినది

(d) రెండు ప్రకటనలు సరి కావు

Q89.ఈ క్రింది ప్రకటనలను చదవండి?

ప్రకటన 1:–రాయలసీమ ప్రాంతంలో పగటి పూట అతి వేడిగా రాత్రి పుట అతి చల్లగా ఉంటుంది

ప్రకటన2 :-రాయలసీమ ప్రాంతం ఖండాంతర శీతోష్ణస్థితిని కలిగి ఉంటుంది

ఈ క్రింది వానిలో సరి అయిన ప్రకటనను గుర్తించండి?

(a) రెండు ప్రకటనలు సరి అయినవి

(b) ప్రకటన 1 సరి అయినది,ప్రకటన 2 సరి కాదు

(c) ప్రకటన 1 సరికాదు,ప్రకటన 2 సరిఅయినది

(d) రెండు ప్రకటనలు సరి కావు

Q90.ఈ క్రింది ప్రకటనలను చదవండి?

ప్రకటన 1:–క్యూములోనింబస్ మేఘాల వలన కురిసే వర్షపాతమును సంవాహన వర్షపాతం అని అంటారు

ప్రకటన2 :- మన రాష్ట్రంలో ఏరువాక సమయంలో కురిసే వర్షపాతం మామిడి పంటకు ఉపయోగపడుతుంది

ఈ క్రింది వానిలో సరి అయిన ప్రకటనను గుర్తించండి?

(a) రెండు ప్రకటనలు సరి అయినవి

(b) ప్రకటన 1 సరి అయినది,ప్రకటన 2 సరి కాదు

(c) ప్రకటన 1 సరికాదు,ప్రకటన 2 సరిఅయినది

(d) రెండు ప్రకటనలు సరి కావు

Q91. కింది వ్యాఖ్యలను పరిగణించండి :

(1) దక్షిణ భారతదేశంలో గల 5 రాష్ట్రాలలో ఆంధ్ర, తెలంగాణ, తమిళనాడు, కర్ణాటక, కేరళలలో ద్రావిడ భాషలైన తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం మాట్లాడతారు.

(2) ద్రావిడ భాషలు మాట్లాడే ప్రజలు - 25%, ఇండో-ఆర్యన్ భాషలు మాట్లాడే ప్రజలు - 70%

(3) భారతీయ సమాజంలో తమిళ భాష 2004లోను, తెలుగు, కన్నడ భాషలు 2008లోను, మలయాళం 2013లోను, ఒరియా భాష 2014లోను సాంప్రదాయ భాషలు హోదాను పొందినవి.

(4) హిందీ అధికార భాష అయినప్పటికి అది జాతీయ భాష కాదు. భారత రాజ్యాంగం ఏ భాషకు రాజ్యాంగ హోదా ఇవ్వలేదు.

పై వ్యాఖ్యలలో ఏవి సరైనవి ?

(a) 1,2,3,4

(b) 2,3

(c) 3,4

(d) పై అన్ని సరికావు

Q92. ఈ క్రింది వానిలో ఉమ్మడి కుటుంబం లక్షణాలను తెలుపండి.

(1) ఉమ్మడి కుటుంబంలో వివిధ తరాలకు చెందిన వారు ఒకే చోట నివసిస్తారు.

(2) ఉమ్మడి కుటుంబంలో స్త్రీలు వంటపనిలో, గృహసంబంధమైన పనులలో నిమగ్నమవుతారు. పురుషులు పొలం పనులు చేసుకుంటారు. పురుషులకు వడ్డించిన తరువాత స్త్రీలు భోజనం చేస్తారు. ఒకే చోట వండి అవసరమైతే ఆహార పదార్థాలను తీసుకువెళ్తారు.

(3) ఉమ్మడి కుటుంబం అంతా పండుగలలో వేరు వేరు చోట్ల చేరి దైవారాధన చేస్తారు. కానీ దేవుని గది ఉమ్మడిగా ఉంటుంది. ఉమ్మడి కుటుంబంలో దేవుళ్ళను కులదేవతలుగా పిలుస్తారు.

(4) ఉమ్మడి ఆస్థి, స్థిర - చర ఆస్థులు ఉమ్మడిగా ఉంటాయి. వీటిని అందరూ ఉపయోగిస్తారు.

పై వ్యాఖ్యలలో ఏవి సరైనవి ?

(a) 1, 2, 3, 4

(b) 1,2,4

(c) 2,3,4

(d) పైవన్నియు సరికావు

Q93. ఈ క్రింది వానిలో వివాహ నియమాలు (Rules of Marriage) చదవండి :

1. కింది వర్ణంలో పురుషులు పై వర్ణంలో స్త్రీని వివాహం చేసుకోవటం. దీనిని అప్పటి సమాజం వ్యతిరేకించినప్పటికీ ప్రతిలోమ వివాహాలు అనులోమ వివాహం జరిగాయి.

2. ప్రతిలోమ వివాహాలు ఉన్నత వర్ణంలోని పురుషుడు కింది వర్ణంలో స్త్రీని వివాహం చేసుకోవటం. దీనిని మనుస్మృతులలో అంగీకరించలేదు.

3. అంతర్వివాహ నియమం తమ సమూహం నుండి కాకుండా బయటి వర్ణం, జాతి, కులం, గోత్రం వారిని వివాహం చేసుకోవటం.

4. బహిర్వివాహ నియమం తమ గోత్రం, కులం, వర్ణం, జాతి వారిని వివాహం చేసుకోవటం. బంధువర్గంలో కొందరినే వివాహం చేసుకోవటానికి గల అధికారాన్ని కలిగి ఉండే వివాహాలు.

ఈ క్రింది వానిలో సరి అయిన వాక్యాలను గుర్తించండి?

(a) 1,2,3

(b) 3,4,2

(c) పైవన్నియు సరికావు

(d) 1,2,3,4

Q94. కింది వ్యాఖ్యలను పరిగణించండి

1. ఒకరిని ఒకరు పరిహాసించుకోవటం, చిన్న చిన్న వస్తువులు నష్టపరచటం వంటివి జరుగుతు ఉంటాయి.

2. సిగ్మండ్ ఫ్రాయిడ్, జేమ్స్ ఫ్రేజర్ అనే శాస్త్రవేత్తలు అగమ్యగమన సంబంధాలు ఏర్పడకుండా ఉండేందుకు ఇటువంటి పద్ధతి అమలు జరుపుతారని అభిప్రాయం వెలిబుచ్చారు. అగమ్యగమనం ఏర్పడకుండా ఈ పద్ధతి ఆచరించారు.

3. ఇద్దరు బంధువులు నేరుగా మాట్లాడుకోకుండా మరోవ్యక్తి ద్వారాగానీ, సంకేత అక్షరాలతోగానీ మాట్లాడడమే సంకేత బోధన. పిలిచేటప్పుడు, ప్రస్తావించేటప్పుడు కూడా సంకేతాలనే ఉపయోగిస్తారు.

4. బంధుత్వంలో ఒక వర్గం వారికి అధిక ప్రాధాన్యత, మరొక వర్గం వారికి తక్కువ ప్రాధాన్యత ఉండటాన్నే మన్నన అంటారు

పై వ్యాఖ్యలలో ఏవి సరైనవి ?

(a) పై వన్నియు సరైనవే

(b) పై వన్నియు సరికావు

(c) 1,3,4

(d) 2,3

Q95. ఈ క్రింది వానిలో కులం యొక్క లక్షణాలు గురించి తెలుపండి

1. కులం అనునది సమాజం నందు గల సాంప్రదాయ విభజన. కులం అనునది క్రమశ్రేణి విభజన. ప్రతి కులానికి వృత్తిపరంగా, తమ ఆహార నియమాలలో తమదైన హద్దులు ఉంటాయి.

2. కుల సభ్యుల యొక్క వ్యక్తిగత వివాదాలు అనునవి కుల పంచాయితీల ద్వారా మాత్రమే పరిష్కరించబడతాయి.

3. ప్రతి కులానికి ఒక ఆశ్రిత కులం ఉంటుంది, ప్రత్యేక సంస్కృతి ఉంటుంది.

4. కులం తీసివేయలేనిది, మార్చివేయలేనిది, పంపిణీచేయలేనిది, కులంని కులమే పరిపాలించుకుంటుంది.

పై వ్యాఖ్యలలో ఏవి సరైనవి ?

(a) పై వన్నియు సరికావు

(b) 2, 3, 4

(c) 1, 2, 4

(d) పై వన్నియు సరైనవి

Q96. ఈ క్రింది ప్రకటనలను చదవండి?

ప్రకటన 1: క్లాస్-2 గిరిజనులు పూర్తిస్థాయిలో నాగరికతకు గురై తమ సంస్కృతిని పరిరక్షించుకుంటున్న గిరిజనులు ఉదా: సుగాలిలు లేదా బంజారులు

ప్రకటన 2: క్లాస్-1 గిరిజనులు నాగరిక సముదాయాలతో సంబంధాన్ని కలిగి ఉండి కొద్దికొద్దిగా మార్పుకు గురవుతున్నవారు. ఉదా: కోయలు

ఈ క్రింది వానిలో సరి అయిన ప్రకటనను గుర్తించండి?

(a) రెండు ప్రకటనలు సరి అయినవి

(b) ప్రకటన 1 సరి అయినది,ప్రకటన 2 సరి కాదు

(c) ప్రకటన 1 సరికాదు,ప్రకటన 2 సరిఅయినది

(d) రెండు ప్రకటనలు సరి కావు

Q97. కింది వ్యాఖ్యలను పరిగణించండి.

1. ఆంత్రోపోమెట్రీ (గ్రీకు ఆంత్రోపోస్ నుండి, హ్యూమన్ మరియు 'మెజర్) మనిషి యొక్క కొలతను సూచిస్తుంది.

2. మానవ భౌతిక వైవిధ్యాన్ని అర్థం చేసుకునే ఉద్దేశ్యం, పాలియో ఆంత్రోపాలజీ మరియు వివిధ అంశాలలో భౌతిక మరియు జాతి మరియు మానసిక లక్షణాలతో పరస్పర సంబంధం కలిగి ఉండటానికి ప్రయత్నిస్తుంది.

3. గిరిజనులలో బ్లూ స్పాట్ అని కూడా పిలువబడే దానిని మంగోలియన్ స్పాట్ అని అంటారు

4. అత్యంత సాధారణ రంగు నీలం, అయితే అవి నీలం-బూడిద, నీలం-నలుపు లేదా గోధుమ రంగులో ఉంటాయి.

పై ప్రకటనలలో ఏవి సరైనవి ?

(a) 1, 2, 3, 4

(b) 1, 3, 4

(c) 2,4 మాత్రమే

(d) పై వన్నియు సరికావు

Q98. ఈ క్రింది వానిలో జైనమతం గురించి తెలుపండి.

1. జైనమత గురువులను తీర్థంకరులు అంటారు. తీర్థంకరులు అనగా జీవితం అనే అగాధంను దాటడానికి వారధి కట్టినవారు అని అర్థం.

2. మొత్తం 24 తీర్థంకరులలో 23వ వాడు - వృషభనాథుడు, 24వ వాడు - పార్శ్వనాథుడు మరియు 1వ వాడు - మహావీరుడు. ఋగ్వేదం నారాయణుని యొక్క అవతారమే వృషభనాథుడు అని పేర్కొంది.

3. పార్శ్వనాథుని కాలం వరకు కూడా జైన మతంలో నిర్గ్రంథులు అనగా ప్రాపంచిక సుఖాలను త్యజించిన వారిగా పిలిచేవారు.

4. విపరీతమైన అహింసను పాటించాలి, ఏ దేవుడైనా తీర్థంకరుల తర్వాతనే, పునర్జన్మలు & కర్మలు కలవు అలాగే కులవ్యవస్థకు ఈ మతం నందు చోటులేదు.

పై ప్రకటనలలో ఏవి సరైనవి ?

(a) 1, 2, 3, 4

(b) 1, 3, 4

(c) 2,4 మాత్రమే

(d) పైవన్ని యు సరికావు

Q99. క్రింది వాక్యాలను పరిగణించండి.

1. స్త్రీ, ప్రకృతిలో ఒక హీనమైన జీవిగా చూపబడి పురుషుని ఆజ్ఞలను శిరసావహించే వ్యక్తిగా, అతనికి సేవలు అందించటానికి మాత్రమే జన్మించినట్లు చిత్రించారు.

2. హిందూ లేదా ముస్లిం స్త్రీ కంటే క్రైస్తవ స్త్రీకి నేడు ఎక్కువ స్వేచ్ఛ, ఉన్నత సామాజిక స్థాయి ఉన్నట్లు మనం గమనించవచ్చు. వివాహసమయంలో స్త్రీ అనుమతి తప్పనిసరి.

3. క్రైస్తవ కుటుంబ సభ్యులకు లోంగి ఉండి, వారి ఆధీనంలో పని చేయవలెను ఆంక్షలు కలవు.

4. తొలి క్రైస్తవ ఫాదరీలు స్త్రీ పట్ల కొంత వివక్షత చూపించారు. ఆమెను అజ్ఞానిగా, ఒక పరిచారికగా చిన్నచూపు చూశారు. ప్రపంచం పాపపంకిలమవడానికి బాధ్యతంతా ఆమెదే అని నిందించారు.

క్రింది వానిలో సరైన వాక్యాన్ని గుర్తించండి.

(a) 1, 2, 3,4

(b) 1, 2,4

(c) 2, 3, 4

(d) పై వన్ని యు సరైనవికావు.

Q100. ఈ క్రింది ప్రకటనలను చదవండి?

ప్రకటన 1: సమాజంలోని కొందరు మిగతావారితో పోల్చితే ఎక్కువ శక్తియుక్తులను, సామర్థ్యాలను కలిగి ఉంటారు. ఈ సామర్థ్యాలు ఆర్థిక, విద్య, సాంస్కృతిక, రాజకీయపరమైనవి కావచ్చు. దీనివల్ల సమాజంలో అసమానతలు నెలకొనును.

ప్రకటన 2: సామాజిక సమస్యలకు ప్రధాన కారణం అసమానతలు. సమానత్వం అనేది సమాంతర రేఖపై గీసిన విభాజ్యం అయితే అసమానత్వం అనేది నిలువురేఖపై గీసిన విభాజ్యము.

ఈ క్రింది వానిలో సరి అయిన ప్రకటనను గుర్తించండి?

(a) రెండు ప్రకటనలు సరి అయినవి

(b) ప్రకటన 1 సరి అయినది, ప్రకటన 2 సరి కాదు

(c) ప్రకటన 1 సరికాదు, ప్రకటన 2 సరిఅయినది

(d) రెండు ప్రకటనలు సరి కావు

Q101. ఈ క్రింది ప్రకటనలను చదవండి?

ప్రకటన 1: కులాల ప్రాతిపదికన అసెంబ్లీలో కేంద్ర సమితులలో ప్రాతినిధ్యం కల్పించాలని ప్రభుత్వాన్ని కోరినది - ఛత్రపతి సాహు. బ్రాహ్మణ ద్వేషంతో 1946, 57లలో ఏర్పడిన రాజకీయ పార్టీ - ద్రవిడ - మున్నెట్ర కజగం.

ప్రకటన 2: స్థానిక స్వపరిపాలనా సంస్కరణలు ప్రవేశపెట్టినది - లార్డ్ రిప్పన్. స్థానిక పంచాయితీలలో ఎన్నికలు ప్రవేశించాయి.

ఈ క్రింది వానిలో సరి అయిన ప్రకటనను గుర్తించండి?

(a) రెండు ప్రకటనలు సరి అయినవి

(b) ప్రకటన 1 సరి అయినది, ప్రకటన 2 సరి కాదు

(c) ప్రకటన 1 సరికాదు, ప్రకటన 2 సరిఅయినది

(d) రెండు ప్రకటనలు సరి కావు

Q102. ఈ క్రింది వాక్యాలను పరిగణించండి.

1. ఒక మతానికి సంబంధించిన వారు తమ మతం యొక్క సంక్షేమానికి, అభివృద్ధికి కార్యక్రమాలు చేపట్టి వారి అభివృద్ధికి కృషి చేయటం పురోగమన మతతత్వం అని అంటారు.

2. వివిధ గిరిజన సమూహాలు లేదా ఇతర సమూహాలకు చెందిన వ్యక్తులు ఒక ప్రాబల్య మతంలో విలీనమయ్యే ప్రక్రియను సంక్షేమ పూరిత మతతత్వం అంటారు.

3. ఒక మత సమూహం తమ మతానికి సంస్కృతికి సంబంధించిన ప్రత్యేకతను చాటుకోవడాన్ని, మరియు ప్రత్యేక రాష్ట్రాన్ని కోరుకోవడం వేర్పాటువాద మతతత్వం అంటారు.

ఈ క్రింది వాక్యాలలో ఏవి సరి అయినవి

(a) పైవన్నియు సరైనవి.

(b) 1, 2,

(c) 3, 4

(d) పైవన్నియు సరికావు

Q103. ఈ క్రింది వానిలో ప్రాంతీయతత్వానికి దారితీసే అంశాలు.

1. భారత రాజకీయాలలో ప్రాంతీయవాదాన్ని వ్యవస్థకు వ్యతిరేకమైనదిగా, అభివృద్ధి చెందిన, సమగ్ర రాజకీయ వ్యవస్థ యొక్క మౌళిక అభిరుచులకు వ్యతిరేకమైనదిగా పరిగణిస్తారు.

2. సాంస్కృతిక వైవిధ్యం వల్ల సువిశాల భారతదేశంలో మతభిన్నత్వం, భాషాభిన్నత్వం, కులభిన్నత్వం, ఆహారపు అలవాట్లు, ఆచారాలు, సాంప్రదాయాలు, కట్టుబాట్లు, జానపదరీతులలో భిన్నత్వం ఉన్నదని గతంలో చదువుకున్నాము. ఈ సాంస్కృతిక భిన్నత్వం ప్రాంతీయతత్వానికి దారితీయదు.

3. బ్రిటీష్ వారు అన్ని ప్రాంతాలను విభజించడం ద్వారా మనపై ఆధిపత్యం సాధించడానికి కృషిచేసారు. అందులో భాగంగా ప్రాంతీయతత్వాన్ని కూడా రెచ్చగొట్టారు.

4. వెనుకబడిన రాష్ట్రాలలో తక్కువ అవస్థాపనా సౌకర్యాలు ఉండటం.

ఈ క్రింది వాక్యాలలో ఏవి సరి అయినవి

(a) పై వన్నియు సరైనవి.

(b) 1, 3, 4

(c) 2, 3, 4

(d) పై వన్నియు సరికావు

Q104. ఈ క్రింది వానిలో మహిళలపై హింస - ప్రభుత్వ తీసుకున్న చర్యలు ఏమిటి?

1. వరకట్న నిషేధ చట్టం (Dowry Prohibition Act - 1961) భారతదేశమంతా 1961 జూలై 1 నుండి అమలులోకి వచ్చింది.

2 The Medical Termination of Pregnancy Act (MTP) – 1971 ఆరోగ్య కారణంగా జీవితానికి ప్రమాదం ఏర్పడినప్పుడు, మంచి సంతానం పొందడానికి వికలాంగులు పుట్టకుండా నివారించడానికి, బలవంతంగా చెరిచినందు వల్ల గర్భం ధరించినపుడు చట్టరీత్యా గర్భాన్ని తొలగించుకోవడానికి అవకాశం ఉన్నది.

3. గర్భస్థ పూర్వ మరియు గర్భస్థ పిండ ప్రక్రియ (లింగ ఎంపిక నిషేధ) చట్టం – 1994 నియమాలు 1996 లో అమలులోకి వచ్చినవి.

4. 'అమ్నియోసెంటాసిస్'ను జన్యుపరమైన వ్యాధులను (డౌన్స్ సిండ్రోమ్) నిర్ధారించడానికి మొదటగా ఉపయోగించినది - AIIMS (1975)

ఈ క్రింది వాక్యాలలో ఏవి సరి అయినవి

(a) 1, 2, 3, 4

(b) 1 మాత్రమే

(c) 2 మాత్రమే

(d) పై వన్నీ సరైనవి కావు.

Q105.ఈ క్రింది వానిలో  బాలకార్మికతకు గల కారణాలు ఏమిటి?

1. పేదరికం భారతదేశంలో ప్రతి ఐదుగురిలో ఒకరు పేదరికపు రేఖకు దిగువన జీవిస్తున్నారు. కొంతమంది విషయంలో వీరు కుటుంబంను పోషించటంలో ప్రధాన పాత్ర పోషిస్తున్నారు.

2. స్కూలు సదుపాయాలు లేకపోవటం - వసతుల కొరత వలన స్కూళ్ళలో డ్రాక్అవుట్ల శాతం పెరిగింది.

3. సామాజిక, ఆర్థిక కారణాలు కొన్ని మతాలలో జనాభా సమస్య ఎక్కువగా ఉండటం (ముస్లింలు), నిరుద్యోగ సమస్య, చిన్నపిల్లల ద్వారా వచ్చిన ఆదాయం కుటుంబాదాయానికి తోడవుతుందన్న భావన వలన బాలకార్మిక వ్యవస్థ ప్రోత్సహించబడింది.

4. కొన్నిరకాల పరిశ్రమలలో పెద్ద వారు కంటే చురుగ్గా చిన్న పిల్లలు పని చేస్తారన్న భావన వలన బాల కార్మిక వ్యవస్థ ప్రోత్సహించబడుతోంది.

ఈ క్రింది వాక్యాలలో ఏవి సరి అయినవి

(a) 1, 2, 3, 4

(b) 1,3, 4

(c) 1, 2, 3

(d) పై వన్నీ సరైనవి కావు.

Q106. ఈ క్రింది వాటిని జతపరచండి.

| లిస్ట్ - I అధికరణ | లిస్ట్ - II అంశం |
|---|---|
| 1. ఆర్టికల్ 15(3) | A. బాలబాలికలను అమ్మడం, కొనడం నేరం. |
| 2. ఆర్టికల్ 21(ఎ) | B. మహిళలు, బాలల సంక్షేమం కొరకు |
| 3. ఆర్టికల్ 23(1) | C. ఉచిత నిర్బంధ విద్య అనేది ప్రభుత్వ బాధ్యత |
| 4. ఆర్టికల్ 24 | D. శ్రమ దుర్వినియోగం కాకుండా చూడటం ప్రభుత్వ బాధ్యత |
| 5. ఆర్టికల్ 39(ఇ) | E. పిల్లలను ప్రమాదకర పనులలో పెట్టుకోవడం నేరం. |

ఈ క్రింది వాటిలో సరి అయినది గుర్తించండి.

(a) 1-A 2-B 3-C 4-D 5-E

(b) 1-B 2-C 3-A 4-E 5-D

(c) 1- E 2-D 3-B 4-A 5-C

(d) 1-C 2-E 3-D 4-B 5-A

Q107. ఈ క్రింది వానిలో యువతలో అశాంతికి గల కారణాలు ఏమిటి?

1. నిరుద్యోగం, విద్యావ్యవస్థ, రాజకీయ అవినీతి, పరిపాలన విధానం , విలువ వ్యత్యాసాలు, అధికారం లేదా ప్రభుత్వానికి వ్యతిరేకంగా యువత నిరసనలు చేయడానికి దారితీసే అనేక సమస్యలలో కొన్ని.

2. 16-21 వయస్సు చాలా ముఖ్యమైనది, ఎందుకంటే ఇది ఒక వ్యక్తి అనుభవాన్ని సేకరించి తగిన నిర్ణయాలు తీసుకోవడానికి మార్గం సుగమం చేస్తుంది.

3. ప్రస్తుతం ఉన్న రాజకీయ మరియు సామాజిక వ్యవస్థపై యువతకు బలమైన ధిక్కారం ఉంది. కాబట్టి, వారు ఎల్లప్పుడూ ఉన్న వ్యవస్థను ఖండించడానికి సిద్ధంగా ఉన్నారు.

4. చదివిన విద్యయువతకు ఆర్థికంగా స్వయం సమృద్ధిగల ఉద్యోగాలను అందించదు. అంతేకాకుండా యువత ఉపాధి అవసరాలను తీర్చడంలో ప్రభుత్వం విఫలమవుతోంది.

ఈ క్రింది వాక్యాలలో ఏవి సరి అయినవి

(a) పై వన్నియు సరికావు

(b) 1, 3, 4

(c) 1, 2, 3

(d) పై వన్నియు సరైనవి.

Q108. ఈ క్రింది ప్రకటనలను చదవండి?

ప్రకటన 1: విద్యార్థుల ఆందోళనలు 2రకాలుగా వర్గీకరించారు. కళాశాల/విశ్వవిద్యాలయ స్థాయిలో మరియు జాతీయస్థాయిలో సమస్యలను కలిగి ఉంటుంది.

ప్రకటన 2: వారు నిర్దిష్ట సంవత్సరానికి పరీక్షలను వాయిదా వేయాలని పోరాడుతారు కానీ పరీక్షా విధానాన్ని పునర్నిర్మించాలని వారు ఉద్యమించరు.

ఈ క్రింది వానిలో సరి అయిన ప్రకటనను గుర్తించండి?

(a) రెండు ప్రకటనలు సరి అయినవి

(b) ప్రకటన 1 సరి అయినది, ప్రకటన 2 సరి కాదు

(c) ప్రకటన 1 సరికాదు, ప్రకటన 2 సరిఅయినది

(d) రెండు ప్రకటనలు సరి కావు

Q109. కింది వ్యాఖ్యలను పరిగణించండి

1. ద్విపార్శ్వ మేనరికం తల్లి సోదరుని కుమార్తెను కానీ, తండ్రి సోదరి కుమార్తెను కానీ వివాహం చేసుకోవటం. ఉదా : మేనత్త కూతురు, మేనమామ కూతురు.

2. సహపార్శ్వ మేనరిక వివాహం అనగా ఒక వ్యక్తి తన తండ్రి సోదరుడి సంతానాన్ని కానీ, తల్లి సోదరి సంతానాన్ని కాని వివాహం చేసుకోవలసి ఉంటుంది. ఇది ముస్లిం వివాహంలో కనిపిస్తుంది.

3. సమాంతర మేనరికం ఒక వ్యక్తి తన తండ్రి సోదరిని కానీ, లేదా తన తల్లి సోదరుడిని కానీ వివాహం చేసుకోవటం.

4. సమాంతర మేనరికం ఇది రెండు రకాలు మాతృవంశీయ మేనరికం (Matriarchal cross cousin marriage) అనగా తన తల్లి సోదరుడిని వివాహం చేసుకోవటం (మేనమామను), పితృవంశీయ మేనరికం (Patriarchal cross cousin marriage) అనగా తన తండ్రి సోదరిని వివాహం చేసుకోవటం (మేనత్తను)

పై వ్యాఖ్యలలో ఏవి సరైనవి ?

(a) పైవన్నియు సరైనవే

(b) 2,3

(c) 1,4

(d) పైవేవీ సరికావు

Q110. సమాజ శాస్త్రవేత్తలు బంధుత్వ విధానాలను గుర్తించండి.

1. దత్తత ద్వారా బంధుత్వం వివాహం ద్వారా ఏర్పడే బంధుత్వంను వైవాహిక బంధుత్వం అని పిలుస్తారు.

2. వైవాహిక బంధుత్వం ఒకే రక్త సంబంధం కలిగిన వ్యక్తుల మధ్య ఉండే బంధుత్వాన్ని ఏకరక్త బంధుత్వంగా పిలుస్తారు.

3. ఏకరక్త బంధుత్వం నీలగిరిలో తోడాలు బహుభర్తృత్వం పాటిస్తారు. పుట్టిన బిడ్డకు తండ్రి ఎవరో నిర్ధారించేందుకు వారు ధనుర్బాణోత్సవం నిర్వహిస్తారు.

4. ఒకే తల్లి పిల్లలు అయినప్పటికీ దత్తత ద్వారా బంధుత్వం కలిగితే వారిని ఏకరక్త బంధువులు అని పిలవచ్చు.

పై వ్యాఖ్యలలో ఏవి సరైనవి ?

(a) 1, 2, 3, 4

(b) 2, 4

(c) 1, 3

(d) పై వేవీ సరికావు

Q111. ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్డు కులాల సంక్షేమం గురించి తెలుపండి.

1. రాష్ట్రంలోని ఎస్. సి జనాభాలో 7.68% గ్రామీణ ప్రాంతాలలో నివసిస్తున్నారు.

2. జిల్లాలోని మొత్తం జనాభాలో ఎస్.సి జనాభా శాతం అతి తక్కువగా ఉన్న జిల్లా విశాఖపట్నం ఈ జిల్లా జనాభాలో ఎస్.సిల శాతం 79.98%

3. ప్రకాశం జిల్లా జనాభాలో అత్యధికంగా ఎస్.సి జనాభా 3.19% ఉంది.

4. ఎస్.సిలలో అక్షరాస్యత రేటు అతి తక్కువగా ఉన్న జిల్లా కర్నూల్.

ఈ క్రింది వాక్యాలలో ఏవి సరి అయినవి

(a) పైవన్నియు సరైనవి.

(b) 4 మాత్రమే

(c)1, 2, 3

(d) పైవన్నియు సరికావు

Q112. ఈ క్రింది వానిలో జాతీయ షెడ్యూల్డ్ కులాల ఆర్థికాభివృద్ధి సంస్థ

1. వృత్తులలోని స్థాయిలను, హోదాలను, స్వభావమును బట్టి ఎక్కువ, తక్కువ కులాలుగా భారతీయ ప్రభుత్వం విభజించబడింది.

2. బడుగు, బలహీన వర్గాలను రాజ్యాంగంలోని షెడ్యూల్లో చేర్చి వారికి ప్రత్యేకహోదా కల్పించడం జరిగింది.

3. వీరినే షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలుగా పిలుస్తారు. వీరిని దళితులు అని కూడా పిలుస్తారు.

4. షెడ్యూల్డ్ కులస్థులను "హరిజనులు" అని నామకరణం చేసినది మహాత్మగాంధీ

ఈ క్రింది వాక్యాలలో ఏవి సరికానివి

(a) పైవన్నియు సరైనవి.

(b) 1 మాత్రమే

(c) 3,2, 4

(d) పైవన్నియు సరికావు

Q113. జాతీయ గిరిజన విధానం లక్ష్యాలు గురించి తెలుపండి.

1. షెడ్యూల్డ్ సంప్రదాయాలను, హక్కులను, వారికి కల్పించబడుతున్న మినహాయింపులను వ్యతిరేకించటం.

2. రాజకీయ రంగంలో అన్ని స్థాయిలలో షెడ్యూల్డ్ తెగలు క్రియాశీల పాత్ర పోషించడానికి వీలులేని రాజకీయ హక్కులను సంరక్షించడం.

3. క్రీడల్లో అన్ని స్థాయిలలో షెడ్యూల్డ్ తెగలు పాల్గొనకుండా చేయటం.

4. గిరిజన హస్తకళలు, సంస్కృతి మరియు ఇతర ఉత్పత్తులను అభివృద్ధి పరచడం, తగిన ప్రాచుర్యం కల్పించడం.

ఈ క్రింది వాక్యాలలో ఏవి సరి అయినవి

(a) పై వన్నియు సరైనవి.

(b) 1, 2, 3

(c) 4 మాత్రమే

(d) పై వన్నియు సరికావు

Q114. ఈ క్రింది వానిలో మండల్ కమిషన్ (ఒక వెనుకబడిన తరగతుల కమిషన్) దేనికి సంబందించినది?

1. మొరార్జీ దేశాయ్ ప్రభుత్వం 1978వ సం||లో బీపీ మండల్ అధ్యక్షతన కమిషన్ను ఏర్పాటు చేసింది.

2. జాతీయ వెనుకబడిన తరగతుల ఆర్థిక అభివృద్ధి సంస్థ 1992లో ఏర్పాటైనది.

3. జాతీయ వెనుకబడిన తరగతుల కమిషన్ 1993 చట్టం 1993, ఏప్రిల్ 2 నుండి అమలు చేయబడింది.

ఈ క్రింది వాక్యాలలో ఏవి సరి అయినవి

(a) పై వన్నియు సరైనవి.

(b) 1, 2

(c) 2, 3

(d) పై వన్నియు సరికావు

Q115. ఈ క్రింది వాక్యాలను పరిగణించండి.

1. అధికరణ 29 లో అన్ని మతపరమైన, భాషాపరమైన మైనారిటీలకు తమ సొంత విద్యాసంస్థలను స్థాపించుకొని, వాటిని నిర్వహించుకునే హక్కు ఉంది.

2. అధికరణ 29 లో ప్రభుత్వ విద్యాసంస్థలకు గ్రాంట్లను మంజూరు చేసేటప్పుడు కొన్ని విద్యాసంస్థలు మతపరమైన, భాషాపరమైన మైనారిటీ యాజమాన్యం నిర్వహణలో ఉన్న కారణంగా ఆ సంస్థల పట్ల వివక్ష ప్రదర్శించరాదు.

3. అధికరణ 29 లో పౌరుల్లో విశిష్టమైన భాష, సొంత లిపి లేదా సంస్కృతి కలిగిన వర్గానికి దాన్ని కాపాడుకునే ప్రాథమిక హక్కు ఉంది.

4. అధికరణ 30 లో ప్రభుత్వం నిర్వహించే లేదా ప్రభుత్వం సహాయంతో నిర్వహించే విద్యాసంస్థలలో కుల, మత, జాతి, భాషాపరమైన కారణాలతో ఏ వ్యక్తికి ప్రవేశాన్ని నిరాకరించకూడదు.

ఈ క్రింది వాక్యాలలో ఏవి సరి అయినవి

(a) పై వన్నియు సరైనవి.

(b) 1, 2, 3

(c) 3 మాత్రమే

(d) పై వన్నియు సరికావు

Q116. ఈ క్రింది వానిలో సమీకృత శిశు వికాస సేవలు ఏమిటో గుర్తించండి?

1. 0 నుండి 6 సంవత్సరాల మధ్య వయసున్న పిల్లలు, గర్భిణీ మరియు బాలింత స్త్రీలకు అనుబంధ పౌష్టికాహార కార్యక్రమం.

2. రాష్ట్రంలో మొత్తం 2000 ప్రధాన ఆరోగ్య & పౌష్టికాహార కేంద్రాలు ఉన్నాయి.

3. అంగన్వాడీ కేంద్రాలు గ్రామీణ ప్రాంతాలలో 300 పట్టణ ప్రాంతాలలో 250 గిరిజన ప్రాంతాలలో ఉన్నాయి.

4. మానసిక, భౌతిక మరియు సామాజిక వికాసానికి కేంద్ర ప్రభుత్వ ప్రయోజకత్వంలో అమలు చేస్తున్న ఏకైక అతిపెద్ద కార్యక్రమం సమీకృత శిశు వికాస సేవల పథకం (ICDS Scheme).

ఈ క్రింది వాక్యాలలో ఏవి సరి అయినవి

(a) పై వన్నియు సరైనవి.

(b) పై వన్నియు సరికావు

(c) 1, 2, 3

(d) 1, 4

Q117. ఈ క్రింది వాక్యాలను పరిగణించండి.

1. బాల కార్మికుల పట్ల జాతీయ విధానం 1997 లో రూపొందించబడింది.

2. బాలకార్మికులను విముక్తి చేసి వారిని అభివృద్ధి చేసే కార్యక్రమాల పట్ల శ్రద్ధ వహించడం

3. దీని ప్రకారం 1988లో పనిచేసే పిల్లల కోసం జాతీయ బాలకార్మిక ప్రాజెక్ట్ ప్రారంభించబడింది

4. బాలకార్మికులు పెద్ద సంఖ్యలో కేంద్రీకృతమై ఉన్న ప్రాంతాల్లో వీరి సంక్షేమం కొరకు ప్రాజెక్టు ఆధారిత కార్యాచరణ చేపట్టడం.

ఈ క్రింది వాక్యాలలో ఏవి సరి అయినవి

(a) పై వన్నియు సరైనవి.

(b) 2, 3, 4

(c) 1, 4

(d) పై వన్నియు సరికావు

Q118.ఈ క్రింది వానిలో వికలాంగుల సాధారణ సమస్యలు గురించి తెలుపండి?

1. రవాణా సంబంధ సమస్యలు- రోడ్డు సిగ్నల్స్, ఆడియో విజువల్ ప్రకటనలను వీరు చూడలేరు, వినలేరు. వీరి కోసం ప్రత్యేక రవాణాను ఇంకా పూర్తిస్థాయిలో ప్రారంభించలేదు.

2. సమాచారాన్ని చూడలేకపోవడం, వినలేకపోవడం మరియు చెప్పలేకపోవడం ప్రధాన సమస్యలుగా నిలిచాయి.

3. భారతదేశం వంటి అభివృద్ధి చెందుతున్న దేశాల్లో వీరికి ప్రత్యేకమైన శౌచాలయాలు, లిఫ్టు పూర్తిస్థాయిలో లేవు.

4. అంతర్జాతీయ ప్రమాణాలు కలిగినచోట్ల మాత్రమే వికాలాంగుల కొరకు ప్రత్యేకమైన నిర్మాణవసతులు ఏర్పాటు చేస్తారు.

ఈ క్రింది వాక్యాలలో ఏవి సరి అయినవి

(a) పై వన్నియు సరైనవి.

(b) 1, 2, 3

(c) 1, 4

(d) పై వన్నియు సరికావు

Q119. ఈ క్రింది వాక్యాలను పరిగణించండి.

1. ప్రాథమిక దశలోనే వికలాంగత్వాన్ని గుర్తించి చికిత్స, కౌన్సిలింగ్, సహాయ పరికరాలను అందించడం

2. పునరావాస నిపుణులను వృద్ధిపరచడం

3. అడ్డం లేని వాతావరణాన్ని, పరిస్థితులను కల్పించడం

4. వికలాంగ పింఛను, నిరుద్యోగ భృతి లాంటి మార్గాల ద్వారా సాంఘిక భద్రతను కల్పించడం

ఈ క్రింది వాక్యాలలో ఏవి సరి అయినవి

(a) పై వన్నియు సరైనవి.

(b) 1, 2, 3

(c) 1, 4

(d) పై వన్నియు సరికావు

Q120. ఈ క్రింది ప్రకటనలను చదవండి?

ప్రకటన 1: ప్రభుత్వ పాఠశాలల్లో 1 నుంచి పదో తరగతి వరకు విద్యార్థులందరికీ మూడు జతల యూనిఫారాలు, నోట్బుక్లు, పాఠ్య పుస్తకాలు, ఒక జత బూట్లు, రెండు జతల సాక్సు, బెల్ట్, స్కూల్ బ్యాగ్లను ప్రభుత్వం అందజేస్తుంది.

ప్రకటన 2: రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 39.70 లక్షల మంది విద్యార్థులకు ఈ పథకం ప్రయోజనం చేకూరుస్తుంది

ఈ క్రింది వానిలో సరి అయిన ప్రకటనను గుర్తించండి?


(a) రెండు ప్రకటనలు సరి అయినవి

(b) ప్రకటన 1 సరి అయినది, ప్రకటన 2 సరి కాదు

(c) ప్రకటన 1 సరికాదు, ప్రకటన 2 సరిఅయినది

(d) రెండు ప్రకటనలు సరి కావు

Q121.ఈ క్రింది ఇవ్వబడిన నాలుగు ఎంపికల చిత్రాల నుండి సమస్య చిత్రం యొక్క సరైన నీటి గుర్తు చిత్రాన్ని గుర్తించండి?




(a) C

(b) D

(c) B

(d) A

Q122. ఈ క్రింది ఇచ్చిన పద- జతకి సారూప్యమైన పద-జతని ఎంచుకోండి.

సంక్రాంతి : ఆంధ్రప్రదేశ్

(a) భాంగ్రా: పంజాబ్

(b) క్రిస్మస్ : క్రైస్తవులు

(c) కథక్: ఉత్తర ప్రదేశ్

(d) ఓనం: కేరళ

Q123. ఈ కింది వాటిలో దేనికి  యూనిట్ అనేది లేదు?


(a) స్థానభ్రంశం

(b) సాపేక్ష సాంద్రత

(c) ఒత్తిడి

(d) సాంద్రత

Q124.ఈ క్రింది  ఇచ్చిన బొమ్మను నిర్మించడానికి అవసరమైన సరళ రేఖల కనీస సంఖ్య ఎంత?




(a) 17

(b) 14

(c) 16

(d) 18

Q125.ఈ క్రింది వానిలో భిన్నమైన  దానిని గుర్తింపుము.

(a) 144

(b) 2819

(c) 625

(d) 1225

Q126.ఈ క్రింది వానిలో భిన్నమైన దానిని గుర్తించండి?

(a) BFIK

(b) DHKM

(c) MQTV

(d) PRVX

Q127. A మరియు B ఒక పనిని 40 రోజులలో పూర్తి చేయగలరు, B మరియు C లు 30 రోజులలో పూర్తి చేయగలరు, C మరియు A కలిసి అదే పనిని 24 రోజులలో పూర్తి చేయగలరు. A, B మరియు C ఒక్కొక్కరు ఒక్కో పనిని పూర్తి చేయడానికి ఎన్ని రోజులు పడుతుంది?

(a) 60, 120 మరియు 40

(b) 48, 96 మరియు 32

(c) 32,48 మరియు 96

(d) 40, 120 మరియు 60

Q128. నా ప్రస్తుత వయస్సులో మూడింట రెండు వంతులు నా దాయదులలో ఒకరి వయస్సులో మూడు వంతులు. మూడు సంవత్సరాల క్రితం నా వయస్సు అతని వయస్సు నాలుగు సంవత్సరాలు అవుతుంది. నా ప్రస్తుత వయస్సు ___________ సంవత్సరాలు.

(a) 63

(b) 81

(c) 54

(d) 72

Q129. ఈ క్రింది వానిలో ఇచ్చిన బొమ్మలను ఉపయోగించి మూడు సమూహాలను ఒక్కసారి మాత్రమే ఏర్పాటు చేయగలిగితే, ఈ సమూహాలు ఎలా ఉంటాయి?




(a) (1,4,7), (2,3,6) మరియు  (5,9,8)

(b) (1,4,7), (5,3,6) మరియు (2,9,8)

(c) (1,4,7), (2,9,6) మరియు (5,3,8)

(d) (2,4,7), (1,36) మరియు (5,9,8)

Q130. A & B బహుపది $5x^2 - 7x + 2$ యొక్క సున్నాలు అయితే, వాటి పరస్పరాల మొత్తం:

(a) 7/5

(b) 2/5

(c) 7/2

(d) 5/2

Q131. మోహన్ కారును 15000/-కి రోహన్‌కి కొంత తగ్గింపు డిస్కౌంట్ తో అమ్మివేసాడు ఆ తరువాత రోహన్ దానిని సునీల్‌కు 20% లాభంతో విక్రయించాడు. ఈ విధంగా సునీల్ కారు యొక్క వాస్తవ మార్క్ ధర కంటే 2000 ఎక్కువ. రోహన్‌కి మోహన్ ఇచ్చిన డిస్కౌంట్ శాతాన్ని కనుగొనండి.

(a) 7.5%

(b) 8.25%

(c) 10%

(d) 6.25%

Q132. కింది వ్యక్తీకరణలో 'x' విలువను కనుగొనండి.

$$\left(\frac{\frac{4}{3} of 75}{64}\right) \div \left(340 - 18^2 + \frac{3}{8} of\ 24\right) \times (54) = x\ of\ \frac{1}{24}$$

(a) 81

(b) -45

(c) 57

(d) 99

Q133. మాధురి & చందన్ వారిద్దరూ 6 రోజుల్లో పూర్తి చేసిన పనికి 480/- తీసుకున్నారు . చందన్ కంటే మాధురి 3 రెట్లు సమర్థంగా ఉంటే. చందన్ అందుకున్న రోజువారీ వేతనాన్ని కనుగొనండి.

(a) రూ. 25

(b) రూ. 48

(c) రూ. 20

(d) రూ. 15

Q134. రెండు సంఖ్యలు 13:8 నిష్పత్తిలో ఉన్నాయి మరియు వాటి LCM 2184 అయితే వాటి మధ్య వ్యత్యాసాన్ని కనుగొనండి.

(a) 189

(b) 105

(c) 115

(d) 117

Q135. ఒక పనిని A మరియు B కలిసి 16 రోజుల్లో పూర్తి చేస్తారు. C సహాయంతో, వారంతా 12 రోజుల్లో పనిని పూర్తి చేయగలరు. A మరియు B కలిసి 1వ రోజు పని చేయడం మొదలుపెడితే, C వారితో 2వ రోజు చేరి పని పూర్తయ్యే వరకు ఎన్ని రోజుల్లో పని పూర్తవుతుంది?

(a) $12\frac{3}{4}$ రోజులు

(b) $13\frac{3}{4}$ రోజులు

(c) $15\frac{3}{4}$ రోజులు

(d) $11\frac{3}{4}$ రోజులు

Q136.ఈ క్రింది వానిలో 0.27 మరియు 1.8కి మూడవ అనుపాతం:

(a) 3.6

(b) 36

(c) 5.4

(d)12

Q137. ఈ క్రింది వానిలో 15 నుండి 50 మధ్య ఎన్ని ప్రధాన సంఖ్యలు ఉన్నాయి?

(a) 7

(b) 5

(c) 9

(d)8

Q138. అసలు 800/-మీద 15% p.a వడ్డీ వద్ద 2 సంవత్సరాల పాటు చక్రవడ్డీ మరియు సాధారణ వడ్డీ మధ్య వ్యత్యాసాన్ని కనుగొనండి.

(a) రూ. 20

(b) రూ. 15

(c) రూ. 16

(d) రూ. 18

Q139. నలుగురు పురుషులు లేదా ఎనిమిది మంది మహిళలు 20 రోజుల్లో ఒక పనిని పూర్తి చేయగలరు. ఇద్దరు పురుషులు మరియు నలుగురు స్త్రీలు ఎన్ని రోజుల్లో పూర్తి చేయగలరు?

(a) 15

(b) 10

(c) 20

(d) 25

Q140. వర్గ సమీకరణం యొక్క రెండు మూలాలు $x = \frac{-1}{4}$ మరియు $x = \frac{2}{3}$ గా ఇవ్వబడ్డాయి. సమీకరణాన్ని ఇలా వ్రాయవచ్చు:

(a) $(3x-2)(4x-1)=0$

(b) $(2x+1)(3x-1)=0$

(c) $(4x+1)(3x-2)=0$

(d) $(3x+1)(4x+1)=0$

Q141. కింది అక్షరాల శ్రేణిలో, ప్రశ్న గుర్తు (?) చూపిన విధంగా ఒక అక్షరం లేదు. ఇచ్చిన ఎంపికల నుండి తప్పిపోయిన అక్షరాన్ని ఎంచుకోండి.

D, G, K, ? V

(a) P

(b) R

(c) M

(d) L

Q142. ఈ క్రింది వానిలో 15 మార్చి 2020 ఏ రోజు అవుతుంది?

(a) సోమవారం

(b) శనివారం

(c) శుక్రవారం

(d) ఆదివారం

Q143. ఈ క్రింది వానిలో ఒక పరీక్షలో పరాన్ 63 మార్కులు సాధించాడు, అది కూడా 84% మార్కులు పొందడంతో సమానం. మొత్తం పరీక్ష ఎన్ని మార్కులకు పెట్టారు?

(a) 65

(b) 75

(c) 80

(d) 85

Q144. ఈ క్రింది వానిలో చక్కెర ధర 30% పెరిగింది. ఖర్చు పెరగకుండా ఉండాలంటే సీత తన వినియోగాన్ని ఎంత శాతం తగ్గించుకోవాలి?

(a) 22%

(b) 23%

(c) $22\frac{1}{13}\%$

(d) $23\frac{1}{13}\%$

Q145. ఈ క్రింది వానిలో [63 - (-3) {-2 -8 – 3}] ÷ 3 {6 + (-2) (-1)} =?

(a) 3

(b) 2

(c) 0

(d) 1

Q146. 15 యొక్క మొదటి 9 సున్నా కాని గుణకాల సగటు ఎంత :

(a) 75

(b) 90

(c) 85

(d) 60

Q147. క్యూబికల్ గది యొక్క నేల వైశాల్యం 121 $cm^2$. గదిలో ఉంచగలిగే పొడవైన రాడ్ యొక్క పొడవును కనుగొనండి.

(a) $121\sqrt{3}$ cm

(b) $11\sqrt{3}$ cm

(c) $11\sqrt{2}$ cm

(d) $121\sqrt{2}$ cm

Q148. విభజన మొత్తంలో, భాగహారం 10 రెట్లు గుణకం మరియు 5 రెట్లు మిగిలినది. మిగిలినది 38 అయితే, డివిడెండ్ ఎంత?

(a) 3258

(b) 2756

(c) 3648

(d) 4258

Q149. A మరియు B ఒక నిర్దిష్ట పనిని 10 గంటలలో చేయగలరు, A,B మరియు C అదే పనిని 6 గంటలలో చేయగలరు. C ఒంటరిగా పని చేయగల సమయాన్ని కనుగొనండి?

(a) 10 గంటలు

(b) 11 గంటలు

(c) 15 గంటలు

(d) 18 గంటలు

Q150. 7600/-రూ.పై రెండు సంవత్సరాలకు 10% వడ్డీ చొప్పున చక్రవడ్డీ ఎంత ఉంటుంది, వడ్డీని అర్ధ-సంవత్సరానికి (సుమారుగా) కలిపితే?

(a) రూ. 1760

(b) రూ. 1638

(c) రూ. 1540

(d) రూ. 1128

**Solutions**

S1.Ans (c)

Sol.

ఆడుదాం ఆంధ్ర లో కబడ్డీ, క్రికెట్ , వాలీబాల్, ఖోఖో, బ్యాడ్మింటన్ డబుల్స్ ఉన్నాయి.

S2.Ans (a)

Sol. ఆంధ్రప్రదేశ్ లో సూక్ష్మ, చిన్న, మధ్యతరహా (MSME) పరిశ్రమలకు ఋణము ఇచ్చేలా ఇటీవల APIIC SIDBI బ్యాంకు తో ఒప్పందం కుదుర్చుకుంది

S3.Ans (c)

Sol.

కాప్-28 సదస్సు 2023 లో దుబాయ్ నిర్వహించారు

S4.Ans (a)

Sol. దేశంలో మూడో సారి సురక్షిత నగరంగా పశ్చిమ బెంగాల్ రాజధాని కోల్ కతా వరుసగా మొదటి స్థానంలో నిలిచింది. అయితే తర్వాతి వరుసగా రెండు స్థానాలలో నిలిచిన నగరాలు పూణే, హైదరాబాద్

S5.Ans (d)

Sol.

సట్లేజ్ నదిలో అరుదైన ఖనిజం టాంటలమును IIT రోపార్ సైంటిస్టులు కనుగొన్నారు

S6.Ans (b)

Sol. `గజ్రాజ్ సిస్టమ్ ' అనే ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కు సంబంధించిన సిస్టమ్ ను రైల్వే శాఖ ప్రారంభించారు)

S7.Ans (b)

Sol. ఏడాదికి ఆరు సార్లు పంటనిచ్చే ప్రత్యేక గోధుమ వంగడాన్ని జర్మనీ దేశ పరిశోధకులు అభివృద్ధి చేసినట్లు మ్యూనిచ్ వర్సిటీ పరిశోధకులు వెల్లడించారు

S8.Ans (c)

Sol. అక్కడ ఆర్థిక ఎమర్జెన్సీ ప్రకటించే అధికారం కేంద్రానికి ఉంటుంది జాతీయ అత్యవసర పరిస్థితి ప్రకటించే అధికారం లేదు.

S9.Ans (a)

Sol.

ఛత్తీస్ ఘుడ్- విష్ణుదేవ్ సాయ్

మధ్యప్రదేశ్ - మోహన్ యాదవ్

రాజస్థాన్ - భజన్ లాల్ శర్మ

S10.Ans (c)

Sol. మార్నింగ్ కన్సల్ట్ సంస్థ నిర్వహించిన తాజా సర్వేలో ప్రపంచం లో కెల్లా అత్యధిక ప్రజామోదం గల నేతగా మొదటి, రెండు స్థానాలలో నరేంద్ర మోదీ, ఆండ్రెస్ మాన్యుయెల్ లోపెజ్ నిలిచారు

S11.Ans (a)

Sol. ఇటీవల నర్మదాపురం జిల్లాలో ఉన్న ' సాత్పురా' పులుల అభయారణ్యం లో 10 వేల ఏళ్ళ క్రిందటి రాక్ పెయింటింగ్ 2023, December 7న ఆటవీశాఖ అధికారులు గుర్తించారు. అయితే ' సాత్పురా' పులులు అభయారణ్యం మధ్యప్రదేశ్ రాష్ట్రంలో ఉంది

S12.Ans (d)

Sol. శాంతి, నిరాయుధీకరణ, అభివృద్ధి కోసం కృషి చేసే వారికి ప్రతి ఏడాది ప్రధానం చేసే ఇందిరాగాంధీ శాంతి బహుమతిని ఇటీవల డేనియల్ బర్న్ బోయ్న్, అలీ అబు అవ్వాద్ ఎంపికయ్యారు

S13.Ans (a)

Sol. VINBAX - 2023, మిలటరీ విన్యాసాలు భారత్- వియత్నాం దేశాల మధ్య జరిగాయి

S14.Ans (b)

Sol. దేశంలో గ్రామీణ హస్త కళాకారులకు సాధికారత కల్పించడంతో పాటు హస్త కళలు మరియు చేనేతలను ప్రోత్సహించే లక్ష్యంతో. దీన్ దయాల్ అంత్యోదయ యోజన - జాతీయ జీవనోపాధి మిషన్ ఇ-సరస్ మొబైల్ యాప్ ను ఆవిష్కరించింది?

S15.Ans (c)

Sol. రామన్ మెగసెసె అవార్డు 1959లో రామన్ మెగసెసె నెలకొల్పారు.దీని ఆర్థిక సహాయం రాక్ఫెల్లర్ సంస్థ కలిపిస్తుంది

S16.Ans (d)

Sol. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (RBI) వారి అన్‌క్లెయిమ్డ్ డిపాజిట్లను కోరుకునే వ్యక్తుల కోసం ఒక అద్భుతమైన పరిష్కారాన్ని ఆవిష్కరించింది. UDGAM (అన్ క్లెయిమ్ చేయని డిపాజిట్లు - గేట్‌వే టు యాక్సెస్ ఇన్ఫర్మేషన్) పోర్టల్ పేరుతో, ఈ కేంద్రీకృత వెబ్ ప్లాట్‌ఫారమ్ వివిధ బ్యాంకుల్లో క్లెయిమ్ చేయని డిపాజిట్‌లను గుర్తించే ప్రక్రియను సులభతరం చేయడానికి రూపొందించబడింది. UDGAM పోర్టల్ చేరి ఉన్న దశలను క్రమబద్ధీకరించడం ద్వారా క్లెయిమ్ చేయని డిపాజిట్‌లను గుర్తించడం మరియు క్లెయిమ్ చేసే ప్రక్రియను సులభతరం చేస్తుంది. ఈ ప్లాట్‌ఫారమ్‌ను అభివృద్ధి చేయడానికి

RBI రిజర్వ్ బ్యాంక్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ప్రైవేట్ లిమిటెడ్ (ReBIT), ఇండియన్ ఫైనాన్షియల్ టెక్నాలజీ & అలైడ్ సర్వీసెస్ (IFTAS) మరియు ఇతర ఎంపిక చేసిన బ్యాంకులతో కలిసి పనిచేసింది.

S17.Ans (a)

Sol. ఇటీవల ఆసియాలో అతి పెద్ద గార్డెన్ గా మరియు వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లో చోటు దక్కించుకున్న ఇందిరా గాంధీ స్మారక తులిప్ గార్డెన్ శ్రీనగర్ నగరంలో ఉన్నది

S18.Ans (b)

Sol. దీని థీమ్ " డేటా అండ్ ఏఐ - రెడిఫైనింగ్ పాజిబిలిటీస్". హెల్త్ కేర్, ఫార్మాస్యూటికల్స్, బయోటెక్నాలజీ రంగాల్లో కృత్రిమ మేధస్సు పోషించే పాత్రపై చర్చిస్తున్నారు.

S19.Ans (d)

Sol.

విభిన్న వర్గాలలో US ఓపెన్ 2023 విజేతల పూర్తి జాబితా

| S. No. | Category | Winner | Runner Up |
|---|---|---|---|
| 1. | Men's Singles | Novak Djokovic | Daniil Medvedev |
| 2. | Women's Singles | Coco Gauff | Aryna Sabalenka |
| 3. | Men's Doubles | Rajeev Ram and Joe Salisbury | Rohan Bopanna and Matthew Ebden |
| 4. | Women's Doubles | Gabriela Dabrowski and Erin Routliffe | Vera Zvonareva and Laura Siegemund |
| 5. | Mixed Doubles | Harri Heliovaara and Anna Dalinina | Jessica Pegula and Austin Krajicek |

నోవాక్ జొకోవిచ్ పది ఆస్ట్రేలియన్ ఓపెన్ టైటిళ్లతో సహా 24 గ్రాండ్ స్లామ్ పురుషుల సింగిల్స్ టైటిళ్లను మార్గరెట్ కోర్ట్ సింగిల్స్ రికార్డును సమం చేస్తూ ఆల్-టైమ్ రికార్డు సాధించాడు.

S20.Ans (b)

Sol. అమెరికా కేంద్రంగా కార్యకలాపాలు నిర్వహిస్తున్న గ్లోబల్ ఫైనాన్స్ మ్యాగజైన్ ఇచ్చిన ర్యాంకుల్లో ప్రపంచ వ్యాప్తంగా టాప్ సెంట్రల్ బ్యాంకర్ గా శక్తి కాంత దాస్ A రేటింగ్ లభించినది

S21.Ans (d)

Sol. కేంద్రం కొత్త న్యాయ బిల్లులను ప్రతిపాదించినది. వీటిని పార్లమెంటరీ స్థాయీ సంఘం పరిశీలనకు పంపించడం జరిగినది. ఈ స్థాయి సంఘం నేతృత్వం వహించు వ్యక్తి బ్రిజ లాల్

S22.Ans (c)

Sol. బిర్సా ముండా జయంతి సందర్భంగా జార్ఖండ్ లో ప్రధాన మంత్రి జంజాతి ఆదివాసీ న్యాయ మహా అభియాన్ కార్యక్రమాన్ని ప్రారంభించారు

S23.Ans (b)

Sol. అత్యధిక పతకాలు గెలిచిన దేశం : జపాన్. భారత్ సాధించిన మొత్తం పథకాలు : 110

S24.Ans (c)

Sol.

Aadi Perukku' పండుగ జరుపుకునే రాష్ట్రం తమిళనాడు

S25.Ans (a)

Sol. ఇటీవల ప్రకటించిన ఎమ్మెల్యేల ఆస్తుల వివరాలలో అత్యధిక ఆస్తులు ఉన్న ఎమ్మెల్యేల రాష్ట్రం గా కర్ణాటక రాష్ట్రం నిలిచింది

S26.Ans (b)

Sol.లోక్ పాల్ సభ్యుల శోధన కమిటీ' చైర్ పర్సన్ గా ఇటీవల రంజన్ దేశాయ్ నియమితు లయ్యారు

S27.Ans (a)

Sol. IIT మద్రాస్ రైల్వే శాఖ పరిధిలోని ' ఇరిసెట్ 'IIT తో ఒప్పందం తీసుకుంది

S28.Ans (a)

Sol. జార్ఖండ్ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుగుల కదలికల జాడ ను తెలుసుకునే 'మొబైల్ యాప్ ' ను ప్రారంభించారు?

S29.Ans (c)

Sol. G20 దేశాధినేతల 18 వ వార్షిక శిఖరాగ సదస్సు 2023, September 9-10 తేదీల్లో భారత రాజధాని న్యూఢిల్లీ లో జరిగింది. 18వ G20 శిఖరాగ్ర సదస్సు ను నిర్వహించిన కన్వెన్షన్ సెంటర్ కు 'భారత్ మండపం' అని నామకరణం చేసారు.

S30.Ans (a)

Sol. 128 వ రాజ్యాంగ సవరణ - నారీ శక్తి అధినాయన బిల్లు

S31.Ans (c)

Sol.

పోర్చుగల్ యాత్రికుడు వాస్కోడిగామా కాలికట్ చేరినప్పుడు రాజా మనువిక్రమ వర్మ అనే రాజు స్వాగతం పలికాడు. 1502లో రెండవసారి భారతదేశానికి వచ్చాడు. వాస్కోడిగామా 1524లో మలేరియాతో కొచ్చిన్ లో చనిపోయాడు

S32.Ans (c)

Sol.

మొదటి కర్ణాటిక్ యుద్ధం 1746-48 మధ్య జరిగింది. ఆ సమయంలో ఫ్రెంచ్ గవర్నర్ గా డూప్లే ఉన్నాడు రెండవ కర్ణాటిక్ యుద్ధ సమయంలో ఫ్రెంచ్ వారి మద్దతుతో ముజఫర్ జంగ్ నిజాం సంస్థానానికి రాజు అయ్యాడు

S33.Ans (b)

Sol. 1878లో సివిల్ సర్వీసెస్ పరీక్షల అభ్యర్థుల వయోపరిమితిని 21 సం॥ల నుండి 19 సం॥లకు తగ్గించిన వైశ్రాయ్ - లార్డ్ లిట్టన్భారతదేశంలో సివిల్ సర్వీసెస్ పరీక్షలు 1922వ సం|| నుండి నిర్వహించబడ్డాయి

S34.Ans (a)

Sol. 1857 తిరుగుబాటు ఫలితంగా 1858లో బ్రిటీష్వారు భారత ప్రభుత్వ చట్టం చేసారు.

S35.Ans (c)

Sol.

వడ్డీ వ్యాపారస్థుల గురించి తొలిసారి శతపత బ్రాహ్మణములో ప్రస్తావించారు.

సుళువ సూత్రలో రేఖాగణితం (Geometry) కి సంబంధించిన విషయాలను పేర్కొన్నారు.

ఋగ్వేదకాలం నాటి ఆర్యులకు దేవదాసి వ్యవస్థ గురించి తెలియదు.

S36.Ans (c)

Sol.

కళ్యాణి చాళుక్యరాజు సోమేశ్వర - 3 రచించిన కావ్యం - అభిలషితార్థ చింతామణి

సోమేశ్వర - 1 రాజధానిని మాన్యఖేటము నుండి కళ్యాణికి మార్చాడు.

S37.Ans (b)

Sol.

- జ్ఞానదేవ
- నామదేవ
- ఏక్నాథ్

- తుకారాం

S38.Ans (d)

Sol.

విజయనగర రాజులు నిర్మించిన విరూపాక్ష  ఆలయం తుంగభద్ర నది నది ఒడ్డున కలదు

S39.Ans (c)

Sol. చైనా యాత్రికుడు హ్యూయాన్ త్సాంగ్ కాలంలో నలందా విశ్వవిద్యాలయం రెక్టార్గా శీలభద్రుడు ఉండేవాడు.శీలభద్రుడు కంటే ముందు కంచికి చెందిన ధర్మపాలుడు నలంద విశ్వవిద్యాలయ రెక్టార్గా పనిచేశాడు.

S40.Ans (a)

Sol. గోపాలకృష్ణ గోఖలే 1911లో నిర్బంద ప్రాథమిక విద్యను (6-14సం||లు) కల్పించాలని కేంద్ర శాసనసభలో తీర్మానం ప్రవేశపెట్టగా అది వీగిపోయిందిగోపాలకృష్ణ గోఖలే “సుధారక్” అనే పత్రికకు సంపాదకుడిగా పనిచేశాడు

S41.Ans (a)

Sol.

1907లో మద్రాస్ రాష్ట్రంలోని ట్యూటికోరిన్లో చిదంబరం పిళ్ళై స్వదేశీ స్టీమ్ నావిగేషన్ కంపెనీని ప్రారంభించాడు.1906లో బెంగాల్లో అరబిందో బెంగాల్ జాతీయ కళాశాలను స్థాపించాడు

S42.Ans (b)

Sol. మరొక ముఖ్యమైన నవీన శిలాయుగపు ప్రాంతం 'పియాంపల్లి' తమిళనాడు రాష్ట్రంలోనిది

S43.Ans (d)

Sol.ప్రాచీన  శిలాయుగం నుండి కుండపాత్రలపైన రంగులు వెయ్యడం ప్రారంభమైంది.

S44.Ans (d)

Sol. ప్రధానమంత్రిని పీష్వా అని అంటారు

S45.Ans (a)

Sol. మరాఠా రాజ్యానికి ప్రధాన ఆదాయవనరు భూమిశిస్తు

S46.Ans (c)

Sol. గులాబీల నుండి సుగంధమును  తయారుచేసే సాంకేతికతను రోజ్ వాటర్ ని ముంతాజ్మహల్ కనుగొన్నారు.

S47.Ans (b)

Sol. షేర్ షా రైతులను భూమి యజమానులుగా గుర్తింపునిస్తూ పట్టాలు మంజూరీ చేశాడు.

రైతులు ఏడాదికి ఎంత శిస్తు చెల్లించాలో నిర్దేశించే కబూలియత్ అనే పత్రాలను జారీచేశాడు.

S48.Ans (d)

Sol.

మౌర్యుల కాలంలో నాణేల నాణ్యతను పర్యవేక్షించే అధికారులను 'రూపదర్శకులు' అనేవారు కనగనహళ్లి శిలాఫలకం మీదున్న శాసనంలో రాణ్యో అశోక' (రాజైన అశోకుడు) అని అశోకుడి శిలా చిత్రరూపంతో పాటు ప్రస్తావించారు.శాసనాలు అశోకుని కుమారుడు 'తివార' అని ప్రస్తావించాయి.

S49.Ans (a)

Sol. మౌర్యుల పాలనలో అధికార కేంద్రీకరణ ప్రధానమైన అంశం

S50.Ans (c)

Sol. పుష్యభూతి రాజ్యం యొక్క రాజధానిని స్థానేశ్వర్ నుండి కనౌజ మార్చినది హర్షవర్ధనుడు

S51.Ans (c)

Sol. .శ. 8వ శతాబ్దపు ప్రారంభంలో కనౌజ్న యశోవర్మ అనే రాజు పాలించేవాడు.ఇతను సంస్కృతంలో రామాభ్యుదయము అనే నాటకాన్ని రచించాడు

S52.Ans (c)

Sol.

సింహ విష్ణు - అవనిసింహ

మహేంద్రవర్మ-1- మట్టవిలాస

నరసింహవర్మ-1- వాతాపి కొండ

నరసింహవర్మ-2 - ఆగమప్రియ

S53.Ans (a)

Sol. In the 2nd century BC, Sagala was made capital of the Indo-Greek kingdom by Menander I. Menander embraced Buddhism after extensive debating with a Buddhist monk, as recorded in the Buddhist text Milinda Panha

S54.Ans (a)

Sol. మినాండర్ తన నాణెములపై సంస్కృత భాష మరియు ఖరోస్తి లిపిని ఉపయోగించాడు

S55.Ans (c)

Sol.

కపిస రాజ్యం- ఆఫ్ఘనిస్తాన్

తక్షశిల రాజ్యం- పాకిస్థాన్

మధుర రాజ్యం- ఉత్తరప్రదేశ్

ఉజ్జయిని రాజ్యం- మధ్యప్రదేశ్

S56.Ans (a)

Sol.

గ్రామ భోజకులు అను అధికారులు గ్రామాలలో పన్నులు వసూలుచేసి రాజుకు పంపించేవారు.నాటి గ్రామ సభలు భూముల అమ్మకం, తాకట్టు నిర్వహించేవి.జాతక సాహిత్యం ప్రకారం నాడు 18 శ్రేణులు వున్నాయి. శ్రేణి పెద్దని ప్రముఖ లేదా జ్యేష్టిక అని పిలిచేవారు.కథియావాలోని బరుకచ్చం, మహారాష్ట్రలోని సుప్రక పశ్చిమతీరంలోని రేవు పట్టణాలు విదేశీ వాణిజ్యంలో ప్రముఖ పాత్ర వహించేవి.

S57.Ans (c)

Sol. కాశీ, తక్షశిల నగరాలు ప్రముఖ విద్యా కేంద్రాలుగా ప్రసిద్ధి చెందాయి.జీవకుడు అనే వైద్యుడు, వ్యాకరణవేత్తలైన పాణిని, కాత్యాయనుడు, కౌటిల్యుడు తక్షశిల విశ్వవిద్యాలయంలో విద్యను ఆర్జించారు.

S58.Ans (c)

Sol. రాజా రామ్మోహన్ పాశ్చాత్య విద్యను ప్రోత్సహిస్తూ 1825లో వేదాంత కళాశాలను స్థాపించారు1817లో డేవిడ్ హేర్ స్థాపించిన హిందూ కాలేజ్కు రాజా రామ్మోహన్ తన సహకారాన్ని అందించాడు

S59.Ans (a)

Sol. భారతదేశంలోని తొలి పత్రిక బెంగాల్ గెజెట్

S60.Ans (c)

Sol. బ్రహ్మ సమాజ్లో మొదటిసారిగా 1866 చీలిక వచ్చింది

S61.Ans (d)

Sol.

క్రోమోస్పియర్ అనేది నక్షత్రం (లేదా సూర్యుని) ఫోటోస్పియర్ పైన ఉండే ఎర్రటి మరియు మెరుస్తున్న గ్యాస్ పొర. ఇది వాస్తవానికి కరోనా మరియు ఫోటోస్పియర్ మధ్య పరివర్తన. సూర్యుని వాతావరణంలోని మూడు పొరలలో, క్రోమోస్పియర్ రెండవది (ఫోటోస్పియర్ మొదటి పొర మరియు కరోనా మూడవది).

S62.Ans (a)

Sol.

భూమి యొక్క వివిధ పొరల ద్వారా భూకంపాల ద్వారా ఉత్పన్నమయ్యే భూకంప తరంగం యొక్క ప్రయాణ సమయాన్ని డాక్యుమెంట్ చేయడం ద్వారా క్రస్ట్ యొక్క లక్షణాల గురించి చాలా అర్థం చేసుకోబడింది. భూమి యొక్క కోర్ ఘన లోపలి కోర్ మరియు ద్రవ బాహ్య కోర్తో కూడి ఉంటుంది. S-తరంగాలు లోపలి కోర్ వద్ద ఆగిపోతాయి కాబట్టి ఇది మనకు తెలుసు. బలమైన అయస్కాంత క్షేత్రం ద్రవ బాహ్య కోర్లో ఉష్ణప్రసరణ ద్వారా ఉత్పత్తి అవుతుంది.

S63.Ans (b)

Sol.

ట్రోపోస్పియర్ అనేది వాతావరణం యొక్క పొర అత్యంత గాలి ఒత్తిడిని కలిగి ఉంటుంది. ట్రోపోస్పియర్ మన వాతావరణంలో మొదటి మరియు అత్యల్ప పొర. ట్రోపోస్పియర్ వాతావరణం యొక్క మొత్తం ద్రవ్యరాశిలో 75% కలిగి ఉంటుంది

S64.Ans (b)

Sol.

ఒక కెరటం బీచ్ దగ్గరికి వచ్చినప్పుడు, అది నెమ్మదిస్తుంది. డైనమిక్ నీరు మరియు సముద్రపు అడుగుభాగం మధ్య ఏర్పడే ఘర్షణ దీనికి కారణం. నీటి లోతు తరంగపు తరంగదైర్ఘ్యంలో సగం కంటే తక్కువగా ఉన్నప్పుడు అల విరిగిపోతుంది. అతిపెద్ద తరంగాలు బహిరంగ మహాసముద్రాలలో కనిపిస్తాయి

S65.Ans (a)

Sol.

కోరియోలిస్ శక్తి కారణంగా, తక్కువ అక్షాంశాల నుండి వచ్చే వెచ్చని ప్రవాహాలు ఉత్తర అర్ధగోళంలో కుడి వైపుకు మరియు దక్షిణ అర్ధగోళంలో ఎడమ వైపుకు కదులుతాయి.

S66.Ans (b)

Sol.

దక్షిణ టిబెట్‌లో, బ్రహ్మపుత్ర నదిని త్సాంగ్పో అని పిలుస్తారు, దీని అర్థం 'శుద్ధి చేసేది.' బ్రహ్మపుత్ర నది అరుణాచల్ ప్రదేశ్‌లోని సాదియా పట్టణానికి పశ్చిమాన భారతదేశంలోకి ప్రవేశిస్తుంది.

S67.Ans (d)

Sol.

ఈ నది పారుదల పరీవాహక ప్రాంతంలో 53% మధ్యప్రదేశ్ మరియు ఛత్తీస్‌గఢ్‌లో ఉండగా, 47% ఒడిశాలో ఉంది. ts బేసిన్ ఉత్తరాన మధ్య భారతదేశపు కొండలు, దక్షిణ మరియు తూర్పున తూర్పు కనుమలు మరియు పశ్చిమాన మైకాల శ్రేణితో సరిహద్దులుగా ఉన్నాయి.

S68.Ans (b)

Sol.

ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్ యొక్క నేల సర్వే మరియు భూ వినియోగ ప్రణాళిక విభాగం భారతదేశంలోని నేలలను ఒండ్రు నేలలు, నల్ల నేలలు, ఎరుపు మరియు పసుపు నేలలు, లేటరైట్ నేలలు, శుష్క నేలలు, లవణ నేలలు, పీటీ నేలలు మరియు సేంద్రీయ నేలలు మరియు అటవీ అనే ఎనిమిది గ్రూపులుగా వర్గీకరించింది.

S69.Ans (a)

Sol.

లేటరైట్ నేలలు జీడి, కాఫీ, టీ వంటి తోటల పంటలకు అనుకూలం. ద్వీపకల్ప పీఠభూమిలోని ఎత్తైన ప్రాంతాలలో ఎర్ర లాటరైట్ నేలలు అభివృద్ధి చెందుతాయి.

S70.Ans (d)

Sol.

భారతదేశంలోని చాలా లోహ ఖనిజాలు పాత స్ఫటికాకార శిలల్లోని ద్వీపకల్ప పీఠభూమి ప్రాంతంలో కనిపిస్తాయి. దామోదర్, సోన్, మహానది, గోదావరి లోయల్లో 97 శాతానికి పైగా బొగ్గు నిల్వలు ఉన్నాయి. పెట్రోలియం నిల్వలు అరేబియా సముద్రంలో అస్సాం, గుజరాత్ మరియు ముంబై హై అంటే ఆఫ్-షోర్ ప్రాంతంలోని అవక్షేపణ బేసిన్లలో ఉన్నాయి. కృష్ణా-గోదావరి, కావేరీ బేసిన్‌లలో కొత్త నిల్వలు ఏర్పడ్డాయి. చాలా ప్రధాన ఖనిజ వనరులు మంగళూరు మరియు కాన్పూర్‌లను కలిపే రేఖకు తూర్పున ఉన్నాయి

S71.Ans (d)

Sol.

1951 మరియు 2021 మధ్య ఆహార ధాన్యాల ఉత్పత్తి ఆరు రెట్లు పెరిగింది. వివిధ వ్యవసాయ శాస్త్రాలకు సరిపోయే పంట రకాలను ఎంచుకోవడానికి అనుకూల పరిశోధనతో ప్రారంభ దశ ప్రారంభమైంది. మొక్కజొన్నలో మొదటి

తృణధాన్యాల పంట సంకరీకరణ ఫలితంగా గంగా శ్రేణి, రంజిత్ మరియు దక్కన్ హైబ్రిడ్‌లు అభివృద్ధి చెందాయి. 1967లో మిశ్రమ మొక్కజొన్నను అభివృద్ధి చేసిన మొదటి దేశంగా భారతదేశం అవతరించింది

S72.Ans (c)

Sol.

భారతదేశంలోని మెజారిటీ రైతులు జీవనాధారమైన వ్యవసాయాన్ని ఆచరిస్తున్నారు- వారి వినియోగం కోసం వ్యవసాయం చేస్తున్నారు. మొత్తం ఉత్పత్తిని ఎక్కువగా రైతులు మరియు వారి కుటుంబాలు వినియోగిస్తారు మరియు మార్కెట్‌లో విక్రయించడానికి వారికి మిగులు లేదు. ఇంటెన్సివ్ ఫార్మింగ్ చాలా ఖర్చుతో కూడుకున్నది

S73.Ans (d)

Sol.

ఈ పారిశ్రామిక ప్రాంత వృద్ధి భారతదేశ చరిత్రతో పత్తి వస్త్ర పరిశ్రమలో పురోగతి దగ్గరి సంబంధం కలిగి ఉంది. . ఈ పారిశ్రామిక ప్రాంతం యొక్క పెరుగుదల మరియు అభివృద్ధి ప్రధానంగా తేమతో కూడిన వాతావరణం, సహజ ఓడరేవు సౌకర్యాలు, జలవిద్యుత్ లభ్యత, నైపుణ్యం కలిగిన కార్మికులు మరియు పత్తిని ఉత్పత్తి చేసే విస్తారమైన లోతట్టు ప్రాంతాల ద్వారా ప్రభావితమైంది. పెద్ద ముంబై ప్రాంతంలో మాత్రమే 8000 కంటే ఎక్కువ నమోదిత కర్మాగారాలు ఉన్నాయి, వాటిలో 350 పత్తి వస్త్ర కర్మాగారాలు.

S74.Ans (b)

Sol.

కోల్‌కతా-హుగ్లీ పారిశ్రామిక ప్రాంతం భారతదేశంలో రెండవ అతిపెద్ద పారిశ్రామిక ప్రాంతం. భారతదేశంలో మూడవ అతిపెద్ద పారిశ్రామిక ప్రాంతం అహ్మదాబాద్-వడోదర పారిశ్రామిక ప్రాంతం.

S75.Ans (d)

Sol.

ఇన్ఫోర్మేషన్ టెక్నాలజీ గత దశాబ్దంలో లక్షలాది ఉద్యోగాలను సృష్టించింది. ఇది భారతదేశ పారిశ్రామిక రంగంలో చాలా అవసరమైన మార్పును తీసుకువస్తోంది. భారతదేశ స్థూల దేశీయోత్పత్తికి ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ రంగం చాలా దోహదపడుతోంది. తద్వారా బహుళ మార్గాల్లో దేశ ప్రగతికి బాటలు వేస్తున్నారు.

S76.Ans (a)

Sol.

అభిరామ్ కాటన్ మిల్లు- సుళ్లూరు పేట

అనంతపూర్ కాటన్ మిల్స్- ఎర్రన గుంటపల్లి

జ్యోతిప్రకాశ్ స్పిన్నింగ్ మిల్స్- తడ

జ్యోతిప్రకాశ్ స్పిన్నింగ్ మిల్స్- సాంసుపల్లి

S77.Ans (a)

Sol. వెంకటగిరి చీరలు- తిరుపతి

మంగళగిరి చీరలు మరియు ఫ్యాబ్రిక్స్ - గుంటూరు

చేనేతపట్టువస్త్రాలు, పావడాలకు - ధర్మవరం

చెక్కతో తయారయే వంటగది పరికరాలు- ఉదయగిరి లో

S78.Ans (a)

Sol.

. 35.9 Lakhs

- 5-14 88 Lakhs
- 15-59 316 Lakhs
- 60+ 50 Lakhs

S79.Ans (b)

Sol.

ఆంధ్రప్రదేశ్లో శ్రామిక సంఖ్య తక్కువగా గల జిల్లా తూర్పుగోదావరి

S80.Ans (a)

S81.Ans (b)

Sol.

ఆంధ్రప్రదేశ్లో చెంచులు ఎక్కువగా గల జిల్లా కర్నూలు

S82.Ans (a)

S83.Ans (a)

S84.Ans (a)

S85.Ans (d)

Sol.

కియా, బెర్గర్ పెయింట్స్, టెక్స్‌పోర్ట్ పరిశ్రమలు శ్రీ సత్యసాయి జిల్లాలో ప్రధాన పరిశ్రమలు. బెలూం గుహలు నంద్యాల జిల్లాలో భౌగోళికంగా మరియు చారిత్రకంగా ముఖ్యమైన గుహలు. శతాబ్దాల క్రితమే జైన, బౌద్ధ సన్యాసులు ఈ గుహలను ఆక్రమించుకున్నట్లు సూచనలు ఉన్నాయి

S86.Ans (c)

Sol.

వర్షపాతం చాలా ఎక్కువగా ఉంటుంది, వార్షిక వర్షపాతం దాదాపు 854 మిల్లీమీటర్లు (34 అంగుళాలు) .అక్టోబర్ నెలలో గరిష్టంగా 197 మిల్లీమీటర్లు (8 అంగుళాలు) వర్షపాతం నమోదవుతుంది. ఇది తూర్పు తీరంలో సంభవించే తుఫానుల వల్ల ఎక్కువగా ప్రభావితమవుతుంది. భారత వాతావరణ శాఖ యొక్క ఆటోమేటిక్ వాతావరణ కేంద్రం ఈ పట్టణంలో ఉంది.

S87.Ans (a)

Sol.

కృష్ణా నది దక్కన్ పీఠభూమిలో ఉంది ,భారతదేశంలో గంగ మరియు గోదావరి తర్వాత మూడవ పొడవైన నది. భారతదేశంలో గంగా, సింధు మరియు గోదావరి తర్వాత నీటి ప్రవాహాలు మరియు నదీ పరీవాహక ప్రాంతం పరంగా ఇది నాల్గవ అతిపెద్దది.

S88.Ans(c)

Sol.

వేసవి కాలంలో వచ్చే వర్షపాతంను సంవహన వర్షపాతం అని తుఫానుల సమయంలో వచ్చే వర్షపాతంను చక్రియ వాతా వర్షపాతం అని అంటారు.

S89.Ans(a)

Sol.

రాయలసీమ ప్రాంతం ఖండాంతర శీతోష్ణస్థితిని కలిగి ఉండడం వలన పగటి పూట అతి వేడిగా రాత్రి పుట అతి చల్లగా ఉంటుంది దీనికి విరుద్ధంగా కోస్తా తీరంలో ఉంటుంది.

S90. Ans(a)

Sol.

వేసవి కాలంలో వచ్చే వర్షపాతంను సంవహన వర్షపాతం అని ప్రాంతీయ భాషలో దీనిని ఎరువాక అని పిలుస్తారు రెండు తెలుగు రాష్ట్రాలలో ఈ వర్షం మామిడి పండ్ల పెంపకానికి ఉపయోగపడుతుంది.

S91. Ans (a)

Sol.

* దక్షిణ భారతదేశంలో గల 5 రాష్ట్రాలలో ఆంధ్ర, తెలంగాణ, తమిళనాడు, కర్ణాటక, కేరళలలో ద్రావిడ భాషలైన తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం మాట్లాడతారు.

* ద్రావిడ భాషలు మాట్లాడే ప్రజలు - 25%, ఇండో-ఆర్యన్ భాషలు మాట్లాడే ప్రజలు - 70%

* ప్రాచీన భారతదేశంలో అధికార భాష - సంస్కృతం.

* మధ్యయుగంలో అధికార భాష - అరబిక్ లేదా పర్షియన్.

* ఆధునిక భారతీయ సమాజంలో అధికార భాష - హిందీ & ఇంగ్లీషు.

* భారత రాజ్యంగంలో ఆర్టికల్ 343 ప్రకారం ఆధికారిక భాష - హిందీ (దేవనాగరి లిపి)

* హిందీ అధికార భాష అయినప్పటికి అది జాతీయ భాష కాదు. భారత రాజ్యాంగం ఏ భాషకు రాజ్యాంగ హోదా ఇవ్వలేదు.

* భారతీయ సమాజంలో తమిళ భాష 2004లోను, తెలుగు, కన్నడ భాషలు 2008లోను, మలయాళం 2013లోను, ఒరియా భాష 2014లోను సాంప్రదాయ భాషలు హోదాను పొందినవి.

* ఇంగ్లీషు 1947 నుండి 15 సంవత్సరాలపాటు అధికార భాషగా కొనసాగింది. దాని తరువాత ఆధికార భాషల చట్టం 1963 ద్వారా ఇంగ్లీషును హిందీతో పాటు ఆధికార భాషగా కొనసాగించారు.

S92. Ans (b)

Sol.

ఉమ్మడి కుటుంబంలో ఉమ్మడి నివాసం, ఉమ్మడి ఆస్తి, ఉమ్మడి వంటశాల, ఉమ్మడి దైవారాధన, పరస్పర హక్కులు, బాధ్యతలు, మూడు తరాల సభ్యులు, కుటుంబపెద్ద వంటి లక్షణాలు కనిపిస్తాయి.

* ఉమ్మడి నివాసం : వివిధ తరాలకు చెందిన వారు ఒకే చోట నివసిస్తారు. (Under single roof)

* ఉమ్మడి ఆస్థి స్థిర - చర ఆస్థులు ఉమ్మడిగా ఉంటాయి. వీటిని అందరూ ఉపయోగిస్తారు.

* కర్త : ఉమ్మడి కుటుంబంలో పెద్దను కర్త అంటారు.

* ఉమ్మడి వంటశాల: స్త్రీలు వంటపనిలో, గృహసంబంధమైన పనులలో నిమగ్నమవుతారు. పురుషులు పొలం పనులు చేసుకుంటారు. పురుషులకు వడ్డించిన తరువాత స్త్రీలు భోజనం చేస్తారు. ఒకే చోట వండి అవసరమైతే ఆహార పదార్థాలను తీసుకువెళ్తారు.

* ఉమ్మడి దైవారాధన: కుటుంబం అంతా పండుగలలో ఒకే చోట చేరి దైవారాధన చేస్తారు. దేవుని గది ఉమ్మడిగా ఉంటుంది. ఉమ్మడి కుటుంబంలో దేవుళ్ళను కులదేవతలుగా పిలుస్తారు. పిల్లలు పెద్దలు నుండి దైవ ప్రార్థనలు, ఆచారాలు నేర్చుకొంటారు.

* పరస్పర హక్కులు - బాధ్యతలు: ఉమ్మడి కుటుంబంలో వారు వారి హక్కులు, బాధ్యతలు గుర్తెరిగి ప్రవర్తిస్తారు. ఉమ్మడి కుటుంబంలో స్థాయి (Status) వయస్సు, బంధుత్వ స్థానాన్ని బట్టి లభిస్తుంది.

* మూడు తరాల సభ్యులు: ఉమ్మడి కుటుంబంలో సభ్యులుగా మనకు మూడు తరాలకు చెందినటువంటి వ్యక్తులు కనిపిస్తారు. వీరందరూ రక్తసంబంధీకులై ఉంటారు.

S93. Ans (c)

Sol.

* హిందూ సమాజంలో ఈ క్రింది వివాహ నియమాలు కనిపిస్తాయి. ఈ నియమాలను ఆయా సమాజాలవారు సంప్రదాయాలుగా, ఆచారాలుగా మరియు సంస్కృతిలో భాగంగా ఆచరించారు.

* అనులోమ వివాహం (Hypergamy) : ఉన్నత వర్ణంలోని పురుషుడు కింది వర్ణంలో స్త్రీని వివాహం చేసుకోవటం. దీనిని మనుస్మృతులలో అంగీకరించారు.

* ప్రతిలోమ వివాహాలు (Hypogamy) : కింది వర్ణంలో పురుషులు పై వర్ణంలో స్త్రీని వివాహం చేసుకోవటం. దీనిని అప్పటి సమాజం వ్యతిరేకించినప్పటికీ ప్రతిలోమ వివాహాలు జరిగాయి. అనులోమ, ప్రతిలోమ వివాహాల కారణంగా వర్ణ సంకరం జరిగింది.

* అంతర్వివాహ నియమం (Endogamy) : తమ గోత్రం, కులం, వర్ణం, జాతి, సపిండలోని వారిని వివాహం చేసుకోవటం.

* బహిర్వివాహ నియమం (Exogamy) : తమ సమూహం నుండి కాకుండా బయటి వర్ణం, జాతి, కులం, గోత్రం, సపిండ వారిని వివాహం చేసుకోవటం.

* అధిగణన వివాహాలు: బంధువర్గంలో కొందరినే వివాహం చేసుకోవటానికి గల అధికారాన్ని కలిగి ఉండే వివాహాలు. ఉదా : మేనరిక వివాహాలు

S94. Ans (a)

Sol.

* ఒకరిని ఒకరు పరిహసించుకోవటం, చిన్న చిన్న వస్తువులు నష్టపరచటం వంటి చనువు తీసుకోవటం జరుగుతుంది.

* ఇవి రెండు రకాలు : 1. సౌష్టవ పరిహాసం (Symmetrical)

2. అసౌష్టవ పరిహాసం (Asymmetrical)

* ఇంటికోడలు అత్తమామల నుండి తప్పించుకోవటం, ముఖాముఖిగా మాట్లాడకపోవటం, ఎక్కువ పరిచయం పెట్టుకోకపోవటం మొదలైనవి.

* సిగ్మండ్ ఫ్రాయిడ్, జేమ్స్ ఫ్రేజర్ అనే శాస్త్రవేత్తలు అగమ్యగమన సంబంధాలు ఏర్పడకుండా ఉండేందుకు ఇటువంటి పద్ధతి అమలు జరుపుతారని అభిప్రాయం వెలిబుచ్చారు. అగమ్యగమనం ఏర్పడకుండా ఈ పద్ధతి ఆచరించారు.

* ఇద్దరు బంధువులు నేరుగా మాట్లాడుకోకుండా మరోవ్యక్తి ద్వారాగానీ, సంకేత అక్షరాలతోగానీ మాట్లాడడమే సంకేత బోధన. పిలిచేటప్పుడు, ప్రస్తావించేటప్పుడు కూడా సంకేతాలనే ఉపయోగిస్తారు. ఉదా: సంతాలుల యందు భర్తని పెద్దకొడుకు పేరుతో పిలువడం జరుగుతుంది. భార్యని కూతురు పేరుతో పిలుస్తారు.

* బంధుత్వంలో ఒక వర్గం వారికి అధిక ప్రాధాన్యత, మరొక వర్గం వారికి తక్కువ ప్రాధాన్యత ఉండటాన్నే మన్నన అంటారు.

* ఉదా: మగపెళ్ళివారు & ఆడపెళ్ళివారికి మధ్య ఉన్న ఆచరణ, పెద్దన్న - చిన్నతమ్ముడు మధ్య ఉన్న ఆచరణలు, పైన కూర్చోవడం, క్రింద కూర్చోవడం & పెద్దవారు రాగానే లేచి నిల్చోవడం

* మన భారతదేశం, చైనాలలో అధికంగా గోచరిస్తుంది.

* మన్నన అనేది బంధువుల మధ్య గౌరవం, విధేయత & అణకువ లాంటి ప్రవర్తనని చూపెడుతుంది.

* మన బంధువుల మధ్య హెచ్చు అంతస్థు & తక్కువ అంతస్తు అనే ప్రవర్తనలను తెలుపుతుంది.

S95. Ans (d)

Sol.

* వారసత్వము ద్వారా కులం ఒకతరం నుండి ఇంకోతరానికి అందించబడుతుంది.

* Endogamy లేదా కుల అంతర్వివాహం అనే నియమాన్ని పాటిస్తుంది.

* ప్రతి కులం తనకంటూ ప్రత్యేకమైన కులవృత్తిని కలిగి ఉంటుంది.

* ప్రతి కులానికి ఆహార నియమాలు (Food Habits) ఉంటాయి.

* ప్రతికులం తమకంటూ ప్రత్యేకమైన వేషధారణను కలిగి ఉంటాయి.

* కులాల మధ్య పవిత్రత మరియు అపవిత్రత అనేభావం కనపడుతుంది.

* కొన్ని కులాలకే మతపరమైన, కర్మపరమైన కార్యక్రమాలు పరిమితమవుతాయి.

* కుల సభ్యుల యొక్క వ్యక్తిగత వివాదాలు అనునవి కుల పంచాయితీల ద్వారా మాత్రమే పరిష్కరించబడతాయి.

* కులం అనునది సమాజం నందు గల సాంప్రదాయ విభజన. కులం అనునది క్రమశ్రేణి విభజన

* వివాహ నియమాలను కలిగి ఉంటుంది.

* కులం తీసివేయలేనిది, మార్చివేయలేనిది, పంపిణీచేయలేనిది , కులంని కులమే పరిపాలించుకుంటుంది. కులాలు ఉపకులాల సమూహాలతో ఏర్పడినవి.

* ప్రతి కులానికి ఒక ఆశ్రిత కులం ఉంటుంది, ప్రత్యేక సంస్కృతి ఉంటుంది.

S96. Ans (d)

Sol.

* మెవర్ ఎల్విన్ అనునతడు గిరిజనుల యొక్క విస్తరణను ఈ క్రింది విధంగా తెలిపాడు.

* క్లాస్-1 గిరిజనులు ఇతర సమూహాలతో సంబంధం లేకుండా అత్యంత ఏకాంతంగా జీవిస్తున్న గిరిజనులు.

* ఉదా: అండమాన్ గిరిజనులు

* క్లాస్-2 గిరిజనులు నాగరిక సముదాయాలతో సంబంధాన్ని కలిగి ఉండి కొద్దికొద్దిగా మార్పుకు గురవుతున్న వారు.

* ఉదా: కోయలు

* క్లాస్-3 గిరిజనులు తీవ్రమైన మార్పుకు లోనై హిందువులలో భాగంగా మారిన గిరిజనులు.

* ఉదా: సంతాలులు

* క్లాస్-4 గిరిజనులు పూర్తిస్థాయిలో నాగరికతకు గురై తమ సంస్కృతిని పరిరక్షించుకుంటున్న గిరిజనులు.

* ఉదా: సుగాలిలు లేదా బంజారులు

S97. Ans (a)

Sol.

* ఆంత్రోపోమెట్రీ (గ్రీకు ఆంత్రోపోస్ నుండి, హ్యూమన్ మరియు 'మెజర్) యొక్క కొలతను సూచిస్తుంది. మానవ వ్యక్తి. భౌతిక మానవ శాస్త్రం యొక్క ప్రారంభ సాధనం, ఇది గుర్తింపు కోసం ఉపయోగించబడింది.

* మానవ భౌతిక వైవిధ్యాన్ని అర్థం చేసుకునే ఉద్దేశ్యం, పాలియో ఆంత్రోపాలజీ మరియు వివిధ అంశాలలో భౌతిక మరియు జాతి మరియు మానసిక లక్షణాలతో పరస్పర సంబంధం కలిగి ఉండటానికి ప్రయత్నిస్తుంది. ఆంత్రోపోమెట్రీలో ఉంటుంది.

* మానవ శరీరం యొక్క భౌతిక లక్షణాల యొక్క క్రమబద్ధమైన కొలత, ప్రధానంగా డైమెన్షనల్ శరీర పరిమాణం మరియు ఆకృతి యొక్క వివరణలు.

* బ్లూ స్పాట్ అని కూడా పిలువబడే మంగోలియన్ స్పాట్, ఉంగరాల సరిహద్దులతో పుట్టుకతో వచ్చే జన్మ గుర్తు. మరియు క్రమరహిత ఆకారం.

* ఇది సాధారణంగా పుట్టిన మూడు నుండి ఐదు సంవత్సరాల తర్వాత అదృశ్యమవుతుంది. అత్యంత సాధారణ రంగు నీలం, అయితే అవి నీలం-బూడిద, నీలం-నలుపు లేదా లోతైన గోధుమ రంగులో ఉంటాయి. స్పాట్ ప్రబలంగా ఉంది.

* తూర్పు, దక్షిణ, ఆగ్నేయ, ఉత్తర మరియు మధ్య ఆసియా ప్రజలలో, స్వదేశీ ఓషియానియా (ప్రధానంగా మైక్రోనేషియన్లు మరియు పాలినేషియన్లు), సబ్-సహారా ఆఫ్రికన్లు, అమెరిండియన్లు, ఐరోపాయేతర లాటిన్ అమెరికన్లు, మిశ్రమ-జాతి సంతతికి చెందిన కరేబియన్లు మరియు టర్కిష్ ప్రజలు.

S98. Ans (b)

Sol.

* జైనమత గురువులను తీర్థంకరులు అంటారు. తీర్థంకరులు అనగా జీవితం అనే అగాధంను దాటడానికి వారధి కట్టినవారు అని అర్థం.

* సాధు స్థాయి, ఉపాధ్యాయస్థాయి, అర్హత స్థాయి దాటిన వారిని తీర్థంకరులు లేదా అరిహంతులు లేదా జీనులు అని అంటారు.

* మొత్తం 24 తీర్థంకరులలో 1వ వాడు - వృషభనాథుడు, 23వ వాడు - పార్శ్వనాధుడు మరియు 24వ వాడు - మహావీరుడు. ఋగ్వేదం నారాయణుని యొక్క అవతారమే వృషభనాధుడు అని పేర్కొంది. .

* ఇతడు జ్ఞాత్రిక వంశ క్షత్రియుడు, వైశాలి రాజ్యంలోని కుందా గ్రామంలో సిద్ధార్థునికి మరియు త్రిశలాదేవికి జన్మించాడు.

* పార్శ్వనాధుని కాలం వరకు కూడా జైనంలో నిర్గ్రంథులు అనగా ప్రాపంచిక సుఖాలను త్యజించిన వారిగా పిలిచేవారు.

* నిగ్రంధ మతమును అనుసరించి తీర్థంకర స్థాయికి వెళ్ళాడు.

* పార్శ్వనాధుని యొక్క 4 సూత్రాలకు 5వ చర్య అయిన బ్రహ్మచర్యాన్ని జతపర్చాడు.

* జైనులు స్థాపించిన గచ్చాలను అనుసరించి హిందువులలో మతాలు, బౌద్ధులలో సంఘాలు ఏర్పడినవి.

* విపరీతమైన అహింసను పాటించాలి, ఏ దేవుడైనా తీర్థంకరుల తర్వాతనే, పునర్జన్మలు & కర్మలు కలవు మరియు కులవ్యవస్థకు ఈ మతం నందు చోటులేదు.

* జైనమత పవిత్ర గ్రంథాలని 12 అంగాలు అంటారు. వీటిని ప్రాకృతం & అర్ధమగధి భాషలో పొందుపరిచారు.

* ఇతర జైన సాహిత్యాన్ని ద్వాదశాంగాలు అంటారు. జైన మతం నందు మహావీరుడి అనుచరులైన దిగంబరులు & పార్శ్వనాధ అనుచరులైన శ్వేతాంబరులు అనే ప్రధాన శాఖలు కలవు.

S99. Ans (b)

Sol.

* తొలి క్రైస్తవ ఫాదరీలు స్త్రీ పట్ల కొంత వివక్షత చూపించారు. ఆమెను అజ్ఞానిగా, ఒక పరిచారికగా చిన్నచూపు చూశారు. ప్రపంచం పాపపంకిలమవడానికి బాధ్యతంతా ఆమెదే అని నిందించారు.

* స్త్రీ, ప్రకృతిలో ఒక హీనమైన జీవిగా చూపబడి పురుషుని ఆజ్ఞలను శిరసావహించే వ్యక్తిగా, అతనికి సేవలు అందించటానికి మాత్రమే జన్మించినట్లు చిత్రించారు.

* ఈ మాటలను బలపరుస్తూ సెయింట్పాల్ "సమస్త విషయాలలో స్త్రీ మౌనంగా ఉండుటను నేర్చుగొనుగాక, ఆమె బోధనతో నేను బాధితుని కాకూడదు.

* పురుషునిపై స్త్రీ ఆధిపత్యం లేకుండుగాక, ఆమె ఎల్లప్పుడు మౌనమే వహించుగాక" అని అన్నాడు.

* కాని నేడు క్రైస్తవ స్త్రీ అంతస్తు భిన్నంగాను, ఏ ఇతర స్త్రీ కంటే కూడా ఉన్నతంగాను ఉన్నదని చెప్పవచ్చు.

* హిందూ లేదా ముస్లిం స్త్రీ కంటే క్రైస్తవ స్త్రీకి నేడు ఎక్కువ స్వేచ్ఛ, ఉన్నత సామాజిక స్థాయి ఉన్నట్లు మనం గమనించవచ్చు.

* వివాహసమయంలో స్త్రీ అనుమతి తప్పనిసరి.

* క్రైస్తవ కుటుంబ సభ్యులకు లొంగి ఉండి, వారి ఆధీనంలో పని చేయవలెననే ఆంక్షలు లేవు.

* భర్త మరణానంతరం ఆస్తి సంక్రమణ హక్కుల గురించి భారతీయ వారసత్వ చట్టం - 1925 క్రైస్తవ స్త్రీకి ఆస్తి హక్కును ప్రసాదించింది.

* హిందూ, ముస్లిం స్త్రీల కంటే ఆస్తి హక్కు విషయంలో క్రైస్తవ స్త్రీకి ఎక్కువ స్థాయి ఆపాదించబడినదని చెప్పవచ్చు. భారతదేశంలో క్రైస్తవ స్త్రీలలో అక్షరాస్యత రేటు ఎక్కువగా ఉంది.

* క్రైస్తవ స్త్రీకి మతగురువుగా దైవకార్యాన్ని నిర్వహించే హక్కు ఉంది.

* ప్రజాసేవ కోసం జీవన సుఖాలను త్యాగం చేసే స్వేచ్ఛను కలిగి ఉంటారు.

S100. Ans (a)

Sol.

* సమాజంలోని కొందరు మిగతావారితో పోల్చితే ఎక్కువ శక్తియుక్తులను, సామర్థ్యాలను కలిగి ఉంటారు. ఈ సామర్థ్యాలు ఆర్థిక, విద్య, సాంస్కృతిక, రాజకీయపరమైనవి కావచ్చు.

* ఇదే సందర్భంలో కొందరు అల్పశక్తియుక్తులను, సామర్థ్యాలను కలిగి ఉండవచ్చు. దీనివల్ల సమాజంలో అసమానతలు నెలకొనును.

* సమాజంలో ఈ అసమానతల వల్ల కొన్ని అంతస్థులు లేదా స్థరాలు ఏర్పడును. దీనినే సామాజిక స్థిరీకరణ (Social Stratification) అంటారు.

* సామాజిక సమస్యలకు ప్రధాన కారణం అసమానతలు.

* సమానత్వం అనేది సమాంతర రేఖపై గీసిన విభాజ్యం అయితే అసమానత్వం అనేది నిలువురేఖపై గీసిన

* విభాజ్యము.

* అసమానత్వం అనేది నిలువు రేఖపై విభజించబడుతుంది.

* అసమానత్వం ఒకదానిపై ఒకటి స్తరీకరించబడి పొరలు పొరలుగా ఉంటుంది.

* భారతీయ సమాజంలో కులవ్యవస్థ స్తరీకరణకు మంచి ఉదాహరణ. అందుకే స్తరీకరణలో (అసమానత్వంలో) ఉన్నత, నిమ్న, పెద్ద, చిన్న, హోదాలు, అంతస్తులు ఉంటాయి.

* అసమానత్వంలో హెచ్చు-తగ్గులు, ఉన్నత-నిమ్న స్థాయి, హోదా అనేవి కనిపిస్తాయి.

S101. Ans (c)

Sol.

* బ్రిటీష్వారు భారతీయ సమాజంలో అనైక్యతను సృష్టించుటకు మతపరంగా, కులపరంగా విభజించి వారి మధ్య వ్యత్యాసాలను ఘర్షణలను పెంపొందించారు.

* బ్రిటీష్వారి విద్యావిధానం కూడా బ్రాహ్మణులు - బ్రాహ్మణేతరుల మధ్య చిచ్చు రగిల్చింది.

* బ్రిటీష్ విధానాల ద్వారా నిమ్నకులాలవారి అభ్యున్నతికి కృషిచేయటం రెండు కులాలమధ్య చిచ్చు రగిల్చింది. (నిమ్న - ఉన్నత కులాలవారి మధ్య).

* కులాల ప్రాతిపదికన అసెంబ్లీలో కేంద్ర సమితులలో ప్రాతినిధ్యం కల్పించాలని ప్రభుత్వాన్ని కోరినది - ఛత్రపతి సాహు. బ్రాహ్మణ ద్వేషంతో 1936, 37లలో ఏర్పడిన రాజకీయ పార్టీ - ద్రవిడ - మున్నెట్ర కజగం.

* స్థానిక స్వపరిపాలనా సంస్కరణలు ప్రవేశపెట్టినది - లార్డ్ రిప్పన్.

* స్థానిక పంచాయితీలలో ఎన్నికలు ప్రవేశించాయి.

* ఉన్నత కులాలు వారికి, నిమ్నకులాలవారికి ఘర్షణ ప్రారంభమైనాయి.

* ఇందులో ఎక్కువ ప్రాభల్యం అగ్రకులాలు అయిన కమ్మ, కాపు, రెడ్డి, క్షత్రియులకు మాత్రమే పరిమితం అయినది.

* జమీందారీ, ఇనాందారీ నశించినప్పటికీ వీరు ప్రజాస్వామ్య వ్యవస్థలో రాజకీయ నాయకులుగా కొనసాగారు. 1960-71లో జరిగిన ప్రత్యేక తెలంగాణ, ఆంధ్ర ఉద్యమాలు కుల ప్రాతిపదికగా ఉన్న ఉద్యమాలు అని కొంతమంది సమాజశాస్త్రవేత్తల అభిప్రాయం.

S102. Ans (d)

Sol.

* ప్రఖ్యాత్య శాస్త్రవేత్త టి.కె. ఓమన్ అభిప్రాయం ప్రకారం మతతత్వం ఆరు రూపాలలో కనిపిస్తుంది.

* వివిధ గిరిజన సమూహాలు లేదా ఇతర సమూహాలకు చెందిన వ్యక్తులు ఒక ప్రాబల్య మతంలో విలీనమయ్యే ప్రక్రియను విలీనకరణాత్మక మతతత్వం అంటారు.

* ఒక మతానికి సంబంధించిన వారు తమ మతం యొక్క సంక్షేమానికి, అభివృద్ధికి కార్యక్రమాలు చేపట్టి వారి అభివృద్ధికి కృషి చేయటం సంక్షేమాత్మక మతతత్వం అని అంటారు. ఉదాహరణ : క్రిస్టియన్ మిషనరీలు, పార్సీ మత సంస్థలు.

* ప్రస్తుతం ఉన్న మత సిద్ధాంతాలు, విశ్వాసాలు మిధ్య అని, ఒక నూతన మత సిద్ధాంతాన్ని, విశ్వాసాలను ప్రజలకు బోధించడాన్ని పురోగమన మతతత్వం అంటారు.

* ఒక మతం ఇతర మతాల పట్ల ద్వేషభావం కలిగి ఉండటం.

* ఒక మత సమూహం తమ మతానికి సంస్కృతికి సంబంధించిన ప్రత్యేకతను చాటుకోవడాన్ని, మరియు ప్రత్యేక రాష్ట్రాన్ని కోరుకోవడం. ఉదాహరణ: బోడో ఉద్యమం.

* ఇది ప్రత్యేక రాజకీయ అస్థిత్వాన్ని కోరుకుంటుంది. ప్రత్యేక దేశంగా ఉండటానికి ప్రయత్నిస్తుంది. ఉదాహరణ: నాగా, ఖలిస్థాన్.

S103. Ans (b)

Sol.

* ప్రాంతీయతత్వానికి దారితీసే అంశాలు బ్రిటీష్ వారు అన్ని ప్రాంతాలను విభజించడం ద్వారా మనపై ఆధిపత్యం సాధించడానికి కృషిచేసారు. అందులో భాగంగా ప్రాంతీయతత్వాన్ని కూడా రెచ్చగొట్టారు.

* సాంస్కృతిక వైవిధ్యం వల్ల సువిశాల భారతదేశంలో మతభిన్నత్వం, భాషాభిన్నత్వం, కులభిన్నత్వం, ఆహారపు అలవాట్లు, ఆచారాలు, సాంప్రదాయాలు, కట్టుబాట్లు, జానపదరీతులలో భిన్నత్వం ఉన్నదని గతంలో చదువుకున్నాము. ఈ సాంస్కృతిక భిన్నత్వం ప్రాంతీయతత్వానికి దారితీసింది.

* చారిత్రక కారణాలు - పూర్వకాలం నుండి ఆర్యులు, ద్రావిడులు అనే బేధం భారతదేశంలో కనిపిస్తుంది. ఉత్తర భారతదేశంలో ఉన్న చక్రవర్తులు చాలామంది దక్షిణ భారతదేశాన్ని జయించారు.

* ఉత్తర భారతదేశం వారు దక్షిణ భారతదేశంపై ఆధిక్యత సంపాదించడం వలన వీరిద్దరి మధ్య ఘర్షణలు ప్రారంభమయినాయి.

* భౌగోళిక కారణాలు - భౌగోళిక కారణాలు ప్రజల అలవాట్లకు కారణమవుతాయి. ప్రజల అలవాట్లు వాళ్ళ జీవితాన్ని ప్రభావితం చేస్తాయి. ఈ తేడాలను బట్టి వ్యక్తుల మధ్య విభేదాలు,ద్వేషభావాలు ఏర్పడుతాయి.

* రాజకీయ కారణాలు - రాష్ట్రాల సామాజిక, ఆర్థిక రాజకీయ వ్యవస్థలు ప్రాంతీయతత్వ దిశగా పనిచేయడం దీనికి కారణమయింది. ప్రాంతీయ ప్రభుత్వాల ఏర్పాటు దిశగా ప్రాంతీయ పార్టీలు పనిచేస్తాయి. పార్టీలు ప్రాంతీయ అభిమానాన్ని ఉపయోగించుకొని అధికారంలోకి రావడానికి ప్రయత్నించారు.

* అభివృద్ధి తక్కువగా ఉండడం, ఆర్థికాభివృద్ధి రేటు తక్కువగా ఉండటం.

S104. Ans (a)

Sol.

* వరకట్న నిషేధ చట్టం (Dowry Prohibition Act - 1961) భారతదేశమంతా 1961 జూలై 1 నుండి అమలులోకి వచ్చింది.

* ఈ చట్టం ప్రకారం కట్నం ఇచ్చిన వ్యక్తికి, తీసుకునే వ్యక్తికి 5 సం॥రాలు తగ్గకుండా కారాగారశిక్ష లేదా 15,000 కు తగ్గకుండా జరిమాన విధించవచ్చు.

* మహిళ మరణం వరకట్న మరణంగా పరిగణించాలంటే 7 సం||ల వివాహ జీవితం అవసరం.

* The Medical Termination of Pregnancy Act (MTP) – 1971 ఆరోగ్య కారణంగా జీవితానికి ప్రమాదం ఏర్పడినప్పుడు, మంచి సంతానం పొందడానికి వికలాంగులు పుట్టకుండా నివారించడానికి బలవంతంగా చెరిచినందు వల్ల గర్భం ధరించినపుడు చట్టరీత్యా గర్భాన్ని తొలగించుకోవడానికి అవకాశం ఉన్నది.

* MTP సవరణ చట్టం-2021 ప్రకారం అసాధారణ పరిస్థితుల్లో గర్భం దాల్చిన మహిళలు గర్భస్రావం (Abortion) చేయించుకోవచ్చు.

* సురక్షితంగా, చట్టపరంగా 20-24 వారాల్లోపు గర్భస్రావం చేయించుకునే హక్కు మహిళలందరికీ ఉందని సుప్రీంకోర్ట్ 2022 సెప్టెంబర్ 29న తీర్పునిచ్చింది.

* ఇందులో వివాహితులు, అవివాహితులు అనే వివక్ష చూపడం రాజ్యాంగంలోని ఆర్టికల్ 14కు పూర్తి విరుద్ధమని, MTP కింద పెళ్లయిన వారితో సమాన హక్కులుంటాయని స్పష్టం చేసింది.

* గర్భస్థ పూర్వ మరియు గర్భస్థ పిండ ప్రక్రియ (లింగ ఎంపిక నిషేధ) చట్టం – 1994 అమలు : 1996 జనవరి 1, దీని నియమాలు 1996 లో అమలులోకి వచ్చినవి. ఇది ఫీమేల్ ఫీటిసైడ్ (గర్భస్థ ఆడశిశువుల హత్యలను నిరోధించే చట్టం.

* ఇండియాలో మొదటిసారిగా ఈ రకమైన చట్టాన్ని చేసిన రాష్ట్రం - మహారాష్ట్ర (1988).

* లింగ నిర్ధారణకు తోడ్పడే 'ఆమ్నియోసెంటాసిస్'ను, క్రానిక్ విల్లై బయాప్సీ (CVB) వంటి పరీక్షలు చేయుట నేరం, అనగా భ్రూణ హత్యల నివారణ (Female Foeticide) ముఖ్య ఉద్దేశ్యం.

* 'ఆమ్నియోసెంటాసిస్'ను జన్యుపరమైన వ్యాధులను (డౌన్స్ సిండ్రోమ్) నిర్ధారించడానికి మొదటగా ఉపయోగించినది - AIIMS (1975)

* పై పరీక్షలు నిర్వహించే వైద్యులు, సంస్థలు తప్పనిసరిగా జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి (DMHO) వద్ద నమోదు చేయించుకోవాలి.

* సెక్షన్-3 ప్రకారం లింగపరమైన గర్భనిరోధక చర్యలు (Sex Selective Abortions) నిషేధం.

* సెక్షన్-4 ప్రకారం 'ఆమ్నియోసెంటాసిస్ 'ను జన్యుసంబంధిత వ్యాధులు, స్త్రీ వ్యాధుల నిర్ధారణ, చికిత్సకు మాత్రమే నిర్వహించాలి. ఈ చట్టం ప్రకారం 3 సంవత్సరాలు జైలు శిక్ష మరియు 10 వేల జరిమానాను విధిస్తారు.

S105. Ans (c)

Sol.

* పేదరికం భారతదేశంలో ప్రతి ఐదుగురిలో ఒకరు పేదరికపు రేఖకు దిగువన జీవిస్తున్నారు.

* కొంతమంది విషయంలో వీరు కుటుంబంను పోషించటంలో ప్రధాన పాత్ర పోషిస్తున్నారు.

* తల్లిదండ్రులకు ఉపాంత ఆదాయంగా కూడా పనిచేస్తున్నారు.

* చౌక ధరన శ్రమ లభ్యత - బాల కార్మికులను వివిధ ప్రదేశాలలో పనికి కుదుర్చుకోవడానికి గల కారణం, వారికి వేతనాలు తక్కువ ఇచ్చి ఎక్కువ శ్రమను పొందవచ్చు అనే భావన.

* అందువలన కూడా బాలకార్మికులు పెరిగిపోతున్నారు.

* వారి ద్వారా ఈ పరిశ్రమలు అధికలాభాన్ని పొంది, విదేశీ మారక ద్రవ్యాన్ని కూడా సంపాదిస్తున్నారు. ప్రభుత్వం దీనిని అరికట్టింది.

* స్కూలు సదుపాయాలు లేకపోవటం - వసతుల కొరత వలన స్కూళ్ళలో డ్రాక్అవుట్ల శాతం పెరిగింది. వారి నివాస ప్రాంతాలకు దగ్గరలో పాఠశాలలు లేకపోవడం

* తల్లిదండ్రులు నిరక్షరాస్యులుగా ఉండటం వలన పిల్లలను కూడా నిరక్షరాస్యులుగా మరియు బాలకార్మికులగా మార్చివేస్తున్నారు.

* సాంప్రదాయంగా వస్తున్న కులవ్యవస్థ బాలలను సాంప్రదాయ వృత్తులవైపు తీసుకువెళ్ళి బాలకార్మిక వ్యవస్థలోకి నెట్టివేసింది.

* సామాజిక, ఆర్థిక కారణాలు కొన్ని మతాలలో జనాభా సమస్య ఎక్కువగా ఉండటం (ముస్లింలు), నిరుద్యోగ సమస్య, చిన్నపిల్లల ద్వారా వచ్చిన ఆదాయం కుటుంబాదాయానికి తోడవుతుందన్న భావన వలన బాలకార్మిక వ్యవస్థ ప్రోత్సహించబడింది.

* బాలకార్మికులకు అనుకూలమైన పరిశ్రమలు - కొన్నిరకాల పరిశ్రమలలో పెద్దవారికన్నా చిన్నపిల్లలే చురుగ్గా పనిచేస్తారన్న భావన వలన బాలకార్మిక వ్యవస్థ ప్రోత్సహించబడుతోంది.

S106. Ans (b)

Sol.

* ఆర్టికల్ 15(3) : మహిళలు, బాలల సంక్షేమం కొరకు ప్రత్యేకచట్టాలు చేయాలి

* ఆర్టికల్ 21(ఎ) : 6 నుండి 14 సంవత్సరాల పిల్లలకు ఉచిత నిర్బంధ విద్య అనేది ప్రభుత్వ భాధ్యత

* ఆర్టికల్ 23(1) : 14 సంవత్సరాలలోపు బాలబాలికలను అమ్మడం, కొనడం నేరం.

* ఆర్టికల్ 24 : 14 సంవత్సరాలలోపు పిల్లలను ప్రమాదకర పనులలో పెట్టుకోవడం నేరం.

* ఆర్టికల్ 39(ఇ) : బాలకార్మికుల ఆరోగ్యం, శ్రమ దుర్వినియోగం కాకుండా చూడటం ప్రభుత్వ బాధ్యత.

* ఆర్టికల్ 45: 6 సంవత్సరాలలోపు బాలబాలికల ఆరోగ్యరక్షణ మరియు ఉచితవిద్య అందివ్వాలి.

* ఆర్టికల్ 46: షెడ్యూల్డ్ కులాలు, తెగల విద్యాభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ అవసరం.

* ఆర్టికల్ 47: చిన్నపిల్లలకు ప్రభుత్వం పౌష్టికాహారం అందించాలి.

S107. Ans (b)

Sol.

* ప్రస్తుతం ఉన్న సామాజిక దృశ్యం యువతలో ఆందోళన మరియు నిరాశను పెంచుతుంది. నిరుద్యోగం, విద్యావ్యవస్థ, రాజకీయ అవినీతి, అడ్మిషన్విధానం, విలువ వ్యత్యాసాలు, అధికారం లేదా ప్రభుత్వానికి వ్యతిరేకంగా యువత నిరసనలు చేయడానికి దారితీసే అనేక సమస్యలలో కొన్ని.

* 21-35 వయస్సు చాలా ముఖ్యమైనది, ఎందుకంటే ఇది కవ్యక్తి అనుభవాన్ని సేకరించి తగిన నిర్ణయాలు తీసుకోవడానికి మార్గం సుగమం చేస్తుంది.

* దిక్కుతోచని సాంఘికీకరణ మరియు కుటుంబ సమస్యలు - తల్లిదండ్రులుతమ పిల్లలను సమాజ సంస్కృతికి అనుగుణంగా పెంచడంలో విఫలమవుతారు, దీని కారణంగా యువత దారి తప్పిపోతారు.

* రాజకీయ మరియు సామాజిక అసమానతలు - ప్రస్తుతం ఉన్న రాజకీయ మరియు సామాజిక వ్యవస్థపై యువతకు బలమైన ధిక్కారం ఉంది. కాబట్టి, వారు ఎల్లప్పుడూ ఉన్న వ్యవస్థను ఖండించడానికి సిద్ధంగా ఉన్నారు.

* లోపభూయిష్ట విద్యా విధానం - ప్రస్తుత విద్యా విధానం మంచి జీతంతో కూడిన ఉద్యోగాన్ని పొందే ప్రమాణాలను నెరవేర్చడం లేదు.

* నిరుద్యోగం చదివిన విద్యయువతకు ఆర్థికంగా స్వయం సమృద్ధిగల ఉద్యోగాలను అందించదు. అంతేకాకుండా యువత ఉపాధి అవసరాలను తీర్చడంలో ప్రభుత్వం విఫలమవుతోంది.

* రాజకీయనాయకులువిద్యార్థి శక్తినిదుర్వినియోగంచేస్తున్నారు కొంతమంది చిత్తశుద్ధి లేని రాజకీయ నాయకులు తమ రాజకీయ ప్రయోజనాలను సంతృప్తి పరచడానికి యువశక్తిని ఉపయోగించుకుంటారు.

* యువత రాజకీయ నాయకుల చేతుల్లో కీలు బొమ్మలుగా మారి వారి స్వార్థ అవసరాలను తీర్చుకుంటున్నారు.

* కమ్యూనికేషన్ లేక పోవడం విద్యార్థులు మరియు ఉపాధ్యాయుల మధ్య కమ్యూనికేషన్ అంతరం అశాంతికి దారి తీస్తుంది.

* విలువలలో వ్యత్యాసాలు - యువత వారి స్వభావంలో హేతువాదం మరియు వారి విధానం ఆచరణాత్మకమైనది. వారు పాత విలువలు మరియు సంస్కృతులను వ్యతిరేకిస్తారు మరియు కొత్తవాటిని స్థాపించడానికి ప్రయత్నిస్తారు.

S108. Ans (a)

Sol.

* విద్యార్థుల ఆందోళనలు 2రకాలుగా వర్గీకరించారు.

1. విద్యార్థి ఆధారిత ఆందోళనలు మరియు

2. సమాజ ఆధారిత ఆందోళనలు.

* మొదటిది కళాశాల/విశ్వవిద్యాలయ స్థాయిలో మరియు జాతీయస్థాయిలో సమస్యలను కలిగి ఉంటుంది.

* రెండోది రాష్ట్ర/దేశరాజకీయాలు మరియు విధానాలు మరియు కార్యక్రమాలపై ఆసక్తిని కలిగి ఉంటుంది.

* విద్యార్థి-ఆధారిత ఆందోళనలు సాధారణంగా నిరంతరాయంగా ఉంటాయి మరియు విలువ-ఆధారితంగా కాకుండా సమస్య-ఆధారితంగా ఉంటాయి.

* ఉదాహరణకు, ఒక విశ్వవిద్యాలయం యొక్క నిర్దిష్ట వైస్-ఛాన్సలర్ను తొలగించాలని విద్యార్థులు ఉద్యమిస్తారు కానీ భారతదేశంలోని విశ్వవిద్యాలయాలలో వైస్-ఛాన్సలర్లను ఎంపికచేసే విధానంలో మార్పు కోసం వారు ఎప్పటికీ పోరాడరు.

* అదేవిధంగా, వారు నిర్దిష్ట సంవత్సరానికి పరీక్షలను వాయిదా వేయాలని పోరాడుతారు కానీ పరీక్షా విధానాన్ని పునర్నిర్మించాలని వారు ఉద్యమించరు.

S109. Ans (d)

Sol.

* సమాంతర మేనరికం అనగా ఒక వ్యక్తి తన తండ్రి సోదరుడి సంతానాన్ని కానీ, తల్లి సోదరి సంతానాన్ని కాని వివాహం చేసుకోవలసి ఉంటుంది. ఇది ముస్లిం వివాహంలో కనిపిస్తుంది.

* సహపార్శ్వ మేనరిక వివాహం ఒక వ్యక్తి తన తండ్రి సోదరిని కానీ, లేదా తన తల్లి సోదరుడిని కానీ వివాహం చేసుకోవటం.

* సహపార్శ్వ మేనరిక వివాహం మాతృవంశీయ మేనరికం అనగా తన తల్లి సోదరుడిని వివాహం చేసుకోవటం (మేనమామను)

* పితృవంశీయ మేనరికం (Patriarchal cross cousin marriage) : అనగా తన తండ్రి సోదరిని వివాహం చేసుకోవటం (మేనత్తను)

* ద్విపార్శ్వ మేనరికం తల్లి సోదరుని కుమార్తెను కానీ, తండ్రి సోదరి కుమార్తెను కానీ వివాహం చేసుకోవటం. ఉదా : మేనత్త కూతురు, మేనమామ కూతురు.

S110. Ans (d)

Sol.

* సమాజ శాస్త్రవేత్తలు బంధుత్వ విధానాలను ఈ క్రింది విధంగా గుర్తించారు.

1. వైవాహిక బంధుత్వం (Affinal Kinship)

2. ఏకరక్త బంధుత్వం (Consanguineal Kinship)

3. దత్తత ద్వారా బంధుత్వం (By Adoption)

* వైవాహిక బంధుత్వం : వివాహం ద్వారా ఏర్పడే బంధుత్వంను వైవాహిక బంధుత్వం అని పిలుస్తారు. దీని ద్వారా ఇద్దరు అపరిచిత / పరిచిత వ్యక్తులకే కాక వారి కుటుంబాల మధ్య కూడా బంధుత్వం ఏర్పడుతుంది.

* ఉదా : భార్య-భర్త, అత్త - మామ, వదిన - మరదలు, బావ - మరిది.

* ఏకరక్త బంధుత్వం : ఒకే రక్త సంబంధం కలిగిన వ్యక్తుల మధ్య ఉండే బంధుత్వాన్ని ఏకరక్త బంధుత్వంగా పిలుస్తారు.

* ఒకే తల్లి పిల్లలు అయినప్పటికీ దత్తత ద్వారా బంధుత్వం కలిగితే వారిని ఏకరక్త బంధువులు అని పిలవలేము.

* ఉదా : సోదరుడు - సోదరి, తల్లి - కొడుకు, తండ్రి - కూతురు.

* దత్తత ద్వారా బంధుత్వం : దత్తత తీసుకోవడం ద్వారా ఏర్పడే బంధుత్వం.

* నీలగిరిలో తోడాలు బహుభర్తృత్వం పాటిస్తారు. పుట్టిన బిడ్డకు తండ్రి ఎవరో నిర్ధారించేందుకు వారు ధనుర్బాణోత్సవం నిర్వహిస్తారు. కుటుంబం ఏర్పడటానికి బంధుత్వం పునాది.

S111. Ans (b)

Sol.

* రాష్ట్రంలో 2001లో షెడ్యూల్డు కులాల జనాభా 74.28 లక్షలు ఉండగా 2011లో 84.69 లక్షలకు పెరిగింది. అనగా 14.01% వృద్ధి నమోదైంది.

* 2011 జనాభా లెక్కల ప్రకారం ఆంధ్రప్రదేశ్ మొత్తం జనాభాలో ఎస్.సి జానాభా 17.8%

* రాష్ట్రంలోని ఎస్.సి జానాభాలో 79.98% గ్రామీణ ప్రాంతాలలో నివసిస్తున్నారు.

* ఎస్.సి కులంలో స్త్రీ, పురుష నిష్పత్తి 100% ఇది రాష్ట్ర స్త్రీ, పురుష నిష్పత్తి 996 కంటే ఎక్కువ.

* రాష్ట్ర సగటు అక్షరాస్యత రేటు 67.41% కాగా, ఎస్.సిలలో అక్షరాస్యత రేటు 64.47%

* జిల్లాలోని మొత్తం జనాభాలో ఎస్.సి జనాభా శాతం అతి తక్కువగా ఉన్న జిల్లా విశాఖపట్నం ఈ జిల్లా జనాభాలో ఎస్.సిల శాతం 7.68%.

* ప్రకాశం జిల్లా జనాభాలో అత్యధికంగా ఎస్.సి జనాభా 23.19% ఉంది.

*	ఎస్.సిలలో అక్షరాస్యత రేటు అతి తక్కువగా ఉన్న జిల్లా కర్నూల్.

*	ఎస్.సిలలో అక్షరాస్యత రేటు అధికంగా ఉన్న జిల్లా పశ్చిమ గోదావరి.

S112. Ans (b)

Sol.

*	జాతీయ ఎస్సీ, ఎస్టీల ఆర్థికాభివృద్ధి సంస్థను భారత ప్రభుత్వం కంపెనీల చట్టం 1956 సెక్షన్ 25 ప్రకారం ఏర్పాటు చేసింది. ఈ సంస్థ సామాజిక న్యాయం, సాధికారత మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో పని చేస్తుంది.

*	ఉద్దేశ్యం : బీపీఎలు దిగువన ఉన్న ఎస్సీలను అభివృద్ధి చేయడానికి (ఆర్థికంగా).

*	భారత సామాజిక జీవనంలో కుల వ్యవస్థ ప్రముఖమైన పాత్ర పోషిస్తుంది.

*	కులవ్యవస్థకు ఆధారం వర్గవ్యవస్థ.

*	వృత్తి విభజన కులవ్యవస్థకు ఒక ప్రధాన కారణంగా చెప్పవచ్చు.

*	వృత్తులలోని స్థాయిలను, హోదాలను, స్వభావమును బట్టి ఎక్కువ, తక్కువ కులాలుగా భారతీయ సమాజం విభజించబడింది.

*	స్వాతంత్ర్యోద్యమ కాలంలో పెల్లుబికిన హేతువాద భావజాలం కారణంగా రాజ్యాంగ నిర్మాతలు బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం రాజ్యాంగంలో కొన్ని ప్రత్యేక రక్షణలు పొందుపరిచారు.

*	బడుగు, బలహీన వర్గాలను రాజ్యాంగంలోని షెడ్యూల్లో చేర్చి వారికి ప్రత్యేకహోదా కల్పించడం జరిగింది.

*	వీరినే షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలుగా పిలుస్తారు. వీరిని దళితులు అని కూడా పిలుస్తారు.

*	షెడ్యూల్డ్ కులస్థులను "హరిజనులు" అని నామకరణం చేసినది మహాత్మగాంధీ.

*	షెడ్యూల్డ్ కులాలు అనే పదాన్ని మొదటగా వ్యక్తపరచినది సైమన్ కమిషన్.

S113. Ans (C)

Sol.

*	జాతీయ గిరిజన విధానం 2006లో రూపొందించబడింది. ఇది గిరిజనుల సమస్యలకు సంబంధించినది.

*	షెడ్యూల్డ్ సంప్రదాయాలను, హక్కులను, వారికి కల్పించబడుతున్న మినహాయింపులను సంరక్షించడం.

*	షెడ్యూల్డ్ తెగల భూములను అన్యాక్రాంతం కాకుండా నిరోధించడం. షెడ్యూల్డ్ తెగల వారికి అటవీ హక్కులు కల్పించడం.

* తరలింపు, పునరావాస సమస్యలను సులభతరం చేయడానికి శాసన నిర్మాణం (Legislative Frame) ఏర్పాటు చేయాలి.

* స్వయం పరిపాలనను ప్రోత్సహించడానికి గిరిజన తెగలకు సాధికారత కల్పించడం.

* రాజకీయ రంగంలో అన్ని స్థాయిలలో షెడ్యూల్డ్ తెగలు క్రియాశీల పాత్ర పోషించడానికై అవసరమైన రాజకీయ హక్కులను సంరక్షించడం.

* మానవ అభివృద్ధి సూచీలో (హెచ్ ఐ) గిరిజన తెగలను ఉన్నత స్థాయికి చేర్చడం.

* షెడ్యూల్డ్ తెగలకు ఆరోగ్య సదుపాయాలు, రక్షిత మంచినీరు, పారిశుధ్య వసతులను కల్పించడం.

* క్రీడల్లో అన్ని స్థాయిలలో షెడ్యూల్డ్ తెగలు పాల్గొనేలా ప్రోత్సహించడం.

* గిరిజన హస్తకళలు, సంస్కృతి మరియు ఇతర ఉత్పత్తులను అభివృద్ధి పరచడం, తగిన ప్రాచుర్యం కల్పించడం.

* సాంఘిక, భౌగోళిక భేదాలు లేకుండా ప్రజలందరికీ సమానంగా ఆరోగ్య సౌకర్యాలు కల్పించడం.

* ప్రజా ఆరోగ్య రంగంలో కేంద్ర ప్రభుత్వం యొక్క ఆర్థిక సహాయాన్ని, పెట్టుబడులను పెంపొందించడం. తగిన ఆర్థికస్థాయి గల జనాభాకి మరింత మెరుగైన ఆరోగ్య సేవలు అందించడానికై ప్రైవేట్ రంగాన్ని ప్రోత్సహించడం.

* ప్రాథమిక స్థాయిల్లో వ్యాధుల నివారణ పట్ల గణనీయమైన శ్రద్ధ వహించడం. మితిమీరిన ఔషధ వినియోగాన్ని నియంత్రించడం. సాంప్రదాయ చికిత్సా విధానాలను ప్రోత్సహించడం.

* గిరిజనులకు సంబంధించిన మేధో పరమైన సంపత్తిని (Intellectual Properties-IP) సంరక్షించడం, నిల్వ చేయడం. ఆ సంచార, పాక్షిక సంచార గిరిజన తెగలను అభివృద్ధిపరచటం.

* ఆదిమ గిరిజన తెగలను (Primitive Tribal Groups-PTG's) అభివృద్ధిపరచటం.

* కొత్తగా గిరిజనులుగా చేర్చమని వస్తున్న డిమాండ్ ఆపి, వాటి హేతుబద్ధతను పరిగణలోకి తీసుకోవడం.

S114. Ans (a)

Sol.

* మొరార్జీ దేశాయ్ ప్రభుత్వం 1978వ సం||లో బీపీ మండల్ అధ్యక్షతన కమిషన్ను ఏర్పాటు చేసింది.

* 1979, జనవరి 1న రాష్ట్రపతి అధికారికంగా ఆమోదించారు.

* 13 ఆగస్ట్, 1990న వీపీ సింగ్ ప్రభుత్వం ఆమోదించింది.

* దీనిని సవాల్ చేస్తూ ఇందిరాసహానీ సుప్రీంకోర్టుకి వెళ్ళింది.

* దీనిని విచారించిన సుప్రీంకోర్టు, ఓబీసీలకు కల్పించే రిజర్వేషన్స్ రాజ్యాంగబద్ధమేనని, జాతీయ స్థాయిలో ఓబీసీ కమిషన్ ఏర్పాటు చేయాలని సూచించింది.

* ఓబీసీలలో వార్షికాదాయం '6' లక్షలకు మించిన క్రిమిలేయర్గా పరిగణిస్తారు. వీరికి రిజర్వేషన్స్ వర్తించవు.

* జాతీయ వెనుకబడిన తరగతుల ఆర్థిక అభివృద్ధి సంస్థ 1992లో ఏర్పాటైనది.

* జాతీయ వెనుకబడిన తరగతుల కమిషన్ 1993 చట్టం 1993, ఏప్రిల్ 2 నుండి అమలు చేయబడింది.

* మొదటి అధ్యక్షుడు - ఆర్.ఎన్. ప్రసాద్

* ప్రస్తుత అధ్యక్షుడు- డా॥ హంసరాజ్ గంగారాం హకీర్

S115. Ans (c)

Sol.

* అధికరణ 29 :

* పౌరుల్లో విశిష్టమైన భాష, సొంత లిపి లేదా సంస్కృతి కలిగిన వర్గానికి దాన్ని కాపాడుకునే ప్రాథమిక హక్కు ఉంది.

* ప్రభుత్వం నిర్వహించే లేదా ప్రభుత్వం సహాయంతో నిర్వహించే విద్యాసంస్థలలో కుల, మత, జాతి, భాషాపరమైన కారణాలతో ఏ వ్యక్తికి ప్రవేశాన్ని నిరాకరించకూడదు.

* అధికరణ 30 :

* అన్ని మతపరమైన, భాషాపరమైన మైనారిటీలకు తమ సొంత విద్యాసంస్థలను స్థాపించుకొని, వాటిని నిర్వహించుకునే హక్కు ఉంది.

* మైనారిటీలు తమ సంతానానికి తమ మాతృభాషలలో విద్యను బోధించుకునే హక్కు పై హక్కులోనే ఇమిడి ఉందని సుప్రీంకోర్టు ఒక ఉత్తర్వులో స్పష్టం చేసింది.

* మైనారిటీ విద్యాసంస్థలకు చెందిన ఆస్తులను ప్రభుత్వం నిర్బంధంగా స్వీకరించేటప్పుడు నిర్ణయించే నష్టపరిహారం మొత్తం ఆ మైనారిటీకి మతపరంగా కానీ, భాషాపరంగా కానీ రాజ్యాంగబద్ధంగా సంక్రమించిన ప్రాథమిక హక్కును పరిమితం చేయరాదు, రద్దు చేయరాదు.

* ప్రభుత్వ విద్యాసంస్థలకు గ్రాంట్లను మంజూరు చేసేటప్పుడు కొన్ని విద్యాసంస్థలు మతపరమైన, భాషాపరమైన మైనారిటీ యాజమాన్యం నిర్వహణలో ఉన్న కారణంగా ఆ సంస్థల పట్ల వివక్ష ప్రదర్శించరాదు.

S116. Ans (d)

Sol.

* 0 నుండి 6 సంవత్సరాల లోపు పిల్లలు పౌష్టికాహార, ఆరోగ్యస్థితిని మెరుగుపరచడానికి, వారి మానసిక, భౌతిక మరియు సామాజిక వికాసానికి కేంద్ర ప్రభుత్వ ప్రయోజకత్వంలో అమలు చేస్తున్న ఏకైక అతిపెద్ద కార్యక్రమం సమీకృత శిశు వికాస సేవల పథకం (ICDS Scheme).

* ఈ పథకం ద్వారా సేవలు అందించడం జరుగుతోంది.

* 0 నుండి 6 సంవత్సరాల మధ్య వయసున్న పిల్లలు, గర్భిణీ మరియు బాలింత స్త్రీలకు అనుబంధ పౌష్టికాహార కార్యక్రమం.

* పిల్లలకు ప్రీ-స్కూల్ ఎడ్యుకేషన్

* ఇమ్మ్యూనైజేషన్

* ఆరోగ్య తనిఖీలు

* రిఫరల్ సేవలు

* పిల్లలు, మహిళలు, కిశోర బాలికలకు ఆరోగ్యం & పౌష్టికాహారం, విద్య.

* రాష్ట్రంలో మొత్తం 31,711 ప్రధాన ఆరోగ్య & పౌష్టికాహార కేంద్రాలు ఉన్నాయి.

* వాటిలో 25,326 అంగన్వాడీ కేంద్రాలు గ్రామీణ ప్రాంతాలలో 3,716 పట్టణ ప్రాంతాలలో 2,669 గిరిజన ప్రాంతాలలో ఉన్నాయి.

* వీటికి తోడు మరో 3,989 మినీ అంగన్వాడీ కేంద్రాలు కూడా నిర్వహించబడుతున్నాయి.

* వీటిలో 3,160 అంగన్వాడీ కేంద్రాలు గ్రామీణ ప్రాంతాల్లో, 42 అంగన్వాడీ కేంద్రాలు పట్టణ ప్రాంతాల్లో, 787 గిరిజన ప్రాంతాల్లో నడపబడుతున్నాయి.

* వీటి ద్వారా మొత్తం 5,66,917 మంది మహిళలు 19,05,385 మంది పిల్లలు లబ్ధి పొందుతున్నారు.

S117. Ans (b)

Sol.

* బాల కార్మికుల పట్ల జాతీయ విధానం 1987లో రూపొందించబడింది.

* దీని ప్రకారం 1988లో పనిచేసే పిల్లల కోసం జాతీయ బాలకార్మిక ప్రాజెక్ట్ ప్రారంభించబడింది (NCLP)

* ఇది హానికర పరిశ్రమల్లో పనిచేసే బాలకార్మికులపై ప్రత్యేక దృష్టి పెట్టినది

* బాలకార్మిక చట్టాలను పకడ్బంధీగా అమలు పరచడానికి తగిన శాసన కార్యాచరణ ప్రణాళిక రూప కల్పన

* బాలకార్మికులను విముక్తి చేసి వారిని అభివృద్ధి చేసే కార్యక్రమాల పట్ల శ్రద్ధ వహించడం

* బాలకార్మికులు పెద్ద సంఖ్యలో కేంద్రీకృతమై ఉన్న ప్రాంతాల్లో వీరి సంక్షేమం కొరకు ప్రాజెక్టు ఆధారిత కార్యాచరణ చేపట్టడం.

S118. Ans (a)

Sol.

* రవాణా సంబంధ సమస్యలు : రోడ్డు సిగ్నల్స్, ఆడియో విజువల్ ప్రకటనలను వీరు చూడలేరు, వినలేరు. వీరి కోసం ప్రత్యేక రవాణాను ఇంకా పూర్తిస్థాయిలో ప్రారంభించలేదు.

* దేశంలో మొట్టమొదటి అంధుల స్నేహపూర్వక రైల్వేస్టేషన్ మైసూర్ రైల్వేస్టేషన్.

* దేశంలో మొట్టమొదటి బ్రెయిలీ లిపిలో సదుపాయాలు గల ట్రైన్ మైసూర్ ఎక్స్ ప్రెస్

* రోడ్డు ఆక్రమణదారుల నుండి సమస్యలు : చిల్లర వర్తకులు పాదచారుల బాటను ఆక్రమించడం వలన వీరు ఇబ్బందులకు గురిఅవుతున్నారు.

* విద్యా సమస్యలు : బ్రెయిలీ లిపిలో పుస్తకాల కొరత, ప్రత్యేక పాఠశాలలు మరియు ఉపాధ్యాయుల కొరత వీరిని వేధిస్తున్నటువంటి సమస్యలు.

* సమాచార సమస్యలు : సమాచారాన్ని చూడలేకపోవడం, వినలేకపోవడం మరియు చెప్పలేకపోవడం ప్రధాన సమస్యలుగా నిలిచాయి. వీరికి ప్రత్యేకమైన దినపత్రికలు మరియు వారపత్రికలు లేకపోవడం వలన వీరికి పూర్తి సమాచారం చేరడం లేదు.

* నిర్మాణ సంబంధ సమస్యలు : భారతదేశం వంటి అభివృద్ధి చెందుతున్న దేశాల్లో వీరికి ప్రత్యేకమైన శౌచాలయాలు, లిఫ్టు పూర్తిస్థాయిలో లేవు.

* ఎత్తైన కట్టడాలు మరియు మెట్లు వీరికి అవరోధాలుగా నిలుస్తున్నాయి.

* అంతర్జాతీయ ప్రమాణాలు కలిగినచోట్ల మాత్రమే వికలాంగుల కొరకు ప్రత్యేకమైన నిర్మాణవసతులు ఏర్పాటు చేస్తారు.

S119. Ans (a)

Sol.

* వికలాంగుల పట్ల జాతీయ విధానం 2006లో స్వీకరించబడినది.

* ఇది వికలాంగులను విలువైన మానవ వనరులుగా గుర్తించింది.

* ప్రాథమిక దశలోనే వికలాంగత్వాన్ని గుర్తించి చికిత్స, కౌన్సిలింగ్, సహాయ పరికరాలను అందించడం

* వృత్తిపరమైన శిక్షణనివ్వడం

* ప్రభుత్వ, ప్రైవేట్ రంగాల్లో కానీ, స్వయం ఉపాధి ద్వారా గానీ సమాజంలో గౌరవప్రదమైన జీవితాన్ని గడపడానికి తగిన ఆర్థిక పునరావాసాన్ని కల్పించడం
* పునరావాస నిపుణులను వృద్ధిపరచడం
* అడ్డం లేని వాతావరణాన్ని, పరిస్థితులను కల్పించడం

S120. Ans (a)

Sol.

* జగనన్న విద్యా కానుక పేరు తో అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో 1 నుంచి పదో తరగతి వరకు విద్యార్థులందరికీ మూడు జతల యూనిఫారాలు, నోట్బుక్లు, పాఠ్య పుస్తకాలు, ఒక జత బూట్లు, రెండు జతల సాక్సు, బెల్ట్, స్కూల్ బ్యాగ్లను ప్రభుత్వం అందజేస్తుంది.
* రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 39.70 లక్షల మంది విద్యార్థులకు ఈ పథకం ప్రయోజనం చేకూరుస్తుంది
* మరియు ప్రభుత్వ పాఠశాలలు పునఃప్రారంభమయ్యే మొదటి రోజున విద్యార్థులకు 7 అంశాలను అందించడానికి సమగ్ర శిశు అభియాన్ ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు చేయబడ్డాయి.
* విద్యార్థులకు ఉచితంగా బస్సు సౌకర్యం కూడా ప్రభుత్వం కల్పిస్తుందన్నారు.
* విద్యార్థులు ఇంగ్లీష్ మీడియం లేదా తెలుగు మీడియంలో దేనిలోనైనా చేరవచ్చని కూడా గమనించాలి.
* అయితే ఆంగ్ల మాధ్యమం బోధించే ప్రతి తరగతి గదిలో తెలుగును తప్పనిసరి చేసింది.
* 1 నుంచి 10వ తరగతి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు.

S121. Ans.(a)

Sol. ఇచ్చిన బొమ్మలలో a సమస్య సరిపోతోంది

S122. Ans.(d)

Sol.

ఆంధ్రప్రదేశ్ లో సంక్రాంతి పండుగను కేరళలో ఓనమ్ అని అంటారు

S123. Ans.(b)

Sol. సాపేక్ష సాంద్రత అనేది పరిమాణం అంటే దానికి యూనిట్ లేదు. ఇది 4 డిగ్రీల సెల్సియస్ వద్ద నీటి సాంద్రతకు ఒక పదార్థ సాంద్రత యొక్క నిష్పత్తిగా నిర్వచించబడింది.

• స్థానభ్రంశం మీటర్లు లేదా అడుగుల వంటి పొడవు యూనిట్లను కలిగి ఉంటుంది.

• పీడనం ప్రతి యూనిట్ ప్రాంతానికి పాస్కల్స్ లేదా చదరపు అంగుళానికి పౌండ్‌లు వంటి శక్తి యూనిట్లను కలిగి ఉంటుంది.

• సాంద్రత ఒక క్యూబిక్ మీటర్‌కు కిలోగ్రాములు లేదా క్యూ-బిక్ సెంటీమీటర్‌కు గ్రాములు వంటి యూనిట్ వాల్యూమ్‌కు ద్రవ్యరాశి యూనిట్లను కలిగి ఉంటుంది.

S124. Ans.(a)

Sol.ఇచ్చిన బొమ్మలలో a సమస్య ఫిగర్‌కి సరిపోలుతోంది

S125.Ans (b)

Sol.

ఛాయిస్ (1) ---- (12)2

ఛాయిస్ (3) ------(25)2

ఛాయిస్ (4)---------(35)2

ఛాయిస్ (2) తప్ప మిగిలినవి ఖచ్చితమైన వర్గమూలాలు

S126.Ans (d)

Sol.

ఛాయిస్ (1)=> B F I K

(+4) (+3) (+2)

ఛాయిస్ (2) =>D H K M

(+4) (+3) (+2)

ఛాయిస్ (3)=> M Q T V

(+4) (+3) (+2)

ఛాయిస్ (4)=> P R V X -భిన్నమైనది.

(+2) (+4) (+2)

S127. Ans (a)

Sol.60,120,4 A, B మరియు C ప్రతి పనిని పూర్తి చేయడానికి రోజులు పడుతుంది

S128. Ans (a)

Sol. నా ప్రస్తుత వయస్సులో మూడింట రెండు వంతులు నా కజిన్‌లలో ఒకరి వయస్సులో మూడు వంతులు. మూడు సంవత్సరాల క్రితం నా వయస్సు అతని వయస్సు నాలుగు సంవత్సరాలు అవుతుంది. నా ప్రస్తుత వయస్సు 63 సంవత్సరాలు

S129. Ans (a)

Sol.(1,4,7), (2,3,6) and (5,9,8) matching to the figure

S130. Ans.(c)

Sol. A & B polynomial $5x^2 - 7x + 2$ is zero then reciprocals are 5

S131. Ans(d)

Sol.

Purchasing price of sunil = 120/100 × 15000 = 18000/-

Original price = 18000 – 2000 = రూ. 16000

Discount % = 1000/16000 × 100 = 6.25%

S132. Ans (a)

Sol.

(4/3×75/64)÷(340-324+3/8×24)×54=x/24

25/16÷(25)×54=x/24

25/16×1/25×54=x/24

x = 81

S133. Ans (c)

Sol.

చందన్ యొక్క సామర్థ్యం రోజుకు 'x' యూనిట్లుగా ఉండనివ్వండి

మాధురి సామర్థ్యం = 3x యూనిట్లు/రోజు

మొత్తం పని = (3x + x) × 6 = 24x యూనిట్లు

మొత్తం పని కోసం మొత్తం = రూ. 480 = 24x

x = రూ. 20

చందన్ రోజువారీ వేతనం = రూ. 20

S134. Ans (b)

Sol.

HCFని 'x'గా ఉండనివ్వండి

సంఖ్యలు = 13x మరియు 8x

LCM = 13x × 8 = 2184

x = 21

1వ సంఖ్య = 13 × 21 =273 మరియు 8 × 21 =168

సంఖ్యలు = 273 మరియు 168

అవసరమైన వ్యత్యాసం = 273-168 = 105

S135. Ans (b)

Sol.

మొత్తం పని 48 యూనిట్లుగా ఉండనివ్వండి

A మరియు B యొక్క సామర్థ్యం = 48/16 = 3 యూనిట్లు/రోజు

A, B మరియు C యొక్క సామర్థ్యం = 48/12 = 4 యూనిట్లు/రోజు

కాబట్టి, C = 4-3= 1 యూనిట్లు/రోజు సామర్థ్యం

2 రోజులలో చేసిన పని = 3 (A మరియు B రెండూ 1వ రోజు) + 4 (2వ రోజు A, B మరియు C) = 7 యూనిట్లు

45 యూనిట్లు పూర్తి చేయడానికి పట్టే సమయం = 12 + 1 = 13 రోజులు

మిగిలిన 3 యూనిట్లను పూర్తి చేయడానికి పట్టే సమయం = 3/4 = రోజులు

కాబట్టి, మొత్తం రోజుల సంఖ్య = 133/4 రోజులు

S136. Ans (d)

Sol.

మూడవ నిష్పత్తి = a : b :: b : c

0.27/1.8=1.8/x

x=(1.8×1.8)/0.27

x=12

S137. Ans.(c)

Sol. 9 ప్రధాన సంఖ్యలు 15 నుండి 50 వరకు ఉంటాయి

17,19,23,29,31,37,41,43,47

S138. Ans(d)

Sol.

2 సంవత్సరాలకు తేడా = ప్రిన్సిపాల్ (Rate/100)^2

=800×(15×15)/(100×100)=Rs.18

Alternate method:

15% = (+3)/20

రెండేళ్లుగా సి.ఐ, ఎస్.ఐ

మొత్తం = 400 యూనిట్ = 800

1 యూనిట్ = 2

తేడా = 9 యూనిట్లు = 9×2=18

S139. Ans(c)

Sol.

A.T.Q,

4 పురుషులు = 8 మహిళలు

1 పురుషులు = 2 మహిళలు (దీని అర్థం స్త్రీలతో పోలిస్తే పురుషులు రెండింతలు సమర్థత కలిగి ఉంటారు)

మొత్తం పని 4 × 2×20 = 160 యూనిట్లుగా ఉండనివ్వండి

అప్పుడు, ఒక వ్యక్తి యొక్క ఒక రోజు పని= 160/(4×20)=2 యూనిట్లు

2 పురుషులు మరియు 4 మహిళలు = 2 men + 4 × (men/2) = 4 men

4 పురుషుల ఒక రోజు పని= 4×2=8 యూనిట్లు

2 పురుషులు మరియు 4 మహిళలు =160/8 = 20 రోజులలో పనిని పూర్తి చేయగలరు

S140. Ans(c)

Sol.

మూలాలు x=(-1)/4 and x=2/3

x+1/4=0 and x-2/3=0

సమీకరణం = (x+1/4)(x-2/3) = 0

((4x+ 1)/4)((3x-2)/3) = 0

(4x + 1) (3x - 2) = 0

S141. Ans.(a)

Sol.

D+3=G

G+4=K

K+5=P

+66=V

S142. Ans.(d)

Sol.

Odd days

15 march 2020 = (2019 + 1.1.2020 to 15.3.2020)

Odd days for 2000 years = 0

019 years = (4 leap years + 15 సాదారణ సంవత్సరాలు ) = (4×2) + (15x1)=8+15=23 =2odd days

జనవరి +ఫిబ్రవరి + మార్చి 31+ 29+15=75=5 odd days

So, total number of odd days=5+2=7= 0 odd days

So, the day

S143. Ans.(b)

Sol. సూత్రాన్ని పట్టి 84%=63

1%=3/4

మొత్తం మార్కులు =100%=3/4 * 100 =75

S144. Ans.(d)

Sol.

| Old | : New | |
|---|---|---|
| 10 | :13 | (ధర ) |
| 13 | : 10 | (వినియోగం) |

వినియోగంలో తగ్గిన % = (3/13 ) x 100

=23 (1/13 ) %

S145. Ans.(d)

Sol.= 23-%

13

[63-(-3) (-2-8-3)] +3 (6+ (-2) (-1))

=[63 +3x-13]÷3 [8]

= 24 +24

= 1

S146. Ans (a)

Sol.

సగటు = (15+30+ ----- +135)/9

(9/2 (15+135))/9=150/2=75

S147. Ans (b)

Sol.

నేల వైశాల్యం = 121 సెం.మీ

గది వైపు = 11 సెం.మీ

పొడవైన రాడ్ యొక్క పొడవు = √3×వైపు

= 11√3 సెం.మీ

S148. Ans (c)

Sol.

డివిడెండ్ = డివైజర్ × కోషెంట్ + రిమైండర్

డివైజర్ = 10 × Q = 5R

R = 38, కాబట్టి, డివైజర్ = 38 × 5=190

మరియు Q = 5R/10=R/2=38/2=19

డివిడెండ్ =190× 19 + 38

= 3610 + 38

= 3648

S149. Ans (c)

Sol.

1 గంటలో C చేసిన పని = (5 - 3) = 2 యూనిట్లు

పని = 30 యూనిట్లు

తీసుకున్న సమయం = 30/2 = 15 గంటలు.

S150.Ans (b)

Sol.

P = రూ. 7,600

R = 10/2%=5%

T = 2 × 2 = 4

A = $P(1+R/100)^t$

= $7600(1+5/100)^4$

= 7600 × 21/20× 21/20×21/20×21/20

CI = A – P

= 7600 ((21×21×21×21)/(20×20×20×20)-1)

= 7600 ((1,94,481-1,60,000)/1,60,000)

= Rs. 1637.84 ≈ Rs. 1638.